ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

23-12-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 325 పేజీలు: 12 వెల: 6.50





ముఖ్యమంత్రి చంద్రబాబు మనుమడు నారా దేవాన్ష్ ప్రపంచ రికార్డు 2లో

# పోలవరంతో భారీగా జలవిద్యుత్

### •960 మె.వా ఉత్పత్తి చేసే అవకాశం •7.20 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు
### • వచ్చే డిసెంబరు నాటికి డయాఫ్రం వాల్ పూర్తి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 22.ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్‌ను పూర్తి చేయడం ద్వారా 960 మెగావాట్ల జలవిద్యుత్తును ఉత్పత్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. పోలవరం, అమరావతిపై సిఎం చంద్రబాబు నాయుడు కీలక నోట్‌ను సిఎంఒ కార్యాలయం, సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా విడుదల చేసారు. పోలవరం, అమరావతి రాష్ట్రానికి రెండు కళ్లు అని సిఎం అన్నారు. పోలవరం రాష్ట్రానికి జీవనాడి తెలిపారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరాన్ని పూర్తి చేసి రాష్ట్రాన్ని కరవు రహితంగా మార్చుతామని స్పష్టం చేశారు. 70 శాతం పూర్త యిన పోలవరం పనులను గత ప్రభుత్వం నిలిపి వేసి ప్రాజెక్టును అటకెక్కించిందని మండిపడ్డారు. ఇకపై ఎలాంటి ఆలస్యం లేకుండా పనులను పరుగులు పెట్టించేలా సీఎం చంద్రబాబు షెడ్యూల్ ప్రకటించామని తెలిపారు. ఈ ప్రాజెక్ట్‌ను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేసేందుకు అంతర్జాతీయ నిపుణుల కమిటీ, కేంద్ర జలసంఘం, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీతో చర్చించామని, ప్రాజెక్ట్ నిర్మాణ పనులకు దశల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకుని 2026, అక్టోబర్ నాటికి పూర్తి చేస్తామన్నారు.

డయాఫ్రమ్ వాల్, ఇసిఆర్ఎఫ్ నిర్మాణ పనులను సమాంతరంగా చేపట్టవచ్చని నిపుణులు సూచించారన్నారు. దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ పనులు స్థానంలో కొత్త డయాఫ్రమ్ వాల్ పనులను జనవరి, 2వ తేదీన చేపట్టనున్నామని, అందుకు అవసరమైన యంత్ర సామాగ్రిని ఇంజనీరింగ్ అధికారులు సిద్ధం చేస్తున్నారన్నారు. డయాఫ్రమ్ వాల్ నిర్మాణ పనులు 2026, మార్చ్ నెల నాటికి పూర్తిచేస్తామని ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్నారని, కానీ 2025, డిసెంబర్ నాటికి పూర్తి చేయవలసిందిగా కోరుతూ లక్ష్యాన్ని నిర్దేశించామన్నారు. ప్రాజెక్ట్ కుడికాల్వ, ఎడమ కాల్వ కనెక్టివిటీ పనులు 2026, జూన్ లోగా పూర్తి చేయాలనీ, స్పిల్ ఛానల్ పనులు 2026, జూన్ నాటికి పూర్తి చేయాలన్నారు. నిర్మాణ పనులను అవసరమైన అనుమతులను త్వరితగతిన తీసుకువచ్చేలా ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి పోలవరం ప్రాజెక్ట్ ప్రాముఖ్యతని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి తెలియజేసి, మొదటి దశలో 41 . 15 లెవెల్ నిర్మాణానికి మొదటి దశలో 12 వేల 157 కోట్ల రూపాయలు సాధించామన్నారు. వాటిలో 2345 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం చేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వలన 7 లక్షల ఇరవై ఏడు వేల ఎకరాలు కొత్త ఆయకట్టుతో



పాటు, మరో 23లక్షల ఎకరాలకు స్థిరీకరణ జరుగుతుందన్నారు. 28 లక్షల మందికి త్రాగునీరు, 960 మెగా వాట్ల విద్యుత్‌తో పాటు, విశాఖపట్నం పారిశ్రామిక అవసరాలకు, ప్రజలకు త్రాగునీటికీ 23టీఎంసిలనీరు అందుబాటులోకి వస్తుందన్నారు. ఉత్తరాంధ్ర సంబంధించి వంశ >>2



ప్రధాని మోడీకి కువైట్ అత్యున్నత పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్'ను ప్రదానం చేస్తున్న దృశ్యం

# ప్రధాని మోడీకి కువైట్ అత్యున్నత పురస్కారం

**'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్'ను ప్రదానం చేసిన ఎమిర్ షేక్ మిశాల్ అల్ అహ్మద్**

**కువైట్ సిటీ, డిసెంబరు 22:** ప్రధాని నరేంద్రమోడీని కువైట్ ప్రభుత్వం తమ దేశ అత్యున్నత పురస్కారం 'ది ఆర్డర్ ఆఫ్ ముబారక్ అల్ కబీర్'తో సత్కరించింది. కువైట్ ఎమిర్ షేక్ మిశాల్ అల్-అహ్మద్ అల్-జాబెర్ అల్-సబా ఈ అవార్డును మోడీకి అందజేశారు. వివిధ దేశాల నుంచి ప్రధాని మోడీకి లభించిన 20వ అంతర్జాతీయ >>2

# చంద్రబాబు భద్రతకు డ్రోన్ల సాయం

**విజయవాడ డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాంకేతిక సాయాన్ని వినియోగించుకుంటూ తనకున్న భద్రతను గణనీయంగా తగ్గించుకున్నారు. భారీ భద్రత బందోబస్తుకు దూరంగా ఉంటున్నారు. సిఎం నివాసంలో అటానమస్ డ్రోన్ల సాయంతో పరిసరి ప్రాంతాల భద్రత పర్యవేక్షణను పోలీసులు చేపట్టారు. తక్కువ మంది సిబ్బంది, టెక్నాలజీ సాయంతో ప్రణాళికతో వ్యవహరించాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ మేరకు ఉండవల్లిలోని సిఎం నివాసరంలో అత్యాధునిక డ్రోన్‌ను ఏర్పాటు చేశారు. ఆ డ్రోన్ తనకు ప్రోగ్రాం ఇచ్చిన విధంగా ప్రతి రెండు గంటలకు ఒకసారి పరిసర ప్రాంతాల్లో ఎగిరి వీడియోను షూట్ చేస్తుంది. సాధారణ పరిస్థితుల కంటే భిన్నంగా ఏ విధమైన మూమెంట్ కనిపించినా కొత్త అనుమానాస్పద వస్తువులు కనిపించినా మానిటరింగ్ టీమ్‌కు మెసేజ్ పంపుతుంది. సిఎం నివాసంలో పెట్టిన ఈ డ్రోన్ అటానమస్ విధానంలో ఆటోపైలట్‌గా ఆయా ప్రాంతాల్లో ఎగురుతుంది. మళ్లీ వచ్చి నిర్దేశిత డక్‌పై ల్యాండ్ అయి తానే ఛార్జింగ్ పెట్టుకుంటుంది. ఈ డ్రోన్ పంపే డేటాను విశ్లేషించడం ద్వారా ఇంటి పరిసర ప్రాంతాల్లో సెక్యూరిటీ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

ప్రజలు పార్టీ కార్యకర్తలను తనకు దూరం చేసేలా బందోబస్తు ఉండరాదని సిఎం చంద్రబాబు ఎన్నిసార్లు ఆదేశించినా ప్రొటోకాల్ నిబంధనల పేరుతో అధికారులకు అది కష్టతరంగా మారింది. సమస్యను అధిగమించేందుకు డ్రోన్ సాంకేతికతద్వారా తనకున్న సిబ్బందిని ముఖ్యమంత్రి చంద్రబాబు గణనీయంగా తగ్గించేశారు. అన్ని జిల్లాల అధికారులు ఈ ఆదేశాలు పాటించాలని ప్రభుత్వం తేల్చి చెప్పింది. సిఎం ఆదేశాలతో భద్రతలో సమూల మార్పులు చేశారు. వైకాంగ్రెస్ హయాంలో సిఎంకు 980 మందితో భద్రత కల్పించేవారు. ప్రస్తుతం చంద్రబాబుకు కేవలం 121 మందితో భద్రత కల్పిస్తున్నారు. జగన్ సిఎంగా ఉన్నప్పుడు కాన్వాయ్‌లో 17 వాహనాలు ఉండగా జడ్ ప్లస్ భద్రత ఉన్న ప్రస్తుత సిఎం చంద్రబాబుకు వాహనశ్రేణి 11వాహనాలకే పరిమితమైంది.

# 2న కేబినెట్ భేటీ

**విజయవాడ, డిసెంబరు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర మంత్రివర్గ సమావేశం 2025 జనవరి రెండున ఉదయం 11 గంటలకు సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరగనుంది. కేబినెట్ భేటీ నేపథ్యంలో ఆయా శాఖలకు సంబంధించిన ప్రతిపాదనలను ఈ నెల 30వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు ప్రభుత్వానికి అందజేయాలని సిఎస్ పేర్కొన్నారు. నూతన సంవత్సరం ప్రారంభంలో జరగనున్న మంత్రివర్గ సమావేశం కావడంతో పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉన్నట్లు రాజకీయవర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈసమావేశంలో మహిళలకు >>2

# వైఎస్సార్సీనేత గౌతం రెడ్డి కోసం పోలీసుల విస్తృత గాలింపు

### లుకవుట్ నోటీసులు జారీ

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** హత్యాయత్నం కసులో తప్పించుకు పారిపోయిన వైఎస్సార్సీనేత గౌతంరెడ్డి కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. ఇంటిస్థలం కబ్జా కేసులో ఉమామహేశ్వరశాస్త్రిపై హత్యాయత్నం చేయించిన కేసులో ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. అప్పటి నుంచి అజ్ఞాతంలోఉన్న గౌతంరెడ్డి దేశంవిడిచి పారిపోకుండా ఇప్పటికే పోలీసులు లుక్‌ఔట్ నోటీసులు జారీచేశారు. సాంకేతిక పరిజ్ఞానం ఇంతగా అందుబాటులో ఉన్నా, నాలుగు ప్రత్యేక బృందాలు నిర్విరామంగా గాలిస్తున్నా ఇంతకూ జాడ కనిపెట్టలేకపోయాయి. హత్యాయత్నం కేసులో ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ హైకోర్టు కొట్టివేసినప్పటి నుంచి పోలీసులు అన్వేషణ తీవ్రం చేసినా ఇప్పటికీ ఆచూకీ దొరకలేదు. దీంతో అక్కడ గౌతంరెడ్డి కదలికలపై ప్రత్యేక దృష్టి సారించారు. న్యాయ సహాయం కోసం ఎవరెవరిని కలిసే అవకాశం ఉంది. రహస్యంగా ఇతరమార్గాల్లో సన్నిహితు >>2






చదరంగంలో 'చెక్‌మేట్ మారథాన్' పేరుతో ప్రపంచ రికార్డు సాధించిన నారా దేవాన్ష్

## ముఖ్యమంత్రి చంద్రబాబు మనుమడు

# దేవాన్ష్ ప్రపంచ రికార్డు

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు మనవడు, మంత్రి నారా లోకేష్ తనయుడు దేవాన్ష్ చదరంగం లో ప్రపంచ రికార్డ్ సృష్టించారు. వేగంగా పావులు కదపడంలో నారా దేవాన్ష్ ప్రపంచ రికార్డు నెలకొల్పారు. 9 ఏళ్ల నారా దేవాన్ష్ "వేగవంతమైన చెక్‌మేట్ సాల్వర్ 175 పజిల్స్" ప్రపంచ రికార్డు కైవసం చేసుకున్నారు. ప్రతిష్టాత్మకమైన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ నుంచి అధికారిక ధృవీకరణను దేవాన్ష్ అందుకున్నారు. దేవాన్ష్ ఘనత పట్ల నారా కుటుంబం హర్షం వ్యక్తం చేస్తోంది.

**'చెక్‌మేట్ మారథాన్' పేరుతో ప్రపంచ రికార్డు:**
వ్యూహాత్మకమైన ఆటతీరు, థ్రిల్లింగ్ ప్రదర్శనతో యువ చెస్ ప్రాడిజీ నారా దేవాన్ష్ 'చెక్‌మేట్ మారథాన్' పేరుతో ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. ఈ రికార్డ్‌లో దేవాన్ష్ క్రమక్రమంగా సవాలు చేసే చెక్‌మేట్ పజిళ్ల క్రమాన్ని పరిష్కరించాడు. ప్రసిద్ధ చెస్ సంకలనం నుంచి ఎంపిక చేసిన 5334 సమస్యలు, కలయికల ద్వారా ఈ పోటీని రూపొందించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, కోచ్ మార్గదర్శకత్వంతో దేవాన్ష్ ఈ రికార్డును సాధించగలిగాడు. ఇటీవల దేవాన్ష్ మరో రెండు ప్రపంచ రికార్డులను కూడా సాధించాడు. అతను 7 డిస్క్ టవర్ ఆఫ్ హనోయిని కేవలం 1నిమిషం 43సెకన్లలో పూర్తి చేసాడు. 9 చెస్ బోర్డ్‌లను కేవలం 5 నిమిషాల్లో అమర్చాడు. మొత్తం 32 ముక్కలను వేగవంతంగా సరైన స్థానాల్లో ఉంచాడు. దేవాన్ష్ ప్రపంచ రికార్డు ప్రయత్నాలను న్యాయనిర్ణేతలు, లండన్‌లోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. పట్టుదల, కృషి ద్వారా తమ కలలను సాధించవచ్చని దేవాన్ష్ నిరూపించాడు. ఇది భారతీయ పిల్లల అపారమైన ప్రతిభకు, వారిలో దాగివున్న అత్యుత్తమ నైపుణ్యాలకు మచ్చుతునక. సరైన ఎక్స్‌పోజర్, మార్గదర్శకత్వంతో పిల్లలు ఉన్నతస్థానానికి చేరుతారనడానికి దేవాన్ష్ నిదర్శనమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**హర్షం వ్యక్తం చేసిన లోకేష్**
దేవాన్ష్ లేజర్ షార్ప్ ఫోకస్‌తో శిక్షణ పొందడం తాను ప్రత్యక్షంగా చూశానని తండ్రి, రాష్ట్ర మంత్రి లోకేష్ ఈ ఘనత పట్ల హర్షం వ్యక్తం చేశారు. దేవాన్ష్ ఈ క్రీడను ఎంతో ఇష్టంగా స్వీకరించాడని తెలిపారు. అతను గ్లోబల్ అరేనాలో భారతీయ చెస్ క్రీడాకారుల అద్భుతమైన, చారిత్రాత్మక ప్రదర్శనల నుంచి ప్రేరణ పొందాడని వెల్లడించారు. దేవాన్ష్ కు చెస్ పాఠాలు నేర్పిన రాయ్ చెస్ అకాడమీకి లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. దేవాన్ష్ సృజనాత్మకంగా చెస్ నేర్చుకునే ఒక డైనమిక్ విద్యార్థి అని ఆయన కోచ్ కె. రాజశేఖర్ రెడ్డి చెప్పారు. 175 సంక్లిష్టమైన పజిల్స్‌ని ఆసక్తిగా పరిష్కరించగలిగిన మానసిక చురుకుదనం దేవాన్ష్ సొంతమని తెలిపారు. అతని చదరంగం ప్రయాణంలో ఇదొక మైలురాయి అని వెల్లడించారు.

**దేవాన్ష్‌కు సిఎం చంద్రబాబు అభినందనలు**
"చెక్‌మేట్ మారథాన్" పేరుతో ప్రపంచ రికార్డు" ప్రపంచ రికార్డును సాధించిన దేవాన్ష్‌ను సిఎం చంద్రబాబు, ఆయన సతీమణి అభినందించారు. దేవాన్ష్ చదరంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీస్సులు అందజేసారు.

# భారీగా జలవిద్యుత్

>> ధార ప్రాజెక్టుకు అవసరమైన అన్ని కార్యాచరణ ప్రతిపాదన సిద్ధం చేస్తున్నామన్నారు. పోలవరం.. వంశధార ప్రాజెక్టులు పూర్తయితే రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కరువు రహిత జిల్లాలుగా రూపొందుతాయన్నారు. పోలవరం పూర్తిచేసి నదుల అనుసంధానం చేస్తే రాష్ట్రానికి గేమ్ ఛేంజర్‌గా తయారవుతుందని స్పష్టం చేశారు. పట్టిసీమ ద్వారా కృష్ణా నదికి అనుసంధానం చేశామన్న సీఎం, గొల్లాపల్లి రిజర్వాయర్ వస్తే చాలావరకు ఇబ్బంది ఉండదని వెల్లడించారు. వెలిగొండ ఇరిగేషన్‌కు కూడా నీళ్లు ఇచ్చే పరిస్థితి వస్తుందని, అక్కణ్నుంచి బనకచర్లకు తీసుకెళ్లొచ్చని అన్నారు. నేరుగా విశాఖకు తరలిస్తూ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, వంశధారకు వెళ్తుందని, ఇవి పూర్తిచేయగలిగితే రాష్ట్రంలో అన్ని జిల్లాలకు ఉపయోగకరమని పేర్కొన్నారు. శ్రీకాకుళం నుంచి కర్నూలు, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి వరకు నీటి సమస్య ఉండదని, ప్రాజెక్టు ప్రాముఖ్యత చూస్తే 50 లక్షల క్యూసెక్కులు డిశ్చార్జ్ చేసే సామర్థం ఉంటుందన్నారు. 93 మీటర్ల డయా ఫ్రం వాల్, అత్యంత ఎత్తైన స్పిల్ వే గేట్లు, బహుళ ప్రయోజనాల కోసం వినియోగించే ప్రాజెక్టు పోలవరం అని తెలిపారు. 2014 నుంచి 2019 వరకు రేయింబవళ్లు పనిచేశామని, ముందుజాగ్రత్త చర్యతో 2014లో సీఎం కాగానే ఏడు ముంపు మండలాలు ఇవ్వకపోతే ప్రమాణం చేయనని చెప్పానని గుర్తు చేశారు.

**పోలవరం ఎత్తుపై స్పష్టమైన కార్యాచరణ:**
రెండోదశ త్వరగా పూర్తి చేయాలని కేంద్రానికి లేఖ రాస్తామని, నదుల అనుసంధానం దిశగా కార్యాచరణ చేపట్టాలని కోరతామన్నారు. పోలవరం ఎత్తుపై స్పష్టమైన కార్యాచరణ దిశగా ముందుకెళ్తామన్నారు. గత ఐదేళ్ల విధ్వంస పాలన వల్ల బాధ, ఆవేదన కలుగుతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. 2019లో మేం మళ్లీ అధికారంలోకి వస్తే 2021లోగా ప్రాజెక్టు పూర్తయ్యేదని, పట్టిసీమను ఎగతాళి చేశారని, ఇప్పుడదే దిక్కయ్యిందని పేర్కొన్నారు. పోలవరం కోసం పండుగరోజు కూడా పుణె వెళ్లి కేంద్రమంత్రిని కలిశానని, కేంద్రం చేపట్టిన ప్రాజెక్టులు ఆలస్యం అవుతాయనే తాము తీసుకున్నామన్నారు. మనకు అత్యవసరం కనుక త్వరగా పూర్తి చేస్తామనే తమకిచ్చారని, ప్రజాధనం దుర్వినియోగం చేసే అధికారం ఎవరికీ లేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పు తప్పేనని అన్నారు.

# కువైట్ అత్యున్నత పురస్కారం

>> అవార్డు ఇది. స్నేహానికి చిహ్నంగా దేశాధినేతలకు, రాజకుటుంబ సభ్యులకు కువైట్ ఈ పురస్కారం అందజేస్తుంది. గతంలో అమెరికా మాజీ అధ్యక్షుడు బిల్ క్లింటన్, జార్జ్‌బుష్ తదితరులు దీన్ని అందుకున్నారు. కువైట్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ ఆదివారం ఆ దేశ ఎమిర్‌తో సమావేశమయ్యారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు బలోపేతంతోపాటు ఫార్మా, ఐటి, ఫిన్‌టెక్, సెక్యూరిటీ వంటి కీలక రంగాల్లో సహకారంపై చర్చించినట్లు ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. ఇరుదేశాల మధ్య భాగస్వామ్యాన్ని వ్యూహాత్మక స్థాయికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. అనంతరం క్రౌన్ ప్రిన్స్ షేక్ సబా అల్-ఖాలీద్ అల్-సబాతో భేటీ అయ్యారు. రక్షణ, వాణిజ్యం వంటి రంగాలపై చర్చలు నిర్వహించారు. అంతకుముందు బయాన్ ప్యాలెస్‌లో గౌరవ వందనం స్వీకరించారు.

**భారత్‌పర్యటనకు రావాలని కువైట్‌ప్రధానిని ఆహ్వానించిన మోడీ**
కువైట్‌ప్రధాని షేక్ అహ్మద్ అల్ అబ్దుల్లా అల్ అహ్మద్ అల్‌సబాను భారత్ పర్యటనకు రావాలని ప్రధాని నరేంద్రమోడీ ఆహ్వానించారు. కువైట్‌పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ షేక్ అహ్మద్ ఆల్ అబ్దుల్లాతో సమావేశం అయ్యారు. ఇరుదేశాల సంబంధాలను మరింతబలోపేతంచేసే అంశంపై ఆ సమావేశంలో చర్చించారు. రెండుదేశాలమధ్య ఆర్థిక సహకారాన్ని మరింత బలోపేతంచేయాలని ఈసమావేశంలో ఇరుదేశాల అధినేతలునిర్ణయించారు. వివిధరంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత పటిష్టంచేసుకునేందుకు కువైట్‌బృందం ఒకసారి భారత్‌లో పర్యటించాలని ఈసందర్భంగా మోడీ ఆహ్వానించారు. భారత విదేశాంగశాఖ ఈ సమాచారాన్ని ధృవీకరిస్తూ ప్రకటన విడుదలచేసింది.

# పోలీసుల విస్తృత గాలింపు

>> లతో సంబంధాలు నెరుపుతున్నారా అన్న కోణంలో క్షుణ్ణంగా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడి కుటుంబ సభ్యుల ఫోన్లపైనా నిఘా పెట్టారు. వారికి ఎవరి నుంచి ఫోన్లు వస్తున్నాయి? ఆ నంబర్లతో ఎవరు ఎక్కువసేపు మాట్లాడుతున్నారు? అన్న దానిపై పోలీసులు దృష్టి సారించారు. విజయవాడతో పాటు బెంగళూరు, విశాఖపట్నం, హైదరాబాద్‌లోని అన్ని ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరం చేశారు. వివిధ మార్గాలద్వారా సేకరించిన సమాచారంతో పలుచోట్ల గాలిస్తున్నా ఫలితం లేదు. ఇటీవల విజయవాడలోని ఆయన ఇంట్లోనే గౌతంరెడ్డి ఉన్నారన్న సమాచారంతో పోలీసులు సోదాలు చేశారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఉన్నారన్న సమాచారం మేరకు అక్కడ కూడా ప్రత్యేక బృందం తనిఖీ చేసినా అక్కడ జాడ దొరకలేదు. హైకోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్ రద్దు చేయడంతో గౌతంరెడ్డి సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేసినట్లు సమాచారం. అందుకోసం ఢిల్లీ వెళ్లినట్లు పోలీసులు భావిస్తున్నారు.



ఆదివారం ఒంగోలులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపి పురందేశ్వరి

# జమిలిపై జెపిసిని నియమించిన కేంద్రం

## అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడం సరైనది కాదు

### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపి పురందేశ్వరి

**ఒంగోలు, ప్రభాతవార్త :** టాలివుడ్ సినీ హీరో అల్లు అర్జున్ నటించిన పుష్ప-2 చిత్రం విడుదల నేపథ్యంలో థియేటర్‌లో సినిమా చూసేందుకు వెళ్లిన అల్లుఅర్జున్‌పై జరిగిన ఘటన గురించి బిజెపి అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆదివారం ఒంగోలులోని ఒక ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఈ కేసులో మిగిలిన వారిని అరెస్టు చేయకుండా అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడం సరైనది కాదని వ్యాఖ్యానించారు. అల్లుఅర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు ఈనెల 13వ తేదీన అరెస్టు చేశారని అన్నారు. పుష్ప-2 సినిమా చూసేందుకు వచ్చిన అల్లు అర్జున్ చుట్టు జరిగిన తొక్కిసలాటలో ఓ మహిళా మృతి చెందిందని, ఈ ఘటన తెలుగు రాష్ట్రాల్లో పెద్ద కలకలం రేపిందన్నారు. ఇప్పటి వరకు ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారని అన్నారు. అందులో సంధ్య థియేటర్ యజమాని, మేనేజర్, సెక్యూరిటీ మేనేజర్ కూడా ఉన్నారని అన్నారు. పోలీసులు ఈ ముగ్గురిని రిమాండ్‌కు పంపించారని అన్నారు. ఈ ఘటనపై పోలీసు దర్యాప్తు కొనసాగుతుందన్నారు. ఇక జమిలి ఎన్నికల బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన విషయాన్ని గురించి పేర్కొన్నారు. బిల్లును జెపిసికి రిఫర్ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ బిల్లును పరిశీలించేందుకు జెపిసి ఏర్పాటైందని, పార్టీలు, ప్రజల అభిప్రాయాలను సేకరించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె వివరించారు. జమిలి ఎన్నికల సరవణ బిల్లును లోకసభలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్, మేఘవాల్ ప్రవేశపెట్టారని అన్నారు. ఈ బిల్లుపై చర్చ జరుగుతుందని, సమగ్ర సమీక్షకు జేపీసీ వర్గ బిల్లును పంపించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అర్జున్‌రామ్, మేఘవాల్ చెప్పారన్నారు. ఇదే సమయంలో పార్లమెంటులో బిల్లుకు అనుకూలంగా 229 ఓట్లు, వ్యతిరేకంగా 179 ఓట్లు వచ్చాయన్నారు. ఈ ఎలక్ట్రానిక్‌ఓటింగ్ మొత్తం పార్లమెంటు భవనంలో నిర్వహించారని పురందేశ్వరి తెలిపారు.

# ఎబివికి భారీ ఊరట

**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** విశ్రాంత ఐపిఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వర రావుకు ఎపి ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో అనేక అభియోగాలతో ఏబీవీ సస్పెన్షన్లు ఎదుర్కొన్న విషయం తెలిసిందే. నిఘా విభాగాధిపతిగా పని చేసిన సమయంలో ఏరోస్టాట్, యూఏవీ భద్రత పరికరాల కొనుగోలు ప్రక్రియలో అక్రమాలకు పాల్పడ్డారంటూ ఆయనపై వైసీపీ ప్రభుత్వం అభియోగాలు మోపింది. అయితే కూటమి సర్కార్ విచారణలో వెంకటేశ్వరరావుపై మోపిన అభియోగాల్లో వాస్తవం లేదని నిర్ధారణ కావడంతో ఆయనపై తదుపరి చర్యలు ఉపసంహరించుకుంది. దీంతో ఆయన పదవీ విరమణ తర్వాత లభించే ప్రయోజనాలు అన్నీ యథాతథంగా పొందే అవకాశం ఏర్పడింది. భద్రత పరికరాల కొను గోలులో అక్రమాలకు పాల్పడ్డారంటూ 2020 డిసెంబర్ నెలలో వెంకటేశ్వరరావును నాటి వైసీపీ సర్కార్ అభి యోగాలు నమోదు చేసింది. వాటిపై విచారణ అధికారిని నియమించింది. మొత్తం మూడు అభియోగాల్లో రెండు నిరూపిత మైనట్లు పేర్కొని ఆయనపై చర్యలకు కేంద్ర హోంశాఖకు లేఖ రాసింది. ఇంక్రిమెంట్లు నిలుపుదల చేసేలా అప్పట్లో కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు ఇవ్వగా, ఆయన్ను సర్వీసు నుంచి తొలగించాలంటూ వైసీపీ సర్కార్ లేఖ రాసింది. అయితే కేంద్రంనుంచి దానిపై ఎలాంటి ఆదేశాలు రాలేదు. ఈ క్రమంలో ఏబీ వెంకటేశ్వరరావు హైకోర్టు, సుప్రీం కోర్టు, క్యాట్‌లో న్యాయపోరాటం చేయడంతో ఆయన పదవీ విరమణకు ఒక రోజు ముందు వైసీపీ ప్రభుత్వం ఆయనను ప్రింటింగ్ స్టేషనరీ విభాగం డీజీగా నియమించింది. దీంతో ఈఏడాది మేనెలలో ఆ బాధ్యతలు చేపట్టిన రోజే పదవీ విరమణ చేశారు.

# కేబినెట్ భేటీ

>> ఆర్‌టిసిలో ఉచిత బస్సు ప్రయాణం, పోలవరం, రాజధాని అమరావతి పనులు, తల్లికి వందనం, నూతన సిఎస్ గురించి చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## వారం - వర్జ్యం

తేది : 23-12-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
అష్టమి సా.5.08
ఉత్తర ఉ.9.08
వర్జ్యం : సా.6.38-8.26
దు.మ.12.37-1.21,
2) మ.2.50-3.34
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు కాస్త ఊరటను కలిగిస్తాయి. దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం.

**వృషభం:** వనులలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు.

**మిథునం:** ప్రయత్నాలు అనుకూలిస్తాయి. కుటుంబంలో శుభకార్య ప్రస్తావన వుంటుంది.

**కర్కాటకం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**సింహం:** ఆలోచనలకు కార్యరూపాన్ని ఇచ్చి నూతన వ్యాపారాలను ప్రారంభించే సూచనలు ఉన్నాయి.

**కన్య :** నిష్కారణమైన అసూయా ద్వేషాలు బాధిస్తాయి. చేపట్టిన కార్యక్రమాలు సకాలంలో పూర్తి.

**తుల :** భూములకు సంబంధించిన అగ్రిమెంట్లు చేసుకుంటారు. ఆర్థిక పరిస్థితి లాభిస్తుంది.

**వృశ్చికం:** ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న అవకాశాలు లాభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు.

**ధనుస్సు:** వ్యవసాయదారులకు పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగ యత్నాలు సాగిస్తారు.

**మకరం:** సాంకేతిక పరిశోధనా రంగాల వారికి అప్రయత్న కార్యసిద్ధి. కాంట్రాక్టులు కైవసం చేసుకుంటారు.

**కుంభం:** వృత్తి, ఉద్యోగాలపరంగా చెప్పుకోదగిన మార్పులు గోచరించడం లేదు. ప్రయాణాలు.

**మీనం :** గాడి తప్పుతున్నాయని భావించిన వ్యవహారాలను క్రమ పద్ధతిలో నడిపించడానికి కృషి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 957873
2nd Prize Rs.7000/- 75839
3rd Prize Rs.3500/-
08216 09628 11841 23860 42224
46832 54399 55342 71143 89539
4th Prize Rs.200/-
0546 1825 1959 3092 4209
4978 5846 6585 7612 9697
5th Prize Rs.100/-
1771 2633 3693 3759 4591
4607 4865 6691 8688 9181
6th Prize Rs.50/-
0059 2060 3607 5186 6443 8345
0121 2221 3631 5208 6492 8366
0219 2243 3830 5346 6638 8400
0234 2352 3835 5370 6874 8625
0327 2360 3905 5408 6901 9024
0360 2510 4193 5606 7023 9158
0423 2729 4195 5801 7214 9489
0431 2784 4477 5868 7323 9623
0614 2793 4534 5954 7382 9688
0641 2829 4538 6020 7408 9771
0837 2834 4544 6038 7448 9838
0913 2982 4597 6052 7707 9872
0922 2989 4707 6105 7789 9878
1355 2998 4717 6288 7834 9923
1461 3052 4836 6299 7931 9958
1971 3209 5008 6352 8172
2005 3396 5051 6407 8300

SINGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 388509
2nd Prize Rs.7000/- 28001
3rd Prize Rs.3500/-
03142 03652 19591 25568 36374
39651 41244 44051 66379 82515
4th Prize Rs.200/-
0640 3623 3899 5982 6401
6434 6581 7547 9609 9652
5th Prize Rs.100/-
1990 2597 2839 3194 4946
5109 5111 8533 9304 9450
6th Prize Rs.50/-
0065 2118 3467 4702 6864 8285
0176 2219 3540 4713 6899 8347
0401 2264 3615 4810 7061 8658
0525 2352 3805 4925 7083 8980
0597 2442 3861 4932 7127 9033
0705 2456 3896 4983 7265 9168
0799 2499 3904 5450 7356 9281
0881 2512 3991 5456 7363 9343
1017 2564 3997 5618 7412 9414
1043 2630 4019 6037 7414 9431
1045 2711 4168 6067 7464 9565
1191 2757 4169 6265 7484 9589
1475 3043 4223 6491 7548 9684
1510 3046 4485 6521 7602 9901
1918 3163 4502 6665 7616 9954
2068 3370 4620 6751 7778
2106 3431 4665 6792 7792

KUIL SERIES Dr No:25
1st Prize Rs.100000/- 638919
2nd Prize Rs.7000/- 06511
3rd Prize Rs.3500/-
01924 22348 23828 26320 28480
33220 40103 46144 47084 71045
4th Prize Rs.200/-
0239 3449 3967 6181 6788
6844 7055 7261 7438 8432
5th Prize Rs.100/-
0234 4638 6715 6873 7441
7869 8101 8485 9072 9238
6th Prize Rs.50/-
0001 1772 3712 4773 6808 8464
0046 1832 3722 4947 6958 8491
0095 2112 3789 5089 7203 8492
0126 2135 3794 5309 7368 8493
0146 2324 3797 5323 7400 8619
0414 2360 3939 5388 7523 8758
0470 2472 3959 5483 7619 8868
0621 2496 4082 5551 7685 8882
0627 2594 4113 6019 7686 8932
0658 2648 4268 6117 7906 9197
0784 2693 4277 6118 7942 9199
0804 2796 4361 6145 7949 9414
1027 3253 4521 6241 7959 9769
1147 3269 4560 6302 8035 9792
1240 3533 4561 6491 8375 9907
1363 3551 4627 6503 8410
1506 3682 4738 6541 8449

ROSA SERIES Dr No:25
1st Prize Rs.100000/- 473378
2nd Prize Rs.7000/- 09261
3rd Prize Rs.3500/-
04260 22394 37123 41788 56471
62095 68231 70787 74086 84996
4th Prize Rs.200/-
1250 2444 2493 2676 4284
5402 6018 6899 7774 8896
5th Prize Rs.100/-
0428 1043 1432 1817 2962
3311 4335 6579 7823 9125
6th Prize Rs.50/-
0001 1199 2775 3853 6945 8485
0016 1239 2788 3854 7028 8723
0065 1411 2790 4098 7088 8779
0396 1630 2892 4119 7124 8800
0434 1747 2903 4207 7188 8847
0464 1789 3030 4325 7461 8928
0542 1815 3048 4518 7584 8970
0573 1846 3103 4844 7600 8974
0652 2052 3297 4904 7656 9069
0688 2110 3354 4910 7786 9131
0760 2160 3437 5550 7816 9165
0765 2203 3527 6045 7820 9270
0797 2308 3601 6116 7905 9402
1053 2397 3633 6433 7944 9513
1079 2448 3721 6693 8070 9515
1087 2531 3730 6731 8090
1171 2655 3767 6906 8189

DEAR SERIES Dr No:25
1st Prize Rs.100000/- 187261
2nd Prize Rs.7000/- 71888
3rd Prize Rs.3500/-
20091 28466 40985 45754 62166
63695 65524 71925 86319 98957
4th Prize Rs.200/-
0978 2355 2769 7406 7539
7727 7729 8178 8259 8337
5th Prize Rs.100/-
1429 1768 3279 4177 6602
7685 7782 9235 9443 9814
6th Prize Rs.50/-
0151 2267 3260 4751 6038 8319
0181 2273 3310 4898 6290 8470
0280 2434 3342 4962 6342 8540
0296 2448 3400 4963 6383 8625
0316 2489 3435 4998 6481 8719
0750 2506 3477 5089 6931 8802
0752 2525 3507 5281 7024 8835
0764 2532 3603 5380 7286 8874
0845 2553 3696 5504 7767 9006
0979 2698 3930 5521 7800 9166
1113 2712 4094 5538 7930 9310
1752 2723 4145 5598 7976 9397
1846 2749 4323 5661 7985 9422
1848 3096 4366 5695 7999 9694
1937 3143 4398 5708 8019 9766
2009 3223 4469 5789 8036
2119 3240 4722 5960 8112

THANGAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 359146
2nd Prize Rs.7000/- 70387
3rd Prize Rs.3500/-
00194 17162 31040 31430 38836
50385 65210 68765 92113 96993
4th Prize Rs.200/-
0099 2803 3157 3204 4061
4379 5923 6640 7718 8891
5th Prize Rs.100/-
0149 1327 1449 1483 2812
2989 3421 7200 8262 8541
6th Prize Rs.50/-
0109 1723 3910 5452 7441 9147
0174 1734 4295 5652 7468 9207
0199 2033 4342 5815 7587 9240
0207 2094 4352 5857 7645 9309
0212 2130 4380 6052 7650 9332
0440 2303 4424 6215 7817 9341
0491 2341 4556 6222 8133 9344
0589 2693 4640 6248 8252 9438
0594 2707 4673 6481 8299 9465
0694 2719 4738 6485 8381 9641
0856 3020 4868 6500 8543 9678
0999 3027 4951 6532 8548 9708
1064 3041 4958 6700 8592 9918
1230 3153 5270 6708 8867 9962
1257 3252 5272 6814 8964 9971
1272 3576 5306 7023 9122
1616 3827 5356 7126 9140

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/12/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:25
1st Prize Rs.100000/- 664542
2nd Prize Rs.7000/- 92472
3rd Prize Rs.3500/-
20585 26669 29198 45792 46996
49231 53138 67291 67610 94277
4th Prize Rs.200/-
0759 1592 2485 2723 3685
3974 5185 8881 9432 9619
5th Prize Rs.100/-
0245 3758 3971 5499 6832
7439 7677 7838 9368 9699
6th Prize Rs.50/-
0049 1499 3712 5562 6692 8173
0068 1583 3756 5588 6728 8442
0082 1731 4007 5628 6857 8738
0114 2014 4274 5762 6873 9240
0279 2037 4331 5966 6905 9330
0432 2147 4375 5990 6914 9407
0521 2565 4423 6052 7007 9571
0570 2590 4462 6222 7146 9613
0691 2651 4512 6233 7179 9711
0708 2815 4853 6249 7340 9726
0714 2868 4861 6348 7440 9769
0823 3012 4934 6431 7528 9861
0891 3048 5122 6488 7580 9864
0932 3602 5206 6521 7825 9882
1045 3687 5334 6572 7878 9902
1140 3702 5393 6608 7943
1285 3705 5444 6659 7981

NALLANERAM SERIES Dr No:25
1st Prize Rs.100000/- 133708
2nd Prize Rs.7000/- 95051
3rd Prize Rs.3500/-
15000 28320 35188 39881 40762
48653 60671 68268 87343 98369
4th Prize Rs.200/-
0478 1169 1623 2846 3194
3980 4469 6307 7450 7589
5th Prize Rs.100/-
0084 0282 2312 3047 5534
5560 7075 8484 9044 9920
6th Prize Rs.50/-
0066 1347 3606 5364 7069 8804
0090 1649 3775 5384 7135 9194
0144 1691 3846 5478 7187 9235
0342 1756 3916 5673 7222 9265
0399 1992 3940 5686 7365 9268
0587 2031 4032 5840 7663 9435
0777 2053 4063 5886 7723 9459
0780 2078 4073 5888 7807 9529
0797 2111 4162 5901 7949 9641
0860 2436 4380 5973 7957 9659
0866 2665 4597 5998 8000 9670
0872 3019 4832 6198 8010 9675
0957 3175 4861 6403 8623 9793
1156 3364 4890 6455 8625 9817
1168 3386 5017 6820 8718 9818
1265 3409 5278 6907 8730
1298 3489 5314 6930 8768

KUMARAN SERIES Dr No:25
1st Prize Rs.100000/- 928172
2nd Prize Rs.7000/- 45249
3rd Prize Rs.3500/-
03931 14578 23617 23730 29733
32443 35049 42439 88160 88967
4th Prize Rs.200/-
0717 3326 3696 4479 5533
7722 7803 8075 8400 9735
5th Prize Rs.100/-
0123 4794 5879 5951 6028
7034 7600 8910 9184 9937
6th Prize Rs.50/-
0006 0946 2645 4122 6363 8481
0256 0958 2897 4235 6364 8531
0416 0960 2950 4242 6388 8580
0447 1246 2986 4259 6475 8802
0480 1346 3012 4438 6525 9417
0518 1651 3033 4471 6949 9422
0521 1691 3414 4616 7050 9563
0574 1795 3440 4642 7093 9588
0582 1874 3625 4761 7270 9749
0609 1984 3657 4947 7284 9755
0613 1986 3828 5115 7595 9792
0616 2057 3921 5313 7793 9856
0669 2315 3958 5444 7815 9918
0687 2339 3980 5572 8065 9960
0737 2504 4091 5636 8151 9978
0868 2520 4096 5794 8425
0930 2591 4102 6358 8461

VISHNU SERIES Dr No:25
1st Prize Rs.100000/- 543473
2nd Prize Rs.7000/- 52629
3rd Prize Rs.3500/-
01863 07403 33419 48718 54370
72211 73387 76461 77204 87967
4th Prize Rs.200/-
1731 2213 4533 4962 5399
6729 7183 9100 9157 9250
5th Prize Rs.100/-
0029 1717 2724 3441 5769
7047 7587 7771 8560 8704
6th Prize Rs.50/-
0099 1453 3643 5757 7241 8333
0221 1718 3670 5851 7284 8369
0255 2055 3709 5980 7365 8405
0298 2115 3995 5990 7393 8467
0476 2393 4127 6048 7498 8493
0522 2426 4131 6108 7510 8562
0586 2454 4132 6361 7576 8596
0749 2519 4212 6426 7642 8696
0806 2859 4223 6536 7738 8711
0942 2945 4437 6665 7760 8793
0973 3138 4445 6808 7932 8855
0974 3219 5061 6835 7959 9204
1176 3352 5090 6942 8059 9249
1267 3446 5124 7006 8113 9342
1277 3519 5333 7121 8246 9362
1329 3562 5592 7162 8300
1410 3568 5734 7190 8313

SWARNALAXMI SERIES Dr No:25
1st Prize Rs.100000/- 583619
2nd Prize Rs.7000/- 72471
3rd Prize Rs.3500/-
15278 15521 26295 37126 37682
48534 59258 61161 61607 94229
4th Prize Rs.200/-
0556 1784 1843 5734 6637
6775 6961 7191 8434 9795
5th Prize Rs.100/-
0725 0780 1714 5099 5892
6025 6741 6955 8837 9469
6th Prize Rs.50/-
0038 1729 3816 5411 7222 8551
0056 1896 3991 5424 7335 8587
0201 1997 4048 5682 7401 8630
0293 2265 4152 5973 7459 8798
0521 2329 4244 6011 7497 8922
0527 2473 4271 6012 7568 8945
0529 2790 4284 6015 7654 8953
0545 2856 4331 6030 7698 8967
0606 3125 4478 6033 7710 9067
0667 3156 4873 6360 7783 9144
0866 3169 5039 6418 7860 9220
1084 3428 5052 6497 8210 9407
1106 3452 5084 6544 8224 9493
1109 3640 5267 6682 8258 9841
1298 3707 5270 6994 8392 9870
1571 3751 5288 7100 8414
1627 3786 5354 7139 8538

LION SERIES Dr No:25
1st Prize Rs.100000/- 836882
2nd Prize Rs.7000/- 93950
3rd Prize Rs.3500/-
14757 25443 36196 47393 58352
69508 71152 82684 82921 93494
4th Prize Rs.200/-
1311 3153 3506 4359 4883
5096 6599 7491 7716 9637
5th Prize Rs.100/-
0187 1134 2165 4611 6100
7502 7896 8620 8920 9074
6th Prize Rs.50/-
0048 1561 3107 4349 6037 7655
0122 1684 3165 4393 6107 7704
0264 1864 3288 4405 6118 7713
0354 2010 3346 4460 6186 7742
0502 2023 3371 4552 6353 7844
0596 2190 3387 4569 6406 8109
0750 2245 3524 4640 6603 8582
0823 2297 3639 4828 6854 8804
0892 2381 3831 5339 6866 9002
0944 2412 3833 5434 7018 9042
1038 2415 3861 5507 7064 9154
1178 2449 4014 5521 7167 9455
1182 2577 4127 5577 7322 9667
1290 2626 4136 5727 7348 9709
1299 2720 4235 5833 7385 9888
1387 2936 4241 5990 7507
1426 3084 4343 6023 7600

# వైఎస్సార్సీ సీనియర్ నేత పేర్ని నాని, ఆయన కొడుకు పేర్ని కిట్టుకు పోలీసుల నోటీసులు



**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి, వైఎస్సార్సీ సీనియర్ నేత పేర్ని నాని, ఆయన కొడుకు పేర్ని కిట్టు నిందితులుగా ఉన్న జేఎస్ గోడౌన్‌లో రేషన్ బియ్యం మాయం కేసులో దర్యాప్తును పోలీసులు వేగవంతం చేశారు. ఇవాళ (ఆదివారం) మధ్యాహ్నం 2 గంటల లోగా స్టేషన్‌కు రావాలంటూ కోరారు. ఈ మేరకు ఆదివారం ఉదయం నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందించేందుకు ఇంటికి వెళ్లగా... ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పోలీసులు తలుపులకు అంటించారు.
నిజానిజాలను చెప్పాలని నోటీసుల్లో పోలీసులు కోరారు. అందుబాటులో ఉన్న రికార్డులను అంది వ్వాలని పేర్కొన్నారు. కాగా ఈ కేసులో పేర్ని నాని భార్య జయసుధ, ఆమె వ్యక్తిగత కార్యదర్శి మానస తేజ కూడా నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో మానస తేజను ఏ2 ముద్దాయిగా చేర్చారు. పరారీలో ఉన్న మానస తేజ కోసం గాలిస్తున్నారు. కాగా, జేఎస్ గోడౌన్‌లో రేషన్ బియ్యం మాయం ఘటనలో ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెడతామని పోలీసులు స్పష్టం చేశారు. ఈ కేసులో నిందితులుగా పేర్ని నాని భార్య జయసుధ, ఆమె వ్యక్తిగత కార్యదర్శి మానస తేజ ఉన్నారు. కేసు దర్యాప్తునకు సహకరించాలని పోలీసులు నోటీసుల్లో కోరారు. మధ్యాహ్నం 2గంటల్లోపు స్టేషన్‌కు వచ్చి వాస్తవ విషయాలు చెప్పాలని, అందుబాటులో ఉన్న రికార్డులు ఇవ్వాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొ న్నారు. మరోపక్క ఈ కేసులో నిందితులుగా నాని సతీమణి జయసుధ ఉన్నారు. పీఏ మానస తేజ కోసం గాలింపు చర్యలు వేగవంతం చేశారు. ప్రత్యేక బృందాలుగా ఏర్పడి పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. మానస తేజ కుటుంబ సభ్యులను స్టేషన్‌కు పిలిచి పోలీసులు విచారిస్తున్నారు.

# విద్యుత్ ఛార్జీల పెంపుపై 27న రాష్ట్రవ్యాప్త ఆందోళనలు

## పార్టీ కేంద్ర కార్యాలయంలో 'వైఎస్సార్సీ పోరుబాట' పోస్టర్ ఆవిష్కరణ

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు మెడలు వంచి విద్యుత్ చార్జీలు తగ్గించే వరకు ఉద్యమిస్తామని వైకాంగ్రెస్ పార్టీ నేతలు వెల్లడించారు. రాష్ట్రంలో జరుగుతున్నది చంద్రబాబు పాలన కాదు. చంద్రబాదుడు పాలన అంటూ ఏద్దేవా చేసారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ నేతలు మీడియా సమావేశంలో ప్రభుత్వ విధానాలపై తీవ్ర ఆరోపణలు చేసారు.రాష్ట్రంలో జరుగుతున్నది చంద్రబాబు పాలన కాదని... చంద్రబాదుడు పాలన అని వైకాంగ్రెస్ పార్టీ నేతలు మండిపడ్డారు. విద్యుత్ చార్జీలపెంపు ద్వారా రాష్ట్ర ప్రజలపై ఏకంగా రూ.15,485 కోట్లు భారాన్ని మోపడం దుర్మార్గమని అన్నారు. దీనికి నిరసనగా వైయస్ఆర్ సిపి అధినేత వైయస్ జగన్ పిలుపు మేరకు ఈ నెల 27వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన వైయస్ఆర్సిపి పోరుబాట కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రులు మేరుగు నాగార్జున, వెల్లంపల్లి శ్రీనివాసరావు, జోగి రమేష్, ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి తదితరులు ఆవిష్కరించారు. ఆ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు పాలనను ఎండగట్టారు.మాజీ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చంద్రబాబు ప్రజలకు అనేక హామీలు ఇచ్చాడు. దీనిలో భాగంగా తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీల పెంపుదల ఉండదు అని ప్రజలను నమ్మించాడు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే వేల కోట్ల రూపాయల విద్యుత్ చార్జీల భారంను ప్రజలపై మోపుతున్నాడు. గతంలోనూ విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజలను అనేక కష్టాలకు గురి చేసిన చరిత్ర చంద్రబాబుకు ఉంది. ఆనాడు విద్యుత్ చార్జీలతో నలిగిపోతున్న ప్రజలకు, రైతులకు అండగా స్వర్గీయ వైయస్ఆర్ పెద్ద ఎత్తున ఉద్యమించారు. చంద్రబాబు ఆ ఉద్యమాన్ని కర్కశంగా అణిచివేసేందుకు ఏకంగా రైతులపై పోలీసులతో కాల్పులు చేయించి, రక్తపాతానికి కారణమయ్యాడు. వైఎస్సార్సీ ఈనెల 27న తలపెట్టిన నిరసన కార్యక్రమాలకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపడంతోపాటు పెద్దఎత్తున భాగస్వాములు కావాలని కోరుతున్నాం.మాజీ మంత్రి మేరుగునాగార్జున మాట్లాడుతూ ప్రజలపై చంద్రబాదుడు కార్యక్రమాన్ని వైఎస్సార్సీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడమే కాదు, వారి కష్టాలను కూడా చంద్రబాబు పట్టించుకోవడం లేదు. వర్షాల వల్ల ధాన్యం తడిచిపోయి, కొనేవారు లేక మద్దతుధర లభించక అల్లాడుతున్న రైతులకు అండగా వైయస్ జగన్ చేసిన ఆందోళనలతో ప్రభుత్వం కళ్ళు తెరిచింది. ఇప్పుడు కూడా పెద్ద ఎత్తున విద్యుత్ చార్జీలను పెంచడం, గతంలో వైయస్ జగన్ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్‌కు మంగళం పాడుతూ చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు సరైన గుణపాఠం నేర్పుతామన్నారు.

# ఒక్క రాకెట్ ప్రయోగం..24 పరిశోధనలు

## పిఎస్ఎల్వి-సి60 ద్వారా ఇస్రో సంచలనం

## 30వ తేదీ రాత్రి 9.48 గంటలకు ప్రయోగం

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 22 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ఈ నెల 30న ప్రయోగించనున్న పిఎస్ఎల్వి-సి60 రాకెట్ ద్వారా ఏకంగా 24 పరిశోధనలకు ఇస్రో సిద్ధమవుతోంది. ఒక్క రాకెట్ ద్వారా వంద ఉపగ్రహాలను గతంలో పంపించిన ఇస్రో ప్రస్తుతం రాకెట్‌లోని నాలుగవ దశతో విభిన్న పరిశోధనలకు శ్రీకారం చుడుతోంది. ఏకంగా 24 పరిశోధనలు ఈ పిఎస్-4 ద్వారా రాబట్టడానికి ఇస్రో కొన్ని ఉపకరణాలను ప్రవేశపెట్టనున్నట్లు ఆదివారం శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. పిఎస్ఎల్వి-సి60 రాకెట్ ద్వారా స్పేడెక్స్ ఉపగ్రహాలు కక్ష్యలోకి పంపిస్తున్నారు. వీటి ద్వారా ఇస్రోకు విలువైన సమాచారంతో పాటు భవిష్యత్‌లో జరిగే స్పేస్ స్టేషన్ నిర్మాణంలో కొన్ని పరిశోధనలను ఆశిస్తున్నారు. ఈ స్పేడెక్స్‌తో పాటు రాకెట్‌లోని నాలుగవ దశలో విభిన్న పరిశోధనలను చేపట్టడానికి ఇస్రో సిద్ధమైంది. ఇందులో 14 ఉపకరణాలు ఇస్రోవి కాగా, మరో 10 ఉపకరణాలు దేశంలోని వివిధ ప్రైవేటు స్టార్టప్ కంపెనీలు, విశ్వవిద్యాలయాల వారివి కావడం విశేషం. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పిఎస్ఎల్వి) ద్వారా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు సరికొత్త ఆవిష్కరణలకు శ్రీకారంచుడుతూనే ఉన్నారు. శాస్త్రవేత్తలు ప్రస్తుతం షార్ నుంచి ప్రయోగిస్తున్న 99వ రాకెట్ పిఎస్ఎల్వి-సి60 ద్వారా కూడా ఇటువంటి కొత్త పరిశోధనలను లక్ష్యంగా చేసుకున్నారు. నాలుగవ దశను పిఓఇఎంగా పేర్కొంటూ ఇప్పటికే కొన్ని రాకెట్ల ద్వారా అంతరిక్ష సమాచారాలు సేకరించారు. ప్రస్తుతం ఏకంగా 24 పరిశోధనలు చేపట్టడం, ఇస్రో తాను అభివృద్ధి చేసుకున్న సాంకేతిక పరిజ్ఞానానికి నిదర్శనంగా పలువురు అంటున్నారు.



శ్రీహరికోటలో ప్రయోగానికి సిద్ధంగా పిఎస్ఎల్వి-సి60 రాకెట్

**30న రాకెట్ ప్రయోగం:** షార్ నుంచి ఈ నెల 30న రాత్రి 9.48 గంటలకు పిఎస్ఎల్వి-సి60 రాకెట్ ప్రయోగం జరపాలని ప్రస్తుతానికి సమయం కేటాయించినట్లు తెలిసింది. అయితే రాకెట్ ప్రయోగానికి రెండురోజులు ముందు సమయం నిర్ధారణ చేసే అవకాశం ఉంది. షార్‌లోని ఫస్ట్ లాంచ్ ప్యాడ్ నుంచి ఈ ప్రయోగం చేపట్టనున్నారు. ఇప్పటికే పిఎస్ఎల్వి అనుసంధాన భవనంలో నిర్మాణం పూర్తి చేసుకొని ప్రయోగ వేదిక మీదికి రాకెట్‌ను చేర్చారు. ఇస్రో ఛైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్ ప్రయోగానికి రెండు రోజులు ముందే షార్‌ను చేరుకొని అంతరిక్ష ప్రయోగాలపై సీనియర్ శాస్త్రవేత్తలతో సమావేశం కానున్నట్లు తెలిసింది. ఆయన ఆధ్వర్యంలోనే ఈ రాకెట్ ప్రయోగం జరగనుంది. పైగా, జనవరి 23న సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి భారత ప్రతిష్టాత్మక 100వ రాకెట్ జిఎస్ఎల్వి-ఎఫ్15 ప్రయోగించనున్నారు. ఆ ఏర్పాట్లు, అందుకు సంబంధించి వచ్చే అతి ముఖ్య నాయకుల పర్యటనల గురించి సైతం సోమనాథ్ షార్‌లో సమీక్షించే అవకాశం ఉంది.

# రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తాం

## గండికోట నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లింపు కోసం ప్రభుత్వం దృష్టికి: రాష్ట్ర జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు

**జమ్మలమడుగు, డిసెంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో రాష్ట్రాన్ని సస్యశ్యామలం, అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఆదివారం కొండాపురం మండలం గండికోట ప్రాజెక్టును జమ్మలమడుగు ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి, జలవనరఉల శాఖాధికారులతో కలిసి రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగకక నిర్వీర్యం చేశారని, అన్ని రంగాలను అభివృద్ధి చేయక ముఖ్యంగా నీటి పారుదల శాఖను నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు. ఏపీ రాష్ట్ర విభజన జరిగిన పరిస్థితుల్లో ఆ రోజు 2014లో వ్యవసాయ క్రమమైన రాష్ట్రం అనేటటువంటి ఉద్దేశంతో ఇరిగేషన్ శాఖకు అత్యంత ప్రాధాన్యత 2014-19లో సీఎం నారా చంద్రబాబునాయుడు ఆ రోజు ఇచ్చిన పరిస్థితి మీ అందరికీ తెలుసన్నారు. మరి అటువంటి స్థితి నుంచి 2019-24 గత ఐదు సంవత్సరాల పరిపాలన ఏపీలో ఉన్న దానిలో ఇరిగేషన్ కూడా మనందరికీ తెలుసన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి పట్టి ప్రతి ఆఖరి ఎకరా వరకు తీసుకెళ్లాలని, తాగునీరును అందించాలనే ఉద్దేశంతో ముందుకెళ్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 95 శాతం రిజర్వాయర్లను నీటితో నింపడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న అన్ని చెరువులను నీటితో నింపడం జరుగుతుందన్నారు. వాటర్ మేనేజ్‌మెంట్ ఫర్ఫెక్ట్‌గా చేయడం వల్లనే జిల్లాలో ఉన్న 250 చెరువులను నీటితో నింపడం సాధ్యమైందన్నారు. గండికోట నిర్వాసితులకు సంబంధించి నష్టపరిహారాలు, ఆర్అండ్ఆర్ తదితరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం జరుగుతుందని రతనాల సీమగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగకపోయిందని, ప్రస్తుతం సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గండికోట నిర్వాసితులకు సంబంధించి ప్రభుత్వంతో చర్చలు జరిపి నష్టపరిహారాలను అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందని చెప్పారు. అనంతరం గండికోట నిర్వాసితుల నుంచి రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అర్జీలు స్వీకరించి తమ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. తొలుత మంత్రి గండికోట ప్రాజెక్టును సందర్శించి జలవనరుల శాఖాధికారులకు పలు సూచనలు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ సీఈ శ్రీనివాసులు, ఎస్ఈలు మల్లికార్జునరెడ్డి, వెంకటరామయ్య, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, జమ్మలమడుగు టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆదివారం గండికోట ప్రాజెక్టు వద్ద మీడియాతో మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు

# పోలీసులు మెళకువలు నేర్చుకోవాలి : సిపి రాజశేఖరబాబు

## గంజాయి సమూలంగా నిర్మూలించాలంటే పోలీస్, ఎపిపిల పాత్ర కీలకం: రవికృష్ణ

## మాదకద్రవ్యాల నిరోధక చట్టంలో ప్రతి ప్రాసిక్యూటర్‌కు అవగాహన ఉండాలన్న 'బైరా'

**విజయవాడ క్రైం,డిసెంబరు 22,ప్రభాతవార్త:** గంజాయిని సమూలంగా నిర్మూలించడానికి పోలీసు అధికారుల దర్యాప్తు సక్రమంగా జరగడానికి విధి విధానాలను దర్యాప్తు ప్రక్రియ సరైన దిశలో వెళ్ళడానికి ఈ శిక్షణ కార్యక్రమం బాగా ఉపయోగపడుతుందని సిపి రాజశేఖరబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో గంజాయి సమూల నిర్మూలన కోసం,గంజాయి అక్రమంగా తరలించిన, కలిగి ఉన్న,విక్రయించిన నిందితులకు శిక్షలు పడటానికి సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని హెచ్ఓడి బిల్డింగ్ నందు డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ బైరా రామకోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ శిక్షణా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయనతో పాటు ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ ఎకె రవికృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అధికారులు అందరూ కూడ ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఉపయోగించుకొని పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ల ద్వారా మెలుకువలు నేర్చుకొని మరింత సమర్థవతంగా పనిచేయాలని పోలీసు అధికారులను కోరారు. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ బైరా రామకోటేశ్వరరావు అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం తలపెట్టిన ఈ గంజాయి సమూలంగా నిర్మూలన అనేది విజయవంతంగా జరగాలంటే పబ్లిక్ ప్రాసిక్యూటర్స్,పోలీస్ అధికారుల పాత్ర కీలకంగా ఉందని, వీరిద్దరూ సమన్వయంతో కలిసికట్టుగా సాక్షా ్యలను కోర్ట్‌లో హాజరుపరిస్తేనే గంజాయి కేసుల్లో శిక్షలు పడతాయని పేర్కొన్నారు. ఈగల్ ఫోర్స్ డైరెక్టర్ ఏకె రవికృష్ణ మాట్లాడుతూ గంజాయి నిర్మూలన సమూలంగా జరగాలంటే పబ్లిక్ ప్రాసిక్యూటర్స్,పోలీసు అధికారుల పాత్ర కీలకమన్నారు. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ బైరా రామకోటేశ్వరరావు మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిరోధక చట్టంపై ప్రతి ప్రాసిక్యూటర్‌కు సమగ్ర అవగాహన ఉండా లని, కోర్టులో నిందితులకు కఠిన శిక్షలు పడాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రంలో ఉన్న అందరు పబ్లిక్ ప్రాసి క్యూటర్లకు అవగాహన కల్గించేందుకు ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 50 మంది పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లు భౌతికంగాను,350 మంది ఆన్‌లైన్ ద్వారా శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. ప్రతి ప్రాసిక్యూటర్‌కి మాదక ద్రవ్యాల నిరోధక చట్టంలో సమర్థవంతంగా పని చేసేటట్లు నేటితో శిక్షణనివ్వడం పూర్తయ్యిందన్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రాసిక్యూటర్‌లు పోలీసు అధికారులకు,దర్యాప్తు సమయంలో తగిన సలహాలు,సూచనలు వారి కోరిక మేరకు ఇచ్చి,న్యాయస్థానంలో సమర్థవంతంగా ప్రాసిక్యూషన్‌ను నిర్వహించి,నిందితులకు కఠిన శిక్షలు పడేటట్లు చేసి,నేర నిరోధానికి తగిన కృషి చేయాలని ఉద్ఘాటించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్‌డిపిఎస్ యాక్ట్ కేసుల్లో ఏ విధంగా విచారణ చేయాలని, చార్జిషీట్ వేసే విధానం, కోర్ట్‌లో సాక్షులను ఏ విధంగా ప్రవేశపెట్టిలి, సమర్థవంతమైన కేసుల దర్యాప్తు కోసం చేయాల్సిన అన్నివిషయాలపై కూలంకషంగా చర్చించి అనుమానాలను నివృత్తిచేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్‌ప్రాసిక్యూటర్స్ అసిస్టెంట్ ప్రాసి క్యూ




శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న సిపి రాజశేఖరబాబు, తదితరులు

### మాధవరం కాటుమాయకుంట అటవీ ప్రాంతంలో

# తుపాకుల తూటాల కలకలం

## ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం

## సంఘటన స్థలాన్ని పరిశీలించిన డిఎస్పీ, సిఐలు

**రాయచోటి,డిసెంబరు 22 ప్రభాతవార్త:** రాయచోటి మండలం మాధవరం కాటిమాయకుంట గ్రామాల మధ్యన ఉన్న అటవీ ప్రాం తంలో తుపాకి తూటాలు పూసలు,, చిక్కు వెంట్రుకల వ్యాపా రుల కడుపుల్లో దూసుకపోయాయి. సల్ల రమణ(30), నీలకంఠ హనుమంతు(45)లు ఈ తూటాల భారీనా పడ్డారు. తుటాలకు దెబ్బతిన్న నీలకంఠ హనుమంతు కడప ఆసుపత్రిలో చికిత్స పొం దుతూ మృతి చెందగా, సల్ల రమణ పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు చెబుతున్నారు. సంబేపల్లి మండల కేంద్రంలో గుడారాలలో నివాసం ఉంటూ ఊరూరా తిరు గుతూ పూసలు అమ్ముకో వడం, చిక్కు వెంట్రు కలు సేకరించడం, డబ్బా రేకులతో తయారు చేసిన వస్తువులను విక్రయించుకోవడం వారి వృత్తిగా జీవనం సాగిస్తున్నారు. అలాగే వీరికి 40 మేకలు ఉన్నాయి. స్థానికంగా మేకలకు మేత లేకపోవడంతో రాయచోటి రూరల్ పరిధిలో ఉన్న కాటిమయకుంట గ్రామ సమీపంలో కుటుంబంలోని కొంతమంది సభ్యులతో కలిసి గుడారాలు వేసుకుని గ్రామాలలో తిరుగుతూ చిన్న వ్యాపారం, భిక్షాటన చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆది వారం తెల్లవారు జామున ఐదు గంటల ప్రాంతంలో సమీపంలో ఉన్న మాధవరం గ్రామం పరిధిలో మద్దిలకుంట గ్రామానికి ప్రయాణమయ్యారు. ఈ ప్రయా ణంలో రెండు గ్రామాల మధ్య కొంత అటవీ ప్రాంతం ఉంది. అటవీ ప్రాంతం మధ్యన వెళుతున్న వీరిద్దరిపై గుర్తుతెలియని వ్యక్తులు కొంతమంది తుపాకులతో కాల్పులు జరిపారు. ఈ కాల్పులను రమణకు రెండు భాగాలలో, హనుమంతుకు పొట్ట భాగంలో తుపాకీ తూటాలు దూసుకుపోయాయి. తూటాలకు గాయాలు పాలైన వారిద్దరూ గట్టిగా కేకలు వేస్తూ గుడారాల వద్దకు పరుగులు తీశారు. గుడారాలలో ఉన్న వారి కుటుంబ సభ్యులు విషయాన్ని గుర్తించి వారి ఇద్దరిని చికిత్స నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు గాయపడ్డ ఇద్దరిని పరిశీలించి ప్రాథమిక చికిత్సను అందించారు. ఇద్దరి కడుపులో తూటాలు ఉన్నాయన్న సమాచారంతో మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ ఆస్పత్రికి రెఫర్ చేశారు. కడప ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హనుమంతు మృతి చెందగా, రమణకు చికిత్సను అందిస్తున్నారు. జరిగిన సంఘటనపై బాధిత కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాయచోటి అర్బన్ సిఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. రాయచోటి డిఎస్పి కృష్ణమోహన్, సీఐ చంద్రశేఖర్ తమ సిబ్బంది, జాగిలాలతో సంఘటన జరిగిన అటవీ ప్రాంత ప్రదేశాన్ని ఆదివారం ఉదయం పరిశీలించారు. రెండు బృందాలుగా ఏర్పడి జరిగిన సంఘటన పైన గాలింపు చర్యలు చేపట్టారు. తుపాకులతో కాల్చినవారు అడవి జంతువుల కోసం వచ్చారా, లేక మరేదైనా కుట్ర కోణం దాగి ఉందా అన్న అనుమానాల పైన కూడా విచారణ సాగిస్తున్నట్లు డీఎస్పీ వివరించారు.



బాధిత కుటుంబసభ్యులను విచారిస్తున్న పోలీసు అధికారులు

## ఆప్కాబ్, డిసిసిబిల్లో పర్సన్ ఇన్‌ఛార్జుల పాలన పొడిగింపు

**విజయవాడ,డిసెంబరు 22, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ (ఆప్కాబ్)లో ప్రత్యేక అధికారి (పర్సన్ ఇన్‌ఛార్జి) పాలన మరో ఆరు నెలలు కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. 2025 జనవరి 18 నుంచి జులై 17 వరకూ పర్సన్ ఇన్‌ఛార్జి పాలన పొడిగించినట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డిసిసిబి)ల్లో పర్సన్ ఇన్‌ఛార్జి పాలనను కూడా ప్రభుత్వం పొడిగించింది. ఇందుకు స్పెషల్ సిఎస్ శనివారం ఉత్తర్వులు విడుదల చేశారు. కృష్ణా, ప్రకాశం, కడప, చిత్తూరు, నెల్లూరు, గుంటూరు, శ్రీకాకుళం, పశ్చిమగోదావరి, తూర్పుగోదావరి, కర్నూలు, విశాఖపట్నం, విజయనగరం, అనంతపురం మొత్తం 13 జిల్లాల్లో ఉన్న డిసిసిబిల పర్సన్ ఇన్‌ఛార్జుల పాలనను ఎన్నికలు నిర్వహించి కొత్త పాలక వర్గాలు బాధ్యతలు చేపట్టే వరకూ పొడిగిస్తున్నట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## జనవరి 1 సెలవుగా ప్రకటించాలి

**విజయవాడ డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎక్కువ మంది జనవరి 1న దేవాలయాలు, చర్చిలకు వెళ్తారని అందుకు ఆ రోజును పబ్లిక్ హాలిడేగా ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ జీసస్ బిలీవర్స్ అసోసియేషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ జోసెఫ్ మోసిగంటి కోరారు. బదులుగా ఫిబ్రవరి రెండో శనివారాన్ని పనిదినంగాపెట్టాలని శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## తిరుమల సమాచారం

# ఇతర ఆలయాలకు ఆదర్శంగా తిరుమల క్షేత్రం అభివృద్ధి

## విజన్-2047 లక్ష్యాల అమలుకు తొలి అడుగులు

## చాట్ జిపిటి తరహాలో వాయిస్ ఆధారిత టిటిడి చాట్‌బాట్

## హెచ్‌డిపిపి కార్యక్రమాలపై ఆడిట్

## టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చౌదరి



**తిరుమల,డిసెంబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రఖ్యాతిగాంచిన ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలను దేశంలోని ఇతర ఆలయాలకు ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే లక్ష్యంగా నిర్దేశించిన స్వర్ణాంధ్ర విజన్ -2047కు అనుగుణంగా తిరుమల విజన్ -2047 కోసం ప్రతిపాదనలు ఆహ్వానిస్తున్నారు. తిరుమలను ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయనున్న అంశాలపై టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదివారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో మీడియాప్రతినిధులకు వివరించారు. తిరుమలకు ఉన్న అలిపిరి ,శ్రీవారిమెట్టు నడకమార్గాలు మరింత అభివృద్ధి చేయడం, బహుళస్థాయి పార్కింగ్, స్మార్ట్‌పార్కింగ్, నూతన లింకురోడ్డుల నిర్మాణం, సబ్‌వేల నిర్మాణం, రామ్‌భగీచ, బాలాజీ బస్టాండ్‌ల పునర్నిర్మాణం కార్యాచరణ ప్రణాళికలు తెలిపారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తిరుమలకు వస్తున్న భక్తులకు మరింత నాణ్యంగా అన్నప్రసాదాలు, మెరుగైన వసతి కల్పన, మౌళిక సదుపాయాలు కల్పించడం ప్రధానమన్నారు. చాట్ జిపిటి తరహాలో వాయిస్ ఆధారిత టిటిడి చాట్‌బాట్ అభివృద్ధికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. విజన్ డాక్యుమెంట్‌కు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. గత ఆరునెలల్లో తిరుమలలో అనేక మార్పులు తీసుకువచ్చినట్లు ఇఒ శ్యామలరావు తెలిపారు. భక్తులకు మరింత నాణ్యతగా అన్నప్రసాదాలు, లడ్డూలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఎన్‌డిడిబి విరాళంగా ఇచ్చిన 70లక్షల రూపాయలు పరికరాలతో టిటిడి సొంతంగా కల్తీపరీక్షల ల్యాబ్ ఏర్పాటు చేసినట్లు ఇఒ తెలిపారు. తిరుమలలో సాధారణ భక్తులకు పెద్దపీట వేస్తూ వారికి చక్కటి సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పారిశుద్యంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. తిరుమలలో క్యూలైన్ల నిర్వహణ, క్యూలైన్లలో భక్తులు ఎక్కువ సమయం వేచి వుండకుండా అదనపు ఇఒ వెంకయ్యచౌదరి నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఇఒ తెలిపారు. 45 అతిధిగృహాలకు త్వరలోనే ఆధ్యాత్మిక పేర్లు ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. 2019 తుడ మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా తిరుమల జోనల్ ప్లాన్‌ను తయారుచేయడం జరిగిందని వివరించారు. 2017 సంవత్సరం సమాచారం ఆధారంగా తయారుచేసిన ప్రతిపాదనలను ఆధునీకరించడం జరిగిందన్నారు. సుమారు 18 ప్రాజెక్టులకు ప్రణాళికల కోసం చేసేందుకు 9సంపూర్ణ నివేదికలను తయారు చేస్తు న్నామని ఇఒ,అదనపు ఇఒ స్పష్టం చేశారు.

**విజన్ 2047 లక్ష్యాలు:** తిరుమల నడకమార్గాల అభివృద్ధి, మెరుగైన పార్కింగ్ ,నూతన లింకు రోడ్డుల నిర్మాణం,బస్టాండ్‌ల అభివృద్ధి

రోజువారీగా వస్తున్న లక్షమందికిపైగా భక్తులకు వసతి కోసం అలిపిరి వద్ద 40 ఎకరాల్లో బేస్ క్యాంపు ఏర్పాటు, ఆద్మాత్మికత ప్రతిబింబించేలా తిరుమలలో భవనాల రూపకల్పన

టిటిడిలో ఉన్న 31మంది హిందూయేతర ఉద్యోగులను ప్రభుత్వ శాఖలకు పంపడం, విఆర్ఎస్ ఇవ్వాలని బోర్డు నిర్ణయం మేరకు చర్యలు

తిరుమలలో రోడ్డు ఆక్రమణచేస్తూ వ్యాపారులు, దుకాణాదారులు ,అనధికార హాకరుదారులపై కఠిన చర్యలు

ఆకాశగంగ,పాపవినాశనమ్ ప్రాంతాల మరింత అభివృద్ధి

ఇప్పటివరకు టిటిడి డిపిపి చేపట్టిన కార్యక్రమాలపై ఆడిట్ నిర్వహించి,మరింత మెరుగ్గా కార్యక్రమాలు

సాంకేతిక పరిజ్ఞానంతో భక్తులకు నిర్ణీత సమయంలో దర్శనం,వసతి అందించేలా చర్యలు చేపట్టడం,

టిటిడి ఆధ్వర్యంలో ఉన్న 61 ఆలయాలను ప్రణాళికా బద్దంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ మీడియా సమావేశంలో టిటిడి జెఇఒ గౌతమి, సివిఎస్ఒ శ్రీధర్, సిఇ సత్యనారాయణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారిరవి, పిఆర్ఒ నీలిమ తదితరులు పాల్గొన్నారు.



# భక్తులకు సకాలంలో వసతి సమాచారం

## 42 ఉప విచారణ కార్యాలయాల ఆధునీకరణ

**తిరుమల,డిసెంబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు సకాలంలో వసతి సమాచారం, గదులు పొందడం, ఖాళీచేయడం వంటి సమాచారం ఎప్పటికప్పుడు అందించేందుకు వీలుగా ఉప విచారణ కార్యాలయాలు దోహదపడుతాయి. ఇందుకోసం తిరుమలలో 42 ఉప విచారణ కార్యాలయాలను ఆధునీకరిస్తున్నట్లు టిటిడి ఇఒ జె.శ్యామలరావు ,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు. ఆదివారం తిరుమలలో అత్యాధునికంగా ఆధునీకరించిన జిఎన్‌సి ఉప విచారణ కార్యాలయాన్ని టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ శ్రీధర్, సిపిఆర్ఒ డాక్టర్ తలారిరవితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇఒ,అదనపు ఇఒ మాట్లాడుతూ గదుల కరెంట్ బుకింగ్‌లో కేంద్రీయ విచారణ కార్యాలయంపై అధికబారం పడుతుండటంతో గదుల కేటాయింపు ప్రక్రియను వికేంద్రీకరించినట్లు చెప్పారు. ఉప విచారణ కార్యాలయాల వద్ద గదులు పొందడం,ఖాళీచేయడం సులభతర మవుతుందని తెలిపారు. సామాన్యభక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ గౌతమి, సివిఎస్ఒ శ్రీధర్, సిఇ సత్యనారాయణ, డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్ పాల్గోన్నారు.

## తరిగొండ లక్ష్మీనరసింహస్వామికి బంగారు కిరీటం విరాళం

**తిరుమల,డిసెంబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం అనుమందంగా ఉన్న అన్నమయ్యజిల్లా వాల్మీకిపురం సమీపంలోని తరిగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఆదివారం బంగారు కిరీటం విరాళంగా ఇచ్చారు. చెన్నైకి చెందిన వసంతలక్ష్మి, ఆమె కుమార్తె మాధవి, అల్లుడు మనోహర్ 27లక్షలు రూపాయలు విలువైన 341 గ్రాముల బంగారు కిరీటాన్ని స్వామికి కానుకగా సమర్పించారు. ఆలయ సూపరింటెండెంట్ మునిబాలకుమార్, ఆలయ ఇన్‌స్పెక్టర్ డి.కృష్ణమూర్తి, అసిస్టెంట్‌నాగరాజు, ఆలయ అర్చకులు గోపాలభట్టార్, కృష్ణప్రసాద్ భట్టార్ అనిల్ కుమార్ విరాళాన్ని అందుకున్నారు. అనంతరం దాతకు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## శ్రీవాణి ట్రస్ట్ పేరు మార్పుపై రేపు బోర్డులో కీలక చర్చ

**తిరుమల,డిసెంబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం మరింత దగ్గరగా చేసుకునేందుకు వీలుగా నిర్వహిస్తున్న శ్రీవాణిట్రస్ట్ పేరును మార్పుచేసేందుకు టిటిడి తాజా బోర్డు నిర్ణయించిన విషయం విదితమే. గత నెల 18న తిరుమలలో బోర్డు ఛైర్మన్ బిఆర్ నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి నేతృత్వంలో జరిగిన బోర్డు సమావేశంలోనే శ్రీవాణిట్రస్ట్ పేరును మార్చాలని నిర్ణయించారు. అయితే శ్రీవాణి ట్రస్ట్ పేరును మార్పుచేస్తే కేంద్ర ప్రభుత్వానికి 40శాతం జిఎస్‌టి పన్ను రూపంలో చెల్లించాల్సి వస్తుందని టిటిడి చార్టెట్ అకౌంటెంట్లు నివేదిక ఇచ్చినట్లు సమాచారం. దీనిపై మంగళవారం జరిగే బోర్డు రెండవ సమావేశంలో ముందుకు వెళ్ళేందుకు కార్యాచరణ రూపొందించి చర్చించినున్నట్లు తెలుస్తోంది.

వార్త

ఎత్తైన పర్వతాలను ఎక్కేందుకు ఎలా వంగి నడుస్తామో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు కొంత అణకువతో మెలగాలి.

-ఎమర్సన్

# అమెరికాను వీడిన షట్‌డౌన్ గ్రహణం!

వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టేముందు దేశంలో తక్షణ అవసరాల కోసం వెచ్చించే అత్యవసర బడ్జెట్ బిల్లును ఆమోదించడంలో విఫలం కావడం వల్ల అమెరికా మరోసారి షట్‌డౌన్ పరిస్థితులను ఎదుర్కొంది. అయితే స్పీకర్ చొరవ వల్లనోఏమోకానీ ఎకాఎకీన బిల్లు ఆమోదంపొంది తక్షణ చెల్లింపులకు అవకాశం కలగడంతో ఈసారి షట్‌డౌన్ ముప్పు నుంచి అగ్రరాజ్యం బయటపడింది. నిజానికి షట్‌డౌన్ అంటూ జరిగితేవారానికి ఆరు బిలియన్ డాలర్లవరకూ అమెరికాకు ఆర్థికభారం పెరుగుతుంది. ఉద్యోగులు ఇళ్లకు వెళ్లాలి. పార్కులు, ఇతర వినోదరంగ సంస్థలు అన్నీ మూతపడతాయి. అత్యవసరం కాని శాఖల కార్యకలాపాలు నిలిచిపోతాయి. కేవలంరక్షణ రంగం, పౌరజీవనానికి సంబంధించిన శాఖలు మాత్రమే పనిచేస్తాయి. స్పీకర్ మైక్‌జాన్సన్ ప్రవేశపెట్టిన కొత్త ప్రణాళికకు ప్రతినిధుల సభనుంచి ఎట్టకేలకు ఆమోదం లభించింది. కొత్త అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ ప్రస్తావించిన డిమాండ్లన్నీ కూడా ఈబిల్లు నుంచి తొలగించారు. ట్రంప్ ప్రకటించిన డోజ్ విభాగం రెండులక్షల కోట్లడాలర్లవ్యయాలను తగ్గించాలని వీటన్నింటినీ అనవసర వ్యయాలుగానే చూపించడంతో ఆ బిల్లును ప్రతినిధుల సభ తీవ్రంగా వ్యతిరేకించింది. 20వ తేదీతో గడువు ముగిసిపోవడంతో ఇక షట్‌డౌన్ తథ్యమని అందరూ భావించారు. అయితే స్పీకర్ చాకచక్యం వ్యూహాత్మక వైఖరితో కొందరు రిపబ్లికన్లు కూడా ఈ బిల్లుకు మద్దతుపలికి అమెరికాను షట్‌డౌన్ గండం నుంచి గట్టెక్కించారు. ప్రతినిధుల సభ ఆమోదించిన బిల్లును సెనేట్‌లో డెమొక్రాట్ల ప్రాబల్యమే ఎక్కువ ఉన్నందున సులువుగా ఆమోదం పొందుతుంది. తద్వారా అత్యవసర విధులకు జీతాల చెల్లింపులు వంటి వాటికి నిధులు సమకూర్చేందుకు వీలు కలుగుతుంది. బైడెన్ సర్కారు ప్రతిపాదించిన బిల్లును ముందు ట్రంప్ తిరస్కరించారు. సమాఖ్య ప్రభుత్వ కార్యకలాపాలకు నిధులు కేటాయింపుతోపాటు వివిధ ఆర్థిక బాధ్యతల కోసం ఈ బిల్లులో రెండేళ్లపాటు రుణాలపై పరిమితులు ఎత్తివేయాలన్నారు. దీనితో ట్రంప్ ప్రతిపాదనను చేర్చి స్పీకర్ ప్రవేశపెట్టిన కొత్త బిల్లును మెజార్టీ సభ్యులు తిరస్కరించారు. 38మంది రిపబ్లికన్ సభ్యులు సైతం ఈ బిల్లును వ్యతిరేకించారు. ఒకదశలో షట్‌డౌన్ వస్తే అధి కార మార్పిడికి సైతం విఘాతం కలుగుతుందని అందరూ భయపడ్డారు. దీనితో ట్రంప్ సైతం కొంత వెనక్కి తగ్గి బిల్లు పట్ల సానుకూలత ప్రదర్శించారు. ట్రంప్ చేసిన డిమాండ్లు తొలగించి ఆర్థిక కార్యకలాపాలకు నిధులు, విపత్తు సహకారం వంటి అంశాలతో కొత్త ప్యాకేజి బిల్లు ను గడువు చివరి రోజు స్పీకర్ ప్రవేశపెట్టి ఆమోదం సాధించారు. 336-34 మంది సభ్యుల మద్దతుతో ప్రతినిధుల సభ ఆమోదించింది. మెజార్టీ రిపబ్లికన్లు ఈ బిల్లుకు ఆమోదం తెలపడంతో ఇక సెనేట్‌లో కూడా ఈ బిల్లు ఆమోదానికి వస్తుంది. గతంలో కూడా ట్రంప్ హయాంలోనే సుమారు 35 రోజుల పాటు ప్రభుత్వం మూతపడింది. కొత్త బడ్జెట్ వచ్చేలోపు జీతాలు ఇతరత్రా ప్రభుత్వ ఖర్చులకు గాను ప్రతిపాదించిన బిల్లును ఉభయ సభలు ఆమోదించాల్సి ఉంటుంది. ఈక్రమంలోనే రాజకీయాలు కూడా పెరుగుతాయి. కొన్ని బిల్లులను వ్యతిరేకించడం, అనవసర ఖర్చులు వద్దంటూ మరికొందరు ఇలా పెండింగ్‌లోకి వెళ్లే ముప్పును తెచ్చిపెడతారు. అలాంటి పరిస్థితుల్లో అనివార్యంగా షట్‌డౌన్ ప్రకటించాల్సి ఉం టుంది. అసలు అమెరికాకు షట్‌డౌన్‌లు కొత్తేమీ కాదు. 1981లోనే రెండుసార్లు షట్‌డౌన్ వచ్చింది. అత్యధికంగా 2018 డిసెంబరులో 35రోజులు 2013 సెప్టెంబరులో 16 రోజులు, 1995 డిసెంబరులో 21రోజులు అమెరికా ఆర్థిక వ్యవస్థ మొత్తం షట్‌డౌన్‌కు వెళ్లింది. మొత్తంగాచూస్తే 1981 నుంచి ఇప్పటివరకూ 18 సార్లు షట్‌డౌన్‌లోకి అగ్రరాజ్యం వెళ్లిమళ్లీ బయటపడింది. అత్యవసరంగా వయోజన సంక్షేమం, రక్షణరంగ వ్యయంతోపాటు సరిహద్దు భద్రత, ప్రయాణసేవలు, మెడికేర్ వంటివాటికి మాత్రమే వీటి నుంచి మినహాయింపు ఉంటుంది. మిగిలి నవన్నీ మూతపడతాయి. షట్‌డౌన్ ఎక్కువ రోజులు కొన సాగినట్లయితే 6.7కోట్లమంది సామాజిక భద్రత ప్రయోజ నాలు పొందుతున్న సీనియర్ సిటిజన్లకు ఆర్థికసాయం అందకుండాపోతుంది. ప్రభుత్వ పరంగా అన్ని లావాదేవీలు బంద్ అవుతాయి. ఇందుకోసమే మెజార్టీ ఉన్న పార్టీప్రతి నిధుల సభలో వయోజన సంక్షేమం, హెల్త్‌కేర్‌లకు మినహాయింపునిస్తుంటుంది. షట్‌డౌన్ అంటూ ప్రకటిస్తేఆహార తనిఖీలు, పర్యావరణ పరిరక్షణ, అమెరికా ఎఫ్‌డిఎవంటివి కూడా స్తంభనకు గురవుతాయి. ఉద్యోగుల జీతాలు నిలిచిపోతాయి. అత్యవసరం కాని వ్యవస్థల్లో పనిచేసే ఉద్యోగులు ఇంటికి వెళ్లిపోతారు. వారందరికీ జీతాలు షట్‌డౌన్ సమస్య నుంచి బయటపడిన తర్వాతనే అందిస్తారు. కనీసం మొత్తంగా చూస్తే అధికారం చేపట్టేముందే డోలాయమాన ఆర్థిక పరిస్థితి ఎదురుకాకుండా ట్రంప్ ఆధ్వర్యంలోని రిపబ్లికన్లు కూడా కొంత వ్యూహాత్మకంగా వ్యవహరించడంతో అగ్రరాజ్యానికి షట్‌డౌన్ సమస్య తప్పింది. అసలు ఈ వారం ముగింపుతోనే గడువు ముగిసిపోతుంది. ఇరు పక్షాలు దేశ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని మంకుపట్టు వీడకుండా పోవడంతో హేతుబద్ధం చేసిన ప్రతిపాదనలతో కూడిన బిల్లును స్పీకర్ తీసుకురావడం వల్ల మెజార్టీ సభ్యులు ఆమోదం తెలిపి షట్‌డౌన్ గండం తప్పించారు. భవిష్యత్తులో కూడా అత్యవసర నిధుల వెచ్చింపునకు సంబంధించిన బిల్లులు ఆమోదం పొందని పక్షంలో మళ్లీ షట్‌డౌన్ రాదని కూడా కచ్చితంగా చెప్పలేం. అయితే ఆ దిశగా ఈసారి వాణిజ్యవేత్తలతో ఏర్పాటు చేసిన 'డోజ్' సంస్థ ట్రంప్‌ను గట్టెక్కించవచ్చనే ఆశిద్దాం.

జీవితంలో విజయం సాధించాలంటే మెట్లవైపు చూస్తూ ఉండక, వాటివైపు పయనం సాగించాలి.



మార్షల్

మాట్లాడటానికి ముందు శ్రద్ధగా వినాలి. రాయడానికి ముందు బాగా ఆలోచించాలి.



ప్లినీ

# ప్రజల కోసమేకదా పోలీసులు

**దెబ్భై సంవత్సరాల తర్వాత కూడా మన పోలీసు వ్యవస్థలో నిర్మాణాత్మక సంస్కరణలు తేలేకపోయాం ఎవరిని తప్పుపట్టగలం. ఒకే ఒక సూత్రం పోలీసు చట్టానికి బాధ్యుడు అని ప్రభుత్వాలు ఎందుకు చెప్పలేకపోతున్నాయి. పోలీసులు పారదర్శకతతో, నిజాయితీతో ప్రజల అవసరాల పట్ల సానుభూతితో మెలగాలని ఎందుకు చెప్పలేకపోతున్నాం. క్రమశిక్షణ మాటల్లో కాదు చేతల్లో చూపాలి అని ఎందుకు నిర్దేశించలేకపోతున్నాం. పాలకులు పోలీసులను చట్టాల అమలు కోసం నేర పరిశోధనల కోసం, శాంతి భద్రతల నిర్వహణ కోసం వినియోగించుకోవాలి. స్టేటస్ సింబల్‌గా గన్‌మన్‌గా వాడుకోవడానికి కాదు. పాలకులే కాదు పోలీసులూ వారి విధి నిర్వహణలో నిమగ్నులయితే ప్రజలు సంతోషిస్తారు.**



రావులపాటి సీతారాంరావు

ప్రాథమిక విధులను పోలీసులు ఎన్నడూ విస్మరించకూడదు. సినిమాలలో అసహజంగా, అసంబద్ధంగా పోలీసులు హీరోయిజం ప్రదర్శిస్తే ప్రేక్షకులు చప్పట్లు కొట్టారు. విధి నిర్వహణ వారి నిజ జీవితంలో అలా ఉండదు. చికాకుతో కూడిన నిర్లక్ష్యంతోనే విధిగా విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. విధులు అలాంటివికాబట్టి! అలసట, చిరాకుతనం లేకుండా ఏవ్యక్తీ తలకుమించిన భారాన్ని ఎత్తలేడు. పోలీసూ అంతే. కానీ వేరే ఉద్యోగి చిరాకును, అలసటనూ వ్యక్తపరిచినా ఎవరూ పెద్దగా ఏమీ అనుకోరు. పోలీసు వారు నోసలు చిట్లిస్తే ఎదుటి వ్యక్తి కనుబొమ్మలు అనుకోకుండానే పైకి వెళ్తాయి. పోలీసు తప్పు చేయకూడదని సమాజం అభిప్రాయపడుతుంది, అభిలషిస్తుంది. చట్టం అమలు చేసే బాధ్యత రాజ్యాంగం పోలీసులకు ఇచ్చింది కాబట్టి తమ్ముడు తనవాడైనా ధర్మం తప్పితే పోలీసువాడు వృత్తిధర్మంచేయక తప్పదు. సమాజం భూతద్దంతో పోలీసును చూడకతప్పదు. కాలంతోపాటు సమాజపరంగా ఇతర ఉద్యోగస్తులకు చిన్నపాటి నియమ నిబంధనలు, నిర్లక్ష్యం వెసులుబాటును కొంతవరకు కలిగిస్తాయి. ఇతర ఉద్యోగస్తుల పట్ల వాటిని ప్రజలు పట్టించుకోకపోవడానికి కారణం ప్రత్యక్షంగా నష్టం కనపడేటట్లు జరగకపోవడం వల్ల సమిష్టి నష్టం. వ్యక్తి నష్టం కొలబద్దలుగా తీసుకున్నప్పుడు ఇతర ఉద్యోగాలలో వ్యక్తి నష్టం జరుగుతే ప్రజలు ఊరుకోరు. సమిష్టి నష్టం తెలిసేసరికి కాలం గడిచిపోతుంది. అదే పోలీసు వల్ల వ్యక్తి నష్టం సమిష్టి నష్టం రెండూ క్షమించరాని నేరాలుగా సమాజం భావిస్తుంది. అందులో తప్పులేదు. ప్రజలు అభిమానాన్ని గౌరవాన్ని పోలీసులు ఎన్ని గిమ్మిక్కులు చేసినా పొందటం కష్టం. నిజానికి ఇతర దేశాల్లో పోలీసులను గౌరవిస్తారు. అందుకు కారణం వారు చట్టాన్ని పాటించడానికి అలవాటుపడ్డారు. మనదేశంలో అలాంటి అభిప్రాయానికి రాకపోవడానికి కారణాలు అనేకం. బ్రిటిష్ వారు కావాలనే పోలీసులను క్రూరంగా ఉండేట్లు తర్ఫీదు ఇచ్చారని కుంటిసాకు చెప్పుకోవటం యిహ చెల్లదు. స్వాతంత్య్రం వచ్చిన ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా పోలీసు వ్యవస్థ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే లాగానే ఉండటానికి కారణం ఒక విధంగా మన రాష్ట్రాల, కేంద్ర ప్రభుత్వాలని చెప్పకతప్పదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలీసులలో మార్పును, పైకి ఎన్ని మాటలు చెప్పినా కోరుకోవటం లేదేమో అన్న అనుమానం మేధావులకూ ప్రజాస్వామ్య వాదులకూ కలగటం ఆశ్చర్యాన్ని కలిగించడం లేదు. రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధుల పాత్రనే ప్రజాస్వామ్యంలో పోషించాలి. అంతేకాని కర్రపెత్తనం ఎం.ఎల్.ఏగా ఎన్నుకోబడ్డ నాకు ఉందని ప్రతిఎమ్మెల్యే భావిస్తూ పోలీసు స్టేషన్లల్లో కూర్చొని శాంతి భద్రతలు పదిలంగా ఉంటాయని కాలర్లు ఎత్తటం సాగిస్తే వారు ప్రజాప్రతినిధుల ముసుగులోంచి ప్రభుత్వ ఉద్యోగస్తులుగా రూపాంతరం చెందినట్లే. రాజ్యాంగం ఎవరు ఏం చేయాలో, ప్రజాస్వామ్య గమనం ఏమిటో స్పష్టంగా లిఖిత రూపంలో పెట్టినప్పుడు సొంత రాజ్యాంగాలను అమలు చేసుకుంటాం అని తాపత్రయపడటం అవివేకం. పోలీసులు ఈ మధ్య కాలంలో రాజ్యాంగాన్ని, చట్టాలను బూటు కాళ్ల కిందపడేసి ఎంత ఘోరంగా దుర్నీతిపరులయ్యారో ఇప్పటికే చాలాసార్లు చర్చించడం జరిగింది. ఆ అంశం కాదు ఇప్పుడు విశ్లేషిస్తున్నది. అసలు సిసలు పోలీసు ఈ విధంగా ఉంటే ప్రజాస్వామ్యం దేశంలో మూడు పువ్వులు ఆరు ఫలాలుగా నిలద్రొక్కుకుంటుందని ఈ విధంగా ఉంటే ఏవిధంగా ఉండాలో అర్థమయ్యేటట్లు సులభంగా చెప్పటానికే ప్రయత్నం. పోలీ



సులు మొదట మర్యాద నేర్చుకోవాలి! మర్యాద రామన్నలుగా ఉండాలని కాదు. మర్యాద మాటల్లో, చేతల్లో చూపించాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆ చిన్నపాటి కోరికను తీర్చలేరా? రెండు ఉదాహరణలు ఈ సందర్భంగా చెప్పుకోక తప్పదు. చాలా సంవత్సరాల కిందట ప్రజాప్రతినిధులు రూపాంతరం చెందని రోజుల్లో ఒక పోలీసు అధికారి అధికార నివాసానికి వస్తానని కబురు చేయడంతో ఆ అధికారి కంగుతిన్నాడు. అంతకుమునుపే మంత్రిగా వచ్చిన ఆ ప్రజాప్రతినిధిని వసతి గృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని తను ఇంటికి తిరిగి రాగానే ఈ పిలుపేమిటా అని కొంచెం కలవరపడిన మాట నిజమే! మంత్రిగారికి ప్రొటోకాల్‌పరంగా (ప్రొటోకాల్ గొడవలు అప్పట్లో ఉండకపోయేవి) ఏమైనా లోపాలు జరిగాయా అని ఆలోచిస్తున్న తరుణంలో ఆయన వచ్చారు. చిన్నపటి అతిథి సత్కారాలు చేసిన అధికారి 'సార్! మీరు కబురు పంపుతే నేనే వచ్చే వాడినిగా! అయినా అర్థగంట కిందటే మిమ్మల్ని కలిసాను కదా! అప్పుడైనా ఏదైనా విషయం ఉంటే చెపుతే సరిపోయేదిగా! మా ఇంటికి మీరు రావటం నాకు గర్వకారణం. కానీ ఇంత శ్రమ ఎందుకు తీసుకున్నారు సార్! అని అడిగాడు. మంత్రిగారు అధికారి ఇచ్చిన చల్లటి మజ్జిగ సేవిస్తూ ఏంలేదండి! అప్పుడు వసతి గృహానికి మీరు వచ్చినప్పుడు నేను మంత్రిని, మీరు అధికారి! అది అఫిషియల్! ఇప్పుడు నేను మీ ఆఫీస్ కమ్ రెసిడెన్సుకు వచ్చింది మంత్రిగా కాదు. పిటిషనర్‌గా! నా స్వవిషయం పిటిషన్ రూపంలో మీకు దఖలు చేయడానికి వచ్చాను. అది అక్కడ ఇస్తే హోదాను ప్రదర్శించిమీతో పని చేయించుకోవడం అవుతుంది. ఇక్కడ పిటిషనర్‌హోదాలో ఇస్తే నా విన్నపం న్యాయ సమ్మతం అయితే చేస్తారు లేకపోతే లేదు! అదీ సంగతి అని హుందాగా అసలు విషయాన్ని చెప్పారు. మంత్రిగా ఉన్నా ఆయన ప్రజాస్వామ్య రక్షకుడిగా చూపిన మార్గదర్శకత్వం ఆ అధికారి రిటైర్ అయ్యేంతవరకూ మరిచిపోలేదు. ప్రజాప్రతినిధులు ఆ రోజుల్లో ఆ విధంగా ఉండేవారని చెప్పేందుకే ఈ ఘటన ఉదహరించటం. ఒక జిల్లాకు ఆ రోజుల్లో హోంమంత్రిగారు పర్యటన నిమిత్తం వచ్చారు. జిల్లా యస్.పి గారితో మాట్లాడుతూ రేపు క్రైం మీటింగ్ పిలవండి. నేను జిల్లా అధికారులతో కూర్చొని క్రయిం రెవ్యూ చేస్తాను అని అధికార స్వరంతో చెప్పారు. రెండు నిముషాలు నిశ్శబ్దంగా ఉన్న తర్వాత ఆ ఎస్.పి సుతిమెత్తగా మంత్రి గారికి చెప్పారు. 'సార్! మీ అభిప్రాయం నాకు అర్థం అయింది. జిల్లాలో నేర పరిస్థితి తెలుసుకోవాలనుకోవటాన్ని నేను జిల్లా యస్.పిగా స్వాగతిస్తున్నాను. కానీ మీరు క్రయిం మీటింగ్ అన్నారు. ఆ మీటింగ్ జిల్లా అధికారిగా నేను పెట్టాల్సిన ప్రక్రియ, మీరు శాఖకు మంత్రులు. పోలీసుపరంగా నిర్ణయాలు తీసుకొని పాలసీలు ప్రభుత్వపరంగా రూపొందించుకొని మాకు అందచేయండి. అమలు చేయకపోతే జిల్లా ఎస్.పిగా నా మీద చర్య తీసుకోండి. నా కింది అధికారులు ప్రభుత్వ పాలసీలు అమలు చేయకపోతే వారిపై చర్య తీసుకోవడం నా విధి, బాధ్యత. జిల్లాకు సంబంధించిన శాంతి భద్రతలు నేరాల విషయంలో మీకు నేను ఒక రిపోర్టు తయారు చేసి తీసుకొని వచ్చాను. దయచేసి అదిచూసి నాకు ఆదేశాలుఇవ్వండి అని సున్నితంగా చెప్పటంతో కొత్తగా మంత్రి అయినఆయన సహృదయంతో పరిస్థితీ, పరిధి అర్థం చేసుకున్నారు. మన దేశ పోలీసు అధికారుల బృందం లండన్ పర్యటనలో ఉన్నప్పుడు అక్కడి పోలీసుల ప్రవర్తన, నియమావళి చూసి ఆశ్చర్యపడిన ఆ బృందంలోని ఒక అధికారి 'మీరు ఇంత పటిష్టమైన వ్యవస్థ నియమించుకొని పని చేస్తున్నారు. మాదేశాన్ని పాలించినప్పుడు అంత దరిద్ర వ్యవస్థ మాకు ఎందుకు అంటగట్టారు' అని అడిగారు. బ్రిటిష్ పోలీసు వ్యవస్థ గురించి చెప్పున్న అధికారి ఒక్క క్షణం తర్వాత ఇప్పుడు ఎవరు మార్చుకోవద్దంటున్నారు? మీరేగా దేశాన్ని పాలిస్తున్నది' అని సుతిమెత్తగా సూటిగా అడిగాడు. ఇండియన్ పోలీసు బృందానికి జవాబు కరువయింది. దెబ్భై సంవత్సరాల తర్వాత కూడా మన పోలీసు వ్యవస్థలో నిర్మాణాత్మక సంస్కరణలు తేలేకపోయాం ఎవరిని తప్పుపట్టగలం. ఒకే ఒక సూత్రం పోలీసు చట్టానికి బాధ్యుడు అని ప్రభుత్వాలు ఎందుకు చెప్పలేకపోతున్నాయి. పోలీసులు పారదర్శకతతో, నిజాయితీతో ప్రజల అవసరాల పట్ల సానుభూతితో మెలగాలని ఎందుకు చెప్పలేకపోతున్నాం. క్రమశిక్షణ మాటల్లో కాదు చేతల్లో చూపాలి అని ఎందుకు నిర్దేశించలేకపోతున్నాం. పాలకులు పోలీసులను చట్టాల అమలు కోసం నేర పరిశోధనల కోసం, శాంతి భద్రతల నిర్వహణ కోసం వినియోగించుకోవాలి. స్టేటస్ సింబల్‌గా గన్‌మన్‌గా వాడుకోవడానికి కాదు. పాలకులే కాదు పోలీసులూ వారి విధి నిర్వహణలో నిమగ్నులయితే ప్రజలు సంతోషిస్తారు. •

# వాతావరణంలో మార్పు మానవాళికి పెనుశాపం

బుగ్గన మధుసూదనరెడ్డి

అదేమి కాల కర్మమో గాని, ప్రతికూల పరిస్థితులో గాని ఇదివరకటి చలికాలాలు మనల్ని గజగజ వణికించేవి. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి, చలికాలాలు మనుషులను వణికించడం అటుంచితే ఇప్పుడవి చిరుచెమటలు పట్టిస్తున్నాయి అనేమాట సత్యదూరం కాదు. ఈ దెబ్బకు చలికాలంలో స్వెటర్లు, మఫ్లర్లు, శాలువాలు అమ్మే దుకాణాలు సైతం గిరాకీల్లేక వెలవెలబోతున్నాయి అంటే పరిస్థితులు ఎలా తయారు అయ్యాయో మనం ఇట్టే ఊహించుకోవొచ్చు. ఒక విధంగా భూతాపం పెరుగుదల కారణంగానే చలికాలాల్లో చలితీవ్రత క్రమంగా తగ్గుతూ వస్తున్నది. ఒక విధంగా చెప్పాలంటే ఇలాంటి ప్రతికూల వాతావరణ గందరగోళ పరిస్థితులు ఏర్పడటానికి గల ప్రధాన కారణాలను గురించి ఒక్కసారి మనం విశ్లేషించాల్సివస్తే జనాభా పెరుగుదల, పారిశ్రామిక విప్లవంఫలితంగా అడవుల నరికివేత, వ్యవసాయంతోసహా రకరకాల అవసరాల కోసం పశుపోషణ పెరుగుదల, మోటారు వాహనాల ఉత్పత్తి వినియోగం పెరగడం, పెట్రోఉత్పత్తుల్లో పెరుగుదల, ఇలా వీటన్నింటి ఫలితంగానే వాతావరణలో కర్బాన ఉద్గారాల పెరుగుదల భూతాపాన్ని గణనీయంగా పెంచుతున్నాయి. అదేవిధంగా వెచ్చని చలికాలం వరుసగా వస్తుంటే వ్యవసాయానికి చాలా తీవ్ర స్థాయిలో కూడా నష్టాలు తప్పవు. పంట దిగుబడుల్లో దాదాపు 25శాతం పైగా నష్టంవాటిల్లే అవకాశాలుంటాయని బ్రిటన్‌కు చెందిన జాన్ ఇనిస్‌సెంటర్ శాస్త్రవేత్తలు తమ పరిశోధనల్లో తేల్చిచెప్పారు. ఎందుకంటే ప్రతికూల వాతావరణం మూలాన పొలాల్లో నాటినమొక్కలు చురుకుదనాన్ని కోల్పోతాయి. ఫలితంగా వ్యవసాయ పంటలదిగుబడి చేతికి రావాల్సిన కాలం పెరుగుతుంది. పంటలకు చీడ పురుగులబెడద ఎక్కువవుతుంది. ఈ అగమ్యగోచర పరిస్థితులు రైతుల, వ్యవసాయ కార్మికులతోపాటు పాడి పశువుల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. అదేవిధంగా వెచ్చని చలికాలాల వల్ల కార్చిచ్చుల ముప్పు పెరిగి పంట భూములకు, గడ్డి భూములకు తీరని నష్టం వాటిల్లుతుంది. ఇంకా చెప్పుకుంటూపోతే ఇలా చలికాలాలు వెచ్చబడటం మూలాన హిమాలయాలతో సహా ప్రపంచంలోని పలు మంచుపర్వతాలపై పేరుకునే మంచు మందం తగ్గిపోతుంది. ఒక విధంగాచెప్పాలంటే పర్వతాలపై మందంగా పేరుకునే మంచు వేసవి కాలంలో నదుల్లోని నీటికి ఆధారం. ఆ విధంగా మంచు మందం తగ్గిపోవడం వల్ల నదుల్లోకి నీటిప్రవాహం కూడా ఆ మేరకు తగ్గుతుంది. తత్ఫలితంగా పలు ప్రాంతాల్లో తాగునీటికి, సాగునీటికి కటకట ఏర్పడి, కరువు కాటకాలు తలెత్తుతాయి. నేలలోని తేమ ఇంకిపోయి సున్నితమైన పలు వృక్షజాతులు అంతరించిపోతాయి. ఏదిఏమైన ఇప్పటికైనా ఎలాగైనా భూతాపాన్ని అరికట్టేందుకు మన పాలకులు ఏమాత్రం చర్యలు తీసుకోకపోతే మాత్రం 2050-2100 మధ్య కాలానికి పరిస్థితులు మరింతగా దిగజారి, వేసవి బాధలు మూడురేట్లు పెరగడమే కాదు, తద్వారా అత్యంత విపత్కర పరిస్థితులు తప్పవని పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు అంటేమనమంతా అత్యంత ప్రమాదకర పరిస్థితుల అంచుల్లో ప్రయాణం, జీవనం సాగిస్తున్నాం అన్నమాట. అంతేకాదు ఇలాంటి ప్రతికూల వాతావరణ మార్పులు శరవేగంగా చోటు చేసుకుంటున్న దేశాల్లో చైనా, అమెరికావంటి దేశాలు మొదటి రెండు స్థానాల్లో నిలిస్తే, మన భారతదేశం మూడవ స్థానంలోఉంది. •

# అన్నదాతల జీవితాలకు భరోసా ఏది?




డాక్టర్ మోటె చిరంజీవి

భారతదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక గ్రామీణ శ్రేయస్సుకుగణనీయమైన సహకారి రైతులు. సమాజానికి చేసిన కృషికి బాధ్యతవహించే రైతులందరినీ గౌరవించడం, ప్రశంసించడం కోసం, ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న జాతీయ రైతు దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈరోజున కడుపు నిండా అన్నంతింటున్నామంటే అది రైతు చలువే. అలాంటి రైతు పగలు, రాత్రి శ్రమించి పంట పండించినా అది చేతికి అందుతుందనే నమ్మకం లేదు. అయినా సరే రైతులు మాత్రం కుంగిపోకుండా ఈ ఏడు కాకపోతే వచ్చే ఏడాది ప్రకృతి కరుణించకపోతుందా, పంట చేతికందక పోతుందా అనే ఒక చిన్నఆశతో జీవనం సాగిస్తున్నారు. అందుకే ఆ రైతు కోసం ప్రతి ఏటా డిసెంబర్ 23వ తేదీని దేశవ్యాప్తంగా రైతు దినోత్సవాన్ని జరుపుకుంటారు. తాను నమ్ముకున్న మట్టి మోసం చేయదని, శరీరాన్నితాకట్టుపెట్టి, మనసుని బందీ చేసి, ఆత్మని పొలంలోనే పాతిపెట్టే రైతన్న ఈ రోజున వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేసే దుస్థితి నెలకొంది. ఓవైపు అతివృష్టి, మరోవైపు అనావృష్టి అనునిత్యం వెంటాడుతూనే ఉన్నాయి. అన్నదాతల జీవితాలకు భరోసా లేని పరిస్థితి. ఒకవేళ ప్రకృతి కరుణించి దిగుబడిబాగున్నా, పండిన పంటకు సరైన ధరలేక నిస్సాహయుడిగా మిగిలిపోయే పరిస్థితి. దేశాన్ని రక్షి ంచే జవాన్‌లకు ఎంత ప్రాముఖ్యత ఉందో అన్నం పెట్టే రైతన్నకు అంతే ప్రాముఖ్యత ఉంది. అందుకే జై జవాన్, జై కిసాన్ అనే నినాదంయావత్ భారత దేశంలో వినిపిస్తుంది. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయం ఒక జూదంగా మారింది. ఒక రోజు వర్షాల కోసం, ఇంకోరోజు విత్తనాల కోసం, మరో రోజు ఎరువుల కోసం, బ్యాంకు రుణాల కోసం ఇలా ప్రతి విషయంలోనూ ఒత్తిళ్లకు గురి కావాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడుతోంది. భారత ఐదో ప్రధాని చౌదరి చరణ్ సింగ్ చేసిన పలు ఉద్యమాల ఫలితంగా జమీందారీ చట్టం రద్దయి, కౌలుదారీ చట్టం అమలులోకి వచ్చింది. రైతులకు బ్యాంకు ఋణాలు అందించే విధానం ప్రవేశపెట్టారు. రైతుల గురించి, వ్యవసాయ రంగం గురించి అంతగా ఆలోచించి, వారి సమస్యల పరిష్కారానికి చరణ్ సింగ్ కృషి చేశారు. దీంతో చరణ్ సింగ్ రైతు బంధుగా గుర్తింపు తెచ్చుకున్నారు. భారతదేశానికి ప్రణాళికాబద్ధంగా వ్యవసాయాన్ని కేంద్రంగా ఉంచేందుకు ఆయన నిరంతర కృషి చేశారు. పార్లమెంట్‌ని ఎదుర్కొలేక పోయి తాత్కాలిక ప్రధానిగానే 1980 లోనే ఆయన పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. చరణ్ సింగ్ రైతు నాయకుడిగానే 1987 మే 29న కన్నుమూశారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన చరణ్ సింగ్, రైతులకు చేసిన సేవలకుగుర్తుగా ఆయన జన్మదినం డిసెంబర్ 23న కిసాన్ దివస్ జాతీయ రైతు దినోత్సవంగా భారత దేశంలో జరుపుకొంటారు. చరణ్ సింగ్ సమాధిని కిసాన్ ఘాట్ అని పిలుస్తారు. రైతు లేనిదే



ఈరోజు మనిషి లేదు. రైతు అహర్నిశలు కష్టపడితే తప్ప మన కంచంలోకి అన్నం రాదు. ఈరోజు దేశమంతా ఆరోగ్యంగా కడుపు నిండా అన్నం తింటుంది అంటే అది రైతు వల్లే. అలాంటి రైతు ఆరునెలలు కష్టపడినా, శ్రమ అంతా చేతికి దక్కుతుందనే నమ్మకం లేదు. అయినా సరే రైతులు మాత్రం అటు ప్రకృతి మీద, ఇటు ప్రభుత్వం మీద భారం వేసి జీవనం సాగిస్తున్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో సైతం, కరోనా మహమ్మారి నుండి భయపడి ఎవరు తమ విధులు నిర్వర్తించకుండా ఒక రైతు మాత్రమే తన విధులు నిర్వర్తిస్తూ, వ్యవసాయం చేస్తూ, పంటలు పండించి ప్రజలకు అందించడం జరిగింది. భారతదేశం వ్యవసాయ మిగులు దేశంగా ప్రసిద్ధి చెందింది. అలాగే, దాదాపు 50శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. దేశంలోని గ్రామీణ జనాభాలో ఎక్కువ మంది ఉన్నారు. రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ కార్యక్రమాలు, డిబేట్లు, సెమినార్లు, క్విజ్ పోటీలు, చర్చలు, వర్క్‌షాప్‌లు, ఎగ్జిబిషన్‌లు, వ్యాసరచన పోటీలు, అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుంది. ఇతర రంగాలు పుంజుకున్నంతగా వ్యవసాయం పుంజుకోలేకపోవడం ఆందోళన కలిగించే అంశం. రైతులు పండించిన పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి. వ్యవసాయాన్ని కష్టంతో కాకుండా ఇష్టంగా చేసే పరిస్థితులు కల్పించినప్పుడు మాత్రమే రైతు ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనా నిలదొక్కుకొని వ్యవసాయం చేస్తాడు. చైనా, అమెరికా కంటే మన దేశంలోనే వ్యవసాయ భూమి విస్తీర్ణం ఎక్కువగా ఉంది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేసి రైతులకు మేలు జరిగేలా చూడాలి. అప్పుడే భారత ఆర్థికవ్యవస్థలో వ్యవసాయం కీలక పాత్ర పోషిస్తుంది. వ్యవసాయంతో పాటు శ్వేత విప్లవం, నీలి విప్లవంకూడా ముఖ్యం. గతంలో మనపెద్దవారు ఇంట్లో కొన్ని రకాల జంతువులను పెంచుకునే వారు. ప్రతి ఇంట్లో ఒక ఆవు, ఒక గేదె, మేకలు, గొర్రెలు, కోళ్లుపెంచుకునేవారు. వాటితో వారు కొంతమేరకు ఆర్థికంగా ఎదిగేవారు. ఇప్పుడు కూడా చాలావరకు బ్యాంకులు పశువుల పెంపకం కోసం, డైరీల నిర్వహణ కోసం రైతులకు సబ్సిడీ ఇచ్చి, ప్రోత్సహిస్తున్నారు. కానీ అలా పనిచేసేటు వంటి రైతులు 10 శాతం కూడా ఉండడంలేదు. రైతులు కొన్నిరకాల పెరటి కోళ్ల పెంపకం ద్వారా, చేపల పెంపకం ద్వారా, మేకలు, గొర్రెల పెంపకం ద్వారా లబ్ధిపొందుతున్నారు. వ్యవసాయం అంటే పంటలు పండించడమేకాకుండా ఇలాంటివి చేసినప్పుడు మాత్రమే రైతు ఆర్థికంగా బలపడ గలుగుతాడు. ప్రభుత్వాలు రైతులు పండించినటువంటి పంటలకు సరైన గిట్టుబాటు ధరను కేటాయించి, వాటిని కొనుగోలు చేసినప్పుడే సుభిక్షంగా ఉండగలుగుతాడు. లేకపోతే వ్యవసాయం చేస్తే అప్పులు కూడా తీరక, పంటలు సరిగా పండక, ఎంతోమంది రైతులు ఆత్మహత్యలు చేసు కుంటున్నారు. పెట్టుబడికి చేసిన అప్పుకు వడ్డీ కూడా చెల్లించకపోవడంవల్ల క్షణికావేశంతో ఆత్మహత్యలు చేసుకుం టున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. రైతు పచ్చగా ఉంటేనే మన దేశం పచ్చగా ఉంటుంది. రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ వంటి ప్రభుత్వ పథకాలు ఎన్ని ప్రవేశపెట్టిన, రైతు పండించినటువంటి పంటలకు గిట్టుబాటు ధర రాన ప్పుడు రైతు నిరాశ, నిస్పృహలకు లోనవుతాడు. రైతుఎంతో కష్టపడి పంటను పండిస్తేనే అది ఆహారం అవుతుంది. ఆ ఆహారాన్ని వృధా చేస్తే రైతు శ్రమను వృథా చేయడమే అవుతుందని మర్చిపోవద్దు. •

# ప్రజావాక్కు



### ఎందుకీ విమర్శలు?

తెలంగాణ రాష్ట్రాన్నిపాలించమని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. వారు ఇచ్చిన అవకాశాన్ని రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్‌పార్టీ సద్వినియోగపరుచుకోవాలని ప్రయత్నిస్తోంది. అధికారంలోకి వచ్చినయేడాదిలోనే ఎన్నో పథకాలను ప్రజలకు అందించి వారికి మేలు చేసింది. ముందు ముందు మరెన్నో పథకాలను ప్రవేశ పెడతానని రాష్ట్రాన్నిఅభివృద్ధి పథంతో నడిపిస్తాననిరేవంత్‌రెడ్డి చెబుతున్నారు. అందుకోసం ఎంతో కష్టపడుతున్నారు. అయితే ప్రజల తిరస్కారానికి గురైనపార్టీల వారు ఓర్వలేకపోతున్నారు. అధికారంలోకి రాలేకపోవడంతో రేవంత్ పనితీరు వారిని నిలువనీయడంలేదు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గవర్నమెంట్ హాస్పిటల్‌లలో చికిత్స పొందుతున్న రోగుల పట్ల ప్రత్యేకమైన దృష్టి సారించి మెరుగైన వైద్యం అందించాలి. శీతాకాలంలో చలి తీవ్రత రోజు రోజుకు పెరుగుతుంది. దీంతో రోగులు ఇబ్బందులు పడే అవకాశం ఉంది. కావునా ప్రభుత్వ ఆస్పత్రులలో కనీస వసతులు కల్పిస్తూ రోగుల సహాయకులకు చూడాలని వచ్చే బంధు, మిత్రులు, ఆత్మీయుల వారికిసేద తీరడానికి అదనపు షెడ్లు, త్రాగు నీరు, మూత్ర శాలలు వంటివి ఏర్పాటు చేసి ఆస్పత్రులుఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉండేలాప్రభుత్వం చర్యలుతీసుకోవాలి. ప్రభుత్వఆస్పత్రుల అభివృద్ధికైకృషి చేయాలి.

- మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### ఉపాధి కల్పించాలి

ఆర్థిక సర్వే చెపుతున్న అసలు నిజం ఏమిటంటే పని లేని గ్రామీణ ప్రజలకి ఉపాధి హామీ ఒక గొప్ప చేర్పును ఇస్తుంది. తెలంగాణ రాష్ట్రపు మొదటిప్రభుత్వంలో గొర్రెల పంపిణీ ప్రోగ్రామ్ ద్వారా ఉపాధి హామీని కల్పించాల్సిన అవసరం ఉన్న ఆ దిశగా ప్రయత్నం సాగలేదు. అయితే గొర్రెల పంపిణీ ద్వారా ఇతోధికంగా అభివృద్ధి సాధ్యం అయిన ఆదిశగా అడుగులు వేయడంలో రైతులు కు అవగాహన కల్పించడం ముఖ్యం. గోపాలం కార్యక్రమం ద్వారా ఆ దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉంది. గొర్రెల పంపిణీ, చేపల పంపిణీ చేపట్టాలి.

-భారత అవినాష్, జనగామ

### పోలీసు శాఖ పని తీరు మెరుగుపడాలి!

రాష్ట్రంలో గత ప్రభుత్వంలో అనేక అక్రమాలకు, అరాచకాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం లో పోలీసులు ఉదాసీనంగా ఉన్నారు. రాష్ట్ర హైకోర్టు పోలీసుల వైఫల్యాన్ని ఎత్తి చూపుతుండటం పాలకుల చేతకాని తనానికి అద్దం పడుతుంది? తప్పులు చేసిన వాళ్లు ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదు అన్న ధీమాలో ఉన్నారు. ఈక్రమంలో ప్రభుత్వం అప్రతిష్ట పాలు అవుతున్న వైనాన్ని ప్రభుత్వ పెద్దలు గుర్తించాలి. లేకుంటే ప్రజా విశ్వాసం కోల్పోవడం ఖాయం!

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### రక్తదానం పై అవగాహన అవసరం

సకాలంలో రక్తం అందక చనిపోతున్నవారు ఎందరో వున్నారు. అత్యవసర చికిత్సలు, క్లిష్టమైన ప్రసవాల సమయంలో రక్తం ఎంతో అవసరమవుతుంది. దేశంలో ప్రతి రెండు సెకండ్లకు ఒకరికి రక్తం అవసరమవుతుంది. రోడ్డు ప్రమాద బాధితులు, కాలిన గాయాలు, రక్తహీనత, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి, రక్త క్యాన్సర్లు వివిధరకాల శస్త్రచికిత్స, వైద్య, ప్రసూతి అత్యవసర పరిస్థితులకు చికిత్సచేయడానికి రక్తంఅవసరం. అయినప్పటికీ, రక్తం అందుబాటులో లేకపోవడం వల్ల లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు నేడు దేశంలో నెలకొన్నాయి. సరైన అవగాహన లేనందున రక్తదానం చేసేవారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. రక్తదాతలు ముందుకొస్తే ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చు. మూడు నెలలకోసారి రక్తదానం చేయడం వల్ల సదరు వ్యక్తి ఆరోగ్యంగా ఉండడంతో పాటు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న మరోకరికి ప్రాణదానం చేసినవారవుతారు.

- సి.హెచ్. ప్రతాప్, కోటివీధి, శ్రీకాకుళం

### ట్రాఫిక్ సమస్యలను అధిగమించాలి

చాలాఏళ్ల కిందట ప్రభుత్వం ఎన్నో కోట్ల రూపాయలు వెచ్చించి తార్నాక కూడలి వద్ద ఒక సన్న ఫ్లైఓవర్ కట్టింది. ఇది మెట్టు గూడా నుండి హబ్సిగూడ వెళ్లే బస్లు కూడలి దగ్గర ఆగకుండా వెళ్లడానికి అవకాశం వుంది. దీని వల్ల ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి లాలాపేట వెళ్లే బస్లు ఫ్లైఓవర్ కిందనుంచి నేరుగా వెళ్ళుచ్చు. కానీ ఈ బస్సుని తిన్నగా వెళ్లనివ్వట్లేదు. ఉస్మానియా నుంచి లలాపేట వెళ్ళే బస్లు మెట్టుగూడ వైపు వెళ్లి మెట్రో స్టేషన్ తరువాత గీ టర్న్ తీసుకుని తిరిగి కూడలి వద్దకు వచ్చి లాలపేట వెళ్ళాలి. దీనితో టర్నింగ్ పాయింట్ వద్ద ట్రాఫిక్ జామ్‌తోపాటు పెట్రోల్ వృధా అవుతుంది.

-నరసింహ, లాలాపేట

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఇసి సమగ్రతను దెబ్బతీస్తున్న కేంద్రం

## ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే



**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే కేంద్రప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తంచేసారు. ఎన్నికలకు సంబంధించిన ఎలక్ట్రానిక్ రికార్డులను తనిఖీచేసేందుకు అనుమతించే నిబంధనల్లో ఎన్నికల సంఘం మార్పులు చేయడాన్ని తప్పుపట్టారు. ఈసీ సమగ్రతనున నాశనంచేయడానికి కేంద్రప్రభుత్వం పన్నిన కుట్రలో ఇదొక భాగమని ఆరోపించారు. రాజ్యాంగం ప్రజాస్వామ్యంపై మోడీ ప్రభుత్వంచేస్తున్న దాడికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాడుతూనే ఉంటుందని అన్నారు. ఎన్నికల కమిషన్‌ను నిర్వీర్యం చేయడానికి మోడీ ఇంతకుముందు ఎన్నికల కమిషనర్లను నియమించే సెలక్షన్ ప్యానెల్ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని తొలగించారు. ఇపుడు వారు చేసే కుట్రలు బయటకు రాకుండా ఉండేందుకు మార్పులు చేస్తున్నారని ఆరోపించారు. ఓటర్ల పేర్లు తొలగింపు ఈవీఎంలలో పారదర్శకతలేకపోవడం వంటి అక్రమాల గురించి ఎన్నిసార్లు మేంఫిర్యాదులు చేసినా ఈసీ స్పందించలేదని ఇపుడు కేంద్రం చేస్తున్న కుట్రలు బయటకు రాకుండా చేసేందుకు పోలింగ్‌కు సంబంధించిన సిసిటివి ఫుటేజ్‌ను అభ్యర్థులకు చెందిన విడియో రికార్డులను తనిఖీ చేయకుండా నిషేధం విధించిందని అన్నారు. ఇవన్నీ చూస్తుంటే ఈసీ తన స్వతంత్రతను కోల్పోతోందని స్పష్టం అవుతోందన్నారు. లోక్‌సభ ఎంపి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ప్రభుత్వానికి అనుకూలంగా చర్యలు చేపడుతోందని ఆరోపించారు. ఈ సవరణను న్యాయపరంగా సవాలు చేస్తామని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఇప్పటికే స్పష్టం చేసారు. కోర్టు తీర్పును పాటించాల్సిన ఈసీ అం దుకు విరుద్ధంగా నిబంధనలకు సవరణచేయడం విడ్డూరమని అన్నారు. ఎన్నికల సంఘం సిఫార సుల మేరకు ఎన్నికల నిర్వహణ నిబంధనలు 1961లోని రూల్ 93(2)(ఎ)ను కేంద్రన్యాయ శాఖ సవరించింది. పోలింగ్ బూత్‌లలోని సిసిటివి కేమేరాల తనిఖీ వల్ల ఓటర్ల గోప్యతకు భంగం కలుగుతోందని అందుకే నిషేధం విధించామని అదికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ ఫుటేజ్‌ను వినియోగించుకుని కృత్రిమ మేధ ద్వారా నకిలీ విడియోలను తయారుచేస్తున్నారని తెలిపాయి. రూల్93కి సవరణ తర్వాత అభ్యర్థులకు ఎలక్ట్రానిక్ రికావర్డులు అందుబాటులో ఉంటాయని కానీ ఇతరులు తనిఖీ చేయడానికి అనుమతి ఉండదని వివరించాయి.

# కేంద్ర మంత్రి జైశంకర్‌కు ఎమినెన్స్ అవార్డు



**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** కేంద్ర విదేశాంగమంత్రి ఎస్ జైశధంకర్ చంద్రశేఖరేంద్ర సరస్వతి నేషనల్ ఎమినెన్స్ అవార్డును అందుకున్నారు. పబ్లిక్ లీడర్‌షిప్ విబాగంలో దక్షిణాది ఎడ్యుకేషన్ సొసైటీ ఆయనకు ఈ పురసానకరం ప్రధానం చేసింది. ప్రజానాయకత్వంలో జైశంకర్ చేసిన కృషికి ఈ అవార్డు ఇస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈనేపథ్యంలో జైశంకర్ మాట్లాడుతూ దేశంలోని పురాతన విద్యా సంఘాల్లో ఒకటైన ఎస్ఇఐఎస్ తనకు ఈ అవార్డు బహూకరించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతర్జాతీయ వేదికలకు మహా పెరియవర్ చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. పెరియవం ప్రపంచవేదికపై మనదేశం గొప్పదనాన్ని నిలబెట్టారని అన్నారు. 1966లో ఐక్యరాజ్య సమితిలో డా.ఎంఎస్ సుబ్బులక్ష్మి ఆలపించిన సార్వత్రిక సామరస్యగీతం మైత్రీమ్ భజతను ఆయనే రచించారని గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం భారత ప్రపంచ దేశాలతో సత్సంబంధాలను కొనసాగిస్తూ స్వతంత్ర శక్తిగా స్థిరపడుతోందని పేర్కొన్నారు. ప్రపంచదేశాల్లో శాంతిస్థాపనకు కృషి చేస్తోందని అన్నారు. ఇందులోభాగంగా శ్రీ అన్నను పునరుజ్జీవింపచేయడం యోగాను ప్రపంచదేశాల్లో ప్రాచుర్యంలోకి తీసుకురావడం వంటిచర్యలుచేపడుతున్నామన్నారు. మన ఆలోచనలు, సామర్థ్యాలపై విశ్వాసంతో ముందుకు వెళ్లినపుడే దేశం అభివృద్ధిచెందుతుందని ఆయన అన్నారు. పబ్లిక్ లీడర్‌షిప్, హూమన్ ఎండీవర్, సోషల్ లీడర్‌షిప్ సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాల్లో విశిష్టసేవలు అందించినవారికి సౌత్ ఇండియన్ ఎడ్యుకేషన్ సొసైటీ కంచి కామకోటి పీఠాధిపతి పూర్వపు శ్రీచంద్రశేఖరేంద్ర సరస్వతి పేరుమీద ప్రధానంచేస్తుంటుంది.

# పూరీ జగన్నాథుడి దర్శనానికి వినూత్న విధానం

### జనవరి 1 నుంచి అమలులోకి..



**భువనేశ్వర్, డిసెంబరు 22:** ప్రముఖ క్షేత్రమైన పూరీ జగన్నాథ ఆలయంలో భక్తులకు దర్శనం కోసం మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఒడిశా ప్రభుత్వం సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టబోతున్నది. ఈ కొత్త విధానాన్ని జనవరి ఒకటి నుంచి ప్రారభించనున్నట్లు న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ ఆదివారం తెలిపారు. ఆలయ నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కొత్త విధానానికి సంబంధించిన ఏర్పాటు ఈ నెల 27, 28 తేదీల్లోగా పూర్తవుతాయన్నారు. ఈ నెల 30, 31 తేదీల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించనున్నామన్నారు. జనవరి ఒకటి నుంచి కొత్త దర్శన విధానం పూర్తిస్థాయిలో అమలులోకి తీసుకువస్తామన్నారు. ఈ కొత్త విధానంలో ఆలయానికి వచ్చే మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. కొత్త విధానంలో భక్తులు ప్రస్తుతం ఉన్న ద్వారం (సత్పహచ) నుంచి జగన్నాథ ఆలయంలోకి ప్రవేశిస్తారు.
అయితే, బయటకు వెళ్లేందుకు రెండు వేర్వేరు దారులుంటాయి. జగన్నాథ ఆలయ ప్రధాన కార్యనిర్వహణాధికారి (ఎస్‌జెటిఎ) అరబింద పాడి ఆలయాన్ని సందర్శించి ఆలయంలో కొత్త విధానం అమలుకు సంబంధించిన పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల రద్దీ కారణంగా గర్భగుడిలో కొలువైన దేవతామూర్తులను దర్శించుకోవడానికి తరచుగా ఇబ్బందులు ఎదురవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. కొత్త విధానంలో నాట్య మండపంలో ఆరు వరుసల్లో ప్రత్యేకంగా బారికేడ్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ పనుల కోసం ఒడిశా బ్రిడ్జి అండ్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ లిమిటెడ్‌ను నియమించి యేడాది చివరికల్లా పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రత్నా భండార్ పునరుద్ధరణ పనులను మూడు నెలల్లో పూర్తి చేయాలని ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఎఎస్ఐ) లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు.

# కాంగో నదిలో పడవ మునక 100 మందికి పైగా గల్లంతు



**కిన్‌షాసా, డిసెంబరు 22:** కాంగోలోని బుసిరా నదిలో ఘోరప్రమాదం చోటుచేసుకుంది. పడవ బోల్తాపడి 38 మంది మృతిచెందారు. ఈ ఘటనలో 100 మందికిపైగా గల్లంతయినట్లు అధికారులు తెలిపారు. పరిమితికి మించి ప్రయాణీకులను తరలిస్తుండటంతోనే ఈప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఫెర్రీలో 400 మందికిపైగా ప్రయాణీకులున్నట్లు స్థానికులు వెల్లడించారు. వారంతా క్రిస్మస్ వేడుకలకోసం సొంతూళ్లకు వస్తుండగా ఈప్రమాదం చోటుచేసుకుంది. గల్లంతైనవారిలో ఇప్పటివరకూ 20 మందిని రక్షించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు చెపుతున్నారు. ఫెర్రీ సిబ్బంది సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లనే ప్రమాదం జరిగిందనిఅధికారవర్గాలు తెలిపాయి. నాలుగురోజులక్రితం కూడా ఒక నదిలో పడవ బోల్తాపడి 25 మంది మృతిచెందారు. ఈ క్రమంలోనే మరో ఘటన చోటుచేసుకుంది. సామర్థ్యానికి మించి ప్రయాణీకులను తరలించవద్దని అక్కడి అధికారులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీచేస్తున్నారు. అయినప్పటికీ కొందరు వాటిని పట్టించుకోవడంలేదు. దీనితో ప్రయాణీకులను తరలించే పడవలు తరచూ ప్రమాదాలకు లోనవుతున్నాయి.

# కొత్త యేడాదిలోనే చైనాలో పర్యటిస్తున్న దిస్సనాయకే



**న్యూఢిల్లీ డిసెంబరు 22:** భారత్‌లో పర్యటించిన శ్రీలంక కొత్త అధ్యక్షుడు అనురకుమార దిస్సనాయకే ఇపుడు తాజాగా తమకు పెట్టుబడులు, గ్రాంట్లు ఆశచూపిస్తున్న చైనాలోపర్యటనకు వెళుతున్నారు. జనవరిలో ఈపర్యటన ఉంటుందని తేలింది. విదేశీరుణ పునర్వ్యవస్థీకరణ కోసం ఆయన చైనాకు వెళ్లి చర్చలు జరపనున్నట్లు తెలుస్తోంది. 2022 ఆర్థిక సంక్షోభంలో కొలంబోలో విదేశీ నిధులు పూర్తిగా అడుగంటిపోయాయి. నిత్యావసరాలయిన ఆహారం, ఇంధనం, మందులు కూడా దిగుమతులు చేసుకోలేని పరిస్థితి నెలకొంది. క్రమేపీ ఆర్థిక వ్యవస్థ రికవరీ అవుతున్న తరుణంలోనే పాలకవర్గాలు మారి ఎన్నికలు జరిగి కొత్త అధ్యక్షుడు ఎన్నికయ్యారు. ఇపుడు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు దిస్సనాయకే అత్యధికప్రాధాన్యం ఇస్తున్నారు. అవినీతిపై పోరాటంచేస్తానని చెపుతున్న దిస్సనాయకే చైనాకు వచ్చేనెల మధ్యస్తంలో వెళతానని చెప్పారు. మొట్టమొదటి విదేశీ పర్యటనగా భారత్‌కు వచ్చిన దిస్సనాయకేకు ప్రధానిమోడీ ఆధ్వర్యంలో రెడ్‌కార్పట్ స్వాగతం లభించింది. మధ్యప్రాచర్యంతోపాటు తూర్పు ఆసియాను లింక్‌చేస్తూ హిందూ మహాసముద్రం మధ్యస్తంలో శ్రీలంక ఉంది. దీనితో శ్రీలంక సముద్రజలాలపై చైనా కన్నేసిన సంగతి తెలిసిందే. అందుకోసమే అంబన్‌తొట్టె ఓడరేవును 99 ఏళ్లకు లీజుకు తీసుకున్న చైనా సముద్రజలాల్లో తమ నిఘా నౌకలతో తిష్టవేసింది. భారత్ తీవ్ర అభ్యంతరం చెప్పడంతో అక్కడి నుంచి కదిలింది. అప్పటినుంచి శ్రీలంకలో అధికార మార్పిడికి ముందు చైనావైపు మొగ్గుచూపిన పాలకవర్గం భారత్ అందించినసాయంతోప్రజల్లో నిరసన ఎదురవుతుందని గ్రహించి మిన్నకుండిపోయింది. అయినప్పటికీ కూడా చైనా చూపిస్తున్న ప్రలోభాలకు ఆర్థిక పరిస్థితి దృష్ట్యా కాదనలేని పరిస్థితి నెలకొంది. తమ ఆర్థికవ్యవస్థ బలపడేందుకు అగ్రరాజ్యాలన్నింటితోనూ సత్సంబంధాలు కొనసాగించడం మా ముందున్న తక్షణ కర్తవ్యమని దిస్సనాయకే చెపుతున్నారు. ఈ క్రమంలోనే ఆయన చైనాకు వెళుతున్నట్లు తెలుస్తోంది. చైనా ఇచ్చిన రుణాన్ని పునర్వ్యవస్థీకరించుకోవడం ఇపుడు శ్రీలంక ముందున్న అత్యవసర విధి అని ఆయన అన్నారు.

# మరింతగా పడిపోయిన ఢిల్లీ వాయునాణ్యత

## దట్టమైన మంచుతో రాకపోకలకు తీవ్ర అంతరాయం



**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** ఢిల్లీలో వాయునాణ్యత మరింత పడిపోయింది. ఆదివారం ఉదయం నుంచి దట్టమైన మంచుకమ్ము కోవడంతో వాహనాల రాకపోకలకు కూడా తీవ్ర అంతరాయం కలిగింది. కనిష్ట ఉష్ణోగ్రతలు 7.3 డిగ్రీల సెల్సియస్‌గా ఉంది. ఈ సీజన్ సగటు కంటే రెండు పాయింట్లు తక్కువగానే ఉంది. ఇక వాయు నాణ్యత సూచీ 370నుంచి 393కి చేరింది. అత్యంత అధ్వాన్నంగా ఉందన్న కేటగిరీలో చేర్చారు. ఇక తేమ శాతం కూడా 97శాతంగా ఉంది. ఉదయం 8.30 గంటలకు కూడా మంచు వీడని నగరంగా మారింది. గరిష్ట ఉష్ణోగ్రత కేవలం 24 డిగ్రీలవరకూ మాత్రమే వచ్చింది. గ్రాప్ నాలుగోదశ కార్యాచరణ ప్రస్తుతం అమలవుతోంది. నాలుగోదశ గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) కార్యాచరణను వెంటనే అమలుచేసినప్పటికీ పరిస్థితుల్లో మార్పురాకపోవడం ప్రకృతిలో ఏర్పడుతున్న మార్పులేనని వాతావరణనిపుణులు పేర్కొంటున్నారు. శీతాకాలాల్లో గ్రాప్ కేటగిరీలో నాలుగుదశల్లో ఉంటాయి. కొటో దశలో ఎక్యూపై 201-300 గాను, రెండోదశలో 301నుంచి 400 గాను, మూడోదశలో 401-450గాను, తీవ్రస్థాయిలో ఉన్నపుడు 450 ఆపైబడిన స్థాయిల్లోను ఉంటాయని తేలింది. కాగా దట్టమైన మంచుప్రభావంతో మహానగరంలో రాకపోకలకు కూడా తీవ్ర అంతరాయం కలిగింది. మంచుతోపాటు పొగను కూడా కమ్ముకుంటున్నాయని అధికారులు చెపుతున్నారు. ఈ ప్రభావం వల్ల వాహనాల రాకపోకలకు సమస్యలు తలెత్తుతున్నాయి. 15ఏళ్లకుపైబడిన వాహనాలను ఇప్పటికే అనుమతించడంలేదు. సరిబేసి ప్రవేశపెడదామన్నా అసలురాకపోకలకే తీవ్ర అంతరాయం కలుగుతున్నట్లు యంత్రాంగం భావిస్తోంది.


# మొహాలిలో కూలిన మూడంతస్తుల భవనం యువతి మృతి, మరికొందరికి గాయాలు



**చండీగఢ్, డిసెంబరు 22:** పంజాబ్‌లోని మొహాలిలో మూడంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనలో సహాయక చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈఘటనలో 20 ఏళ్ల యువతి మరణించింది. ఆమెను హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన దృష్టివర్మగా గుర్తించారు. మొహాలి జిల్లాలో ఒక భవనంలో బేస్‌మెంట్‌కోసం తవ్వకాలు జరుగుతుండగా పక్కనే ఉన్న మూడంతస్తులభవనం శనివారం సాయంత్రం కుప్పకూలింది. దీనితో రంగంలోకి దిగిన ఆర్మీ, ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో నిమగ్నం అయ్యాయి. ఇప్పటివరకూ ఓ యువతి మృతదేహాన్ని వెలికి తీసామని భవనం శిథిలాల కింద పదిమంది వరకూ చిక్కుకుని ఉంటారని అధికారులు తెలిపారు. ఇప్పటికే పలువురిని రక్షించామని అత్యవసర చికిత్సనిమితం వారిని దవాఖానకు తరలించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం సహాయకచర్యలు ఇంకా కొనసాగుతున్నాయన్నారు. కూలిపోయిన బిల్డింగ్‌జిమ్ కూడా నడుస్తున్నట్లు చెప్పారు. కాగా ఈ ఘటనపై బిఎన్‌ఎస్ 105 సెక్షన్ కింద భవన యజమానులు పర్వీందర్‌సింగ్, గగన్‌దీప్‌సింగ్‌లపై పోలీసులు కేసులు నమోదుచేసారు. భవనం కూలిపోవడంపై పంజాబ్‌ముఖ్యమంత్రి భగవంత్ మాన్ విచారం వ్యక్తంచేసారు. బాధితులకు మెరుగైన వైద్యసాయం అందించాలని అధికారులను ఆదేశించారు.

# తుర్కియేలో ఆస్పత్రి భవనాన్ని ఢీకొన్న హెలికాప్టర్

## ఇద్దరు పైలట్లు సహా నలుగురు దుర్మరణం



**అంకారా, డిసెంబరు 22:** తుర్కియేలో విషాదం చోటుచేసుకుంది. వైద్యులతో బయలుదేరిన ఓ అంబులెన్స్ హెలికాప్టర్ ప్రమాదానికి గురయ్యింది. ఆస్పత్రి భవనాన్ని ఢీకొట్టి కుప్పకూలింది ఈ ప్రమాద ఘటనలో ఇద్దరు పైలట్లు సహా మొత్తం నలుగురు మృతి చెందారు. తుర్కియేలోని అంతల్యా ప్రావిన్సులో ఉన్న ఓ రోగిని ఆస్పత్రికి తీసుకువచ్చేందుకు ముగ్లా ట్రైనింగళ్ అండ్ రీసెర్చ్ హాస్పిటల్ వైద్య బృందం హెలికాప్టర్‌లో బయలుదేరింది. ఇద్దరు పైలట్లు, ఓ వైద్యుడు, మరో వైద్య సహాయకుడు అందులో ఉన్నారు. హెలికాప్టర్ టేకాఫ్ అవుతున్న క్రమంలో ఆస్పత్రి నాలుగో అంతస్తును ఢీకొట్టి నేలకూలింది. దాంతో అందులో ఉన్న నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. దట్టమైన పొగమంచు కారణంగానే ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తు తేలినట్లు సమాచారం. ఆస్పత్రి భవనం బయట హెలికాప్టర్ శకలాలు చెల్లాచెదురుగా పడిపోయాయి.

# వైరల్ అయిన రాజ్-ఉద్ధవ్‌థాకరేల భేటీ



**ముంబయి, డిసెంబరు 22:** రాజకీయ శతృత్వం ఉన్న సోదరులైన రాజ్ థాకరే ఉద్ధవ్ థాకరేలు ఒక వేడుకలో కలుసుకున్నారు. వేడుకలో ఆప్యాయంగా ఇద్దరూ పలకరించుకుని కాసేపు మాట్లాడుకున్నారు. మహారాష్ట్ర నవనిర్మాణ్‌సేన అధ్యక్షుడు రాజ్‌థాకరే సోదరి కుమారుడి వివాహం ముంబైలోని దాదర్‌లో జరిగింది. రాజ్ థాకరేతోపాటు శివసేన అధ్యక్షుడు ఉద్ధవ్‌థాకరే తమ కుటుంబాలతోకలిసి ఈపెళ్లికి హాజరయానయరు. వారిదనదరూ కలిసి వరుడైన మేనల్లుడు వధువుపై అక్షింతలు చల్లి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రాజ్, ఉద్ధవ్‌థాకరేలు పరస్పరం మాట్లాడుకున్నారు. ఈ విడియోక్లిప్ సోషల్‌మీడి యాలో వైరల్ అయింది. ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రాజ్ థాకరే ఉద్ధవ్‌థాకరే నేతృత్వంలోని పార్టీల నేతల మా టలు దాడికి పాల్పడ్డారు. అయితే ఆ ఎన్నికల్లో సత్తాచాటలేకపోయారు. ఎంఎన్ఎస్ ఒక్కసీటు కూడా గెలవలేకపోయింది. ముంబయిలోని మాహిమ్ స్థానంనుంచి పోటీచేసిన రాజ్‌థాక్రే కుమారుడు అమిత్‌థాకరే కూడా ఓడిపోయారు. ఇక శివసేన యూబిటి కూడా కేవలం 20 సీట్లు మాత్రమే గెలిచింది. అయితే ఉద్ధవ్‌థాకరే కు మారుడు మాజీ మంత్రి ఆదిత్యథాక్రే తిరిగి వర్లీ సీటునుంచి పోటీచేసి విజయం సాధించారు. శివ సేనకు చెందిన మురళీ దేవరాపై గట్టిపోరులో తన స్థానం నిలబెట్టుకున్నారు.

# బ్రెజిల్‌లో రోడ్డుప్రమాదం: 38 మంది మృతి



**బెసీలియా, డిసెంబరు 22:** బ్రెజిల్ దేశంలో ఘోర రోడ్డుప్రమాదఘటన చోటుచేసుకుంది. హైవేపై బస్సును ట్రక్కు ఢీకొన్న ఘటనలో సుమారు 38 మంది మృతిచెందగా మరికొందరు గాయపడ్డారు. గాయపడిన వారిని స్థానిక ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. బ్రెజిల్‌లోని మినాస్‌గైరస్ నగరంలో ఘోరరోడ్డు ప్రమాద ఘటన చోటుచేసుకుంది. హైవేపై ట్రక్కును బస్సు ఢీకొన్న ఘటనలో 38 మంది మృతి చెందారు. బస్సు ప్రయాణంలో ఉండగా టైర్ ఊడి పోవడంతో ఈప్రమాదం జరిగినట్లు బ్రెజిల్ దేశ మీడియా తెలిపింది. అయితే టైర్ ఊడి పోవడంతో డ్రైవర్ బస్సును కంట్రోల్ చేసే సమ యంలో వేగంగా ట్రక్కుఢీకొన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో మరో 13మందిగాయపడటంతో వారినిఆసుపత్రికితరలించి చికిత్సఅందిస్తున్నారు.

# గాజాపై ఆగని ఇజ్రాయెల్ దాడులు, 20 మంది మృతి



**డీర్‌ఆల్ బాలాహ్, డిసెంబరు 22:** ఇజ్రాయెల్ గాజాస్ట్రిప్‌పై జరిపిన దాడుల్లో కనీసం 20 మంది చనిపోయారు. వారిలో ఐదుగురు చిన్నారులు కూడా ఉన్నట్లు పాలస్తీనా వైద్య అధికారులు తెలిపారు. ఆదివారం ఇజ్రాయెల్ ఆకస్మికంగా దాడులు చేసిందని ఆరోపించారు. అయితే కార్డినల్ పీర్‌బాటిస్టా పిజ్జాబల్లాను మాత్రం అనుమతించారు. ప్రీక్రిస్మస్ వేడుకలు జరుపుకునేందుకు వీరికి అనుమతిచ్చినట్లు ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు. గాజా సిటీలో స్కూలు భవనంపై జరిపిన దాడుల్లో కనీసం ఎనిమిది మంది చనిపోయారు. హమాస్ నడుపుతున్న ప్రభుత్వంపై ఇజ్రాయెల్ తన దాడులను మరింత ముమ్మరం చేసింది. హమాస్ మిలిటెంట్లు అక్కడ తలదాచుకున్నారన్న స్పష్టమైన సమాచారంతో దాడులు చేసామని ఇజ్రాయెల్ సైనిక అధికారులు ప్రకటించారు. డీర్ ఆల్ బలాహ్ నగరంలో ముందురోజు జరిగిన ఈ దాడిలో కనీసం ఎనిమిది మంది చనిపోయారని, వారిలో ముగ్గురు మహిళలు, ఇద్దరు చిన్నారులున్నట్లు తెలిపారు. అల్‌అక్సా మార్టిర్స్ ఆసుపత్రి వివరాల ప్రకారం ఖాన్‌యూనిస్ నగరంలో కూడా భార్య భర్తలు ఇరువురు చనిపోయారని తెలిపింది. గడచిన 14 నెలలుగా ఇజ్రాయెల్ గాజాపై నిరంతర దాడులకు పాల్పడుతున్నది. మిలిటెంట్లు పౌరుల మధ్య జీవిస్తున్నారని అందువల్లనే వారిని గుర్తించి దాడులు చేస్తున్నట్లు తెలిపారు.


# పరీక్షల వాయిదా కోసం స్కూళ్లకు బాంబు బెదిరింపులు



**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** దేశ రాజధాని ఢిల్లీ నగరంలో వరుస బాంబు బెదిరింపులు తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్నాయి. ఈ బెదిరింపులకు సంబంధించి పోలీసులు చేపట్టిన విస్తృత దర్యాప్తుల్లో ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. రెండు బాంబు బెదిరింపులు విద్యార్థులు చేసినట్లుగా గుర్తించారు. పరీక్షల వాయిదా కోసమే తాము ఈ పని చేసినట్లు విద్యార్థులు విచారణలో తెలిపారు. అధికారులు తెలిపిన వివరాలప్రకారం ఇటీవల రోహిణిలోని రెండు పాఠశాలలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. అదే పాఠశాలకు చెందిన విద్యార్థులు వేరువేరుగా బెదిరింపు ఈమెయిల్‌లు పంపించారు. విద్యార్థులు ఇద్దరూ పరీక్షకు సిద్ధం కానందున దాన్ని వాయిదావేయించేందుకే ఈపని చేసామని విచారణలో తెలిపారు. మరో పాఠశాలకు వచ్చిన బెదిరింపు సైతం ఇలాంటిదే. స్కూలుకువెళ్లడం ఇష్టంలేక ఒక విద్యార్థి ఇలా చేసినట్లు తెలుస్తోంది. అధికారులు విద్యార్థులతోసహా వారి తల్లితండ్రులకుకౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఈ ఏడాదిప్రారంభంనుంచి ఢిల్లీఇతరపరిసరాల్లోని స్కూళ్లకు పలుమార్లు బాంబు బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే.

డిసెంబరు 9న 40కి పైగా స్కూళ్లకు ఈ తరహా బెదిరింపులు వచ్చా యి. పాఠశాల ఆవరణల్లో పేలుడు పదార్థాలను అమర్చామని వాటిని పేల్చకుండా ఉండాలంటే 30వేల డాలర్లు ఇవ్వాలని ఆగంతకులు బెదిరించారు. అయితే అది నకిలీదని ఆ తర్వాత ప్రాథమిక దర్యాప్తులో తేలింది.

# ఉగాండాలో వింత వ్యాధి.. డింగా డింగా!



**కంపాలా, డిసెంబరు 22:** ఆఫ్రికాదేశం ఉగాండాలో వింత వ్యాధి ప్రజలను వణికించేస్తోంది. ఈ వ్యాధిపేరు డింగా డింగా ఫీవర్ ఈ వ్యాధిపేరు ఎ ంత వెరైటీగా ఉందో లక్షణాలు కూడా అంతే వింతగా ఉన్నాయి. కట్టడిచేయలేని వణుకు ఉంటుంది. దాంతో వారు డ్యాన్స్ చేస్తున్నట్లుగా కనిపిస్తారు. స్థానిక భాషలో డింగా డింగా అంటే కదులుతూ నృత్యం చేయడం అనిఅర్థం అని చెపుతున్నారు. దేశంలోని బుండిబుగ్యో జిల్లాలో ఈ వ్యాధి వేగంగా విస్తరిస్తోంది. ప్రధానంగా మహిళలు బాలికల్లోనే ఎక్కువగా వ్యాప్తి చెందడం స్థానికులను అధికారులను టెన్షన్ పెడుతోంది. స్థానిక నివేదికల ప్రకారం ఇప్పటివరకూ 400 మందికిపైగా ఈ వ్యాధి బారినపడ్డారు. అయితే వ్యాధికారణంగా ఇప్పటివరకూ ఎటువంటి మరణాలు సంభవించలేదు. వేగంగా వ్యాప్తిచెందుతున్నదని ఆరోగ్యశాఖ అధికారులు చెపుతున్నారు. ఇదే సమయంలో వ్యాధి రావడానికి గల కారణాలను తెలుసుకుంటున్నట్లు తెలిపారు. నడవడానికి కూడా ఇబ్బందిపడుతూ నిరంతరం వణికిపోతుండటం ఈ వ్యాధి లక్షణం. దూరంనుంచి చూస్తే డ్యాన్స్‌చేస్తున్నట్లు ఉంటుంది. వణికిపోతున్న చేతులు కాళ్ల కారణంగా డ్యాన్స్ మాదిరిగా కనపడటం విశేషం. ఇక 2023 ప్రారంబంలో మొదటిసారిగా ఈ వ్యాధిని గుర్తించారని ఆరోగ్యశాఖ అధికారులు చెపుతున్నారు. డింగాడింగాపై పరిశోధనలు కొనసాగుతున్నాయి. నమూనాలను ఉగాండా ఆరోగ్య మంత్రిత్వశాఖ సేకరించి పరీక్షలకు పంపించామని తెలిపింది. ఈ వ్యాధి వ్యాప్తిని 1518లో ఫ్రాన్స్‌లోని స్ట్రాస్ బర్గ్‌లో డ్యాన్సింగ్ ప్లేగు వ్యాధితో పోలుస్తున్నారు. అప్పుడు ఫ్రాన్స్‌లో ఈ వ్యాధి ప్రభలిన సమయంలోకూడా బాధితులు అనియంత్రితంగా రోజుల తరబడి ఉన్నారని తెలిపారు. అలాగే ఇది మరణాలకు కూడా దారితీసినట్లు చెప్పారు. ఈవ్యాధినుంచి కోలుకున్న 18 ఏళ్ల బాధితురాలు మాట్లాడుతూ చాలా బలహీనంగా ఉన్నానని, నడవడానికి కూడా పట్టుతప్పుతోందని కాళ్లచేతులు వణికిపోతున్నాయని చాలా ఇబ్బందికరంగా ఉందని అన్నారు.

వారం రోజులకుపైగా వ్యాధికారణం గానే ఆసుపత్రిలోనే ఉన్నానన్నారు. ప్రస్తుం బాగానే ఉన్నానని చెప్పారు. జ్వరం, తలనొప్పి, దగ్గు,ముక్కు కారడం, శరీరనొప్పులు, నిరంతరం వణుకు ఈ వ్యాధి లక్షణాలని తేల్చారు.

# అక్రమ కట్టడాలపై మంత్రి మండిపల్లి కొరడా



**రాయచోటి డిసెంబరు 22 ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా రాయచోటిలో అక్రమ కట్టడాలపై రాష్ట్ర క్రీడా యువజన రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కొరడా ఝులిపిస్తున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయంలో అక్రమ కట్టడాలకు చోటు బాగా ఉండేదని ప్రస్తుతం టిడిపి పాలనలో అలాంటివేమీ కొనసాగవని ఇప్పటికే పలుమార్లు మంత్రి హెచ్చరికలు కూడా జారీ చేయడం జరిగింది. అంతేకాకుండా గత కొన్ని రోజుల క్రితం జరిగిన మున్సిపల్ సమావేశంలో కూడా కొందరు అక్రమ కట్టడాలపై మంత్రి దృష్టికి తేవడంతో మంత్రి సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేశారు. ఏది ఏమైనా రాయచోటిలో మంత్రి ఇలాకాలో అక్రమ కట్టడాలు వాటారదరు ఆయాయని నియోజక వర్గ ప్రజలు చెప్పడంలో ఎలాంటి సందిగ్ధం లేదని చెప్పవచ్చు.

## భూ సమస్య పరిష్కారం కాలేదని టవర్ ఎక్కిన రైతు

### హామీ ఇచ్చి కిందికి దింపిన పోలీసులు



**రాయచోటి, డిసెంబరు 22 ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా రాయచోటి పరిధిలోని ఎగువ అబ్బవరం గ్రామం కొత్త కురవపల్లి కు చెందిన గోవిందు రామమోహన్ అనే రైతు ఆదివారం సాయంత్రం సెల్ టవర్ ఎక్కి కలకలం సృష్టించాడు. ఈ విషయం తెలుసుకున్న చుట్టుపక్కల ఉన్న జనం, పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. అటు ప్రజలు ఇటు పోలీసులు ఎవరు ఎన్ని విధాలుగా చెప్పినా రామమోహన్ టవర్ దిగలేదు. తనకు ఎన్నో ఏళ్లుగా భూ సమస్య ఉందని, తన భూమి తనకు చెందకుండా గొనిపల్లి ఆంజనేయులు అనే వ్యక్తి అడ్డుపడుతున్నారని, పలుమార్లు దాడి చేసి తనను కొట్టించారని బాధితుడు టవర్ పైనుంచి కేకలు పెడుతూ చెప్పాడు. అర్బన్ సిఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు కల్పించుకొని భూ సమస్య పరిష్కారానికి కాకుంటే మేము సహకరించి పరిష్కారం అయ్యేలా చూస్తామని బాధితుడిని కింది నుంచి తెలిపారు. మా మాట విని క్రిందికి దిగి వస్తే మేము దగ్గర ఉండి మీ సమస్య పరిష్కరిస్తామని పోలీసులు రామమోహన్‌కు హామీ ఇచ్చారు. మీపై నమ్మకంతో దిగుతున్నానంటూ పరిష్కారం కాకుంటే ఆత్మహత్య చేసుకుంటా అని చెప్పి టవర్ నుంచి బాధితుడు రామ్మోహన్ కిందికి దిగి వచ్చాడు. వెంటనే పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లారు.

## చలనచిత్రాల్లో స్మగ్లింగ్‌ను గౌరవంగా చూపిస్తున్నారు

### సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



**విజయవాడ,డిసెంబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** స్మగ్లర్స్ వ్యవస్థను, ముఖ్యంగా ఎర్రచందనం స్మగ్లింగ్ లాంటి క్రూరమయిన దొంగ వ్యాపారాన్ని గౌరవంగా చూపిస్తున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కంకణాల నారాయణ ఆరోపించారు. హింసాయుత నేర ప్రవృత్తిని తగ్గేదే లేదు అని డైలాగులు కొడుతూ ప్రోత్సహించి, హీరో వర్షిప్ ను యువకులలో కల్పించేవిధంగా పుష్ప సినిమా ను తీశారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ సందర్భంగా విజయవాడ ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆ బడుద్దాయి సినిమాకు రాయితీలు ప్రకటించి ప్రజలపై భారం మోపడానికి నిర్ణయించిన తెలంగాణ ప్రభుత్వం అసలు మొదటి ముద్దాయి అని అన్నారు. ఏదైనా సందేశాత్మక చిత్రానికి రాయితీలివ్వవచ్చునని ఎందుకంటే ఈ అమాయక ప్రజలు అలాంటి సినిమాలను ఆదరించవచ్చని అన్నారు. సినిమాకు పెట్టుబడి ఎక్కువయిందని కోట్లకు పడగ లెత్తే పెత్తందారులు, పెట్టుబడిదారులు మోకాలు ఆలంకిస్తారా.. పుష్ప సినిమాను సభ్యతతో కూడిన కుటుంబాలు కలసి థియేటర్లో కూర్చొని చూడగలమా లేస్తే ఒకసారి , కూరుమంటి ఒకసారి అనే వ్యంగ్య సంభాషణలు ఏ కళకు నిదర్శనమని నారాయణ ప్రశ్నించారు. ప్రముఖ సినిమా ఆర్టిస్ట్ నటులు 'అల్లు' తరం వారు ఇటువంటి సినిమాలను తీసి ప్రోత్సహించడమా.. అని నిలదీశారు. బాధితకుటుంబానికి పుష్ప యాజమాన్యం యిచ్చే ముద నష్టపు ఆర్థికసాయాన్ని తిరస్కరించాలని సూచించారు. ప్రభుత్వం, సభ్యసమాజం ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నానని, త్వరలో మావంతు సహాయం ప్రకటిస్తామని నారాయణ స్పష్టం చేశారు.

## సనాతన ధర్మానికి అర్థం తెలియని రాహుల్

### బిజెపి అధికార ప్రతినిధి సాధినేని యామిని శర్మ



**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యాంగమన్నా,సనాతనధర్మమన్నా అర్థం తెలియని స్థితిలో లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ ఉన్నారని బీజేపీ అధికార ప్రతినిధి సాధినేని యామిని శర్మ అన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ఎప్పుడూ చూడనటువంటి దారుణాలను పార్లమెంట్‌లో చూశామన్నారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వీడియో పేరుతో బీజేపీని బూచిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని యామిని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమిత్ షా మాటలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారంటూ నిప్పులు చెరిగారు. సనాతన ధర్మం అంటే రాహుల్ గాంధీకి అర్థం తెలుసా?, రాజ్యాంగ వ్యతిరేకులుగా గాంధీ కుటుంబం తయారైందని యామిని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ అంబేడ్కర్, పేదల పథకాలకు గాంధీ కుటుంబం వ్యతిరేకమంటూ ఆమె మండిపడ్డారు. దేశ విద్రోహశక్తులుగా రాహుల్, ప్రియాంక గాంధీ తయారయ్యారని యామిని ధ్వజమెత్తారు.

## ఐటీ శాఖలో పలువురికి ఇన్‌చార్జ్ బాధ్యతలు

**విజయవాడ డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** సమాచార సాంకేతికశాఖ(ఐటి)లోని పలువురు అధికారులకు వివిధ ఇన్‌చార్జ్ బాధ్యతలను కేటాయిస్తూ ఆశాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏపీ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు సీఈవో సాయికాంత్‌వర్మను ఏపీ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ ఏజెన్సీ ఇన్‌చార్జ్ సీఈవోగా నియమించారు. ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ అధికారి జి.గణేష్‌కు మార్‌కు ఏపీ ఐటీ అకాడమీ సీఈవో బాధ్యతలు అప్పగించారు. ఆర్టీజీఎస్ సీఈవో దినేష్‌కుమార్ ను ఇ-ప్రగతి అథారిటీ సీఈవోగా, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి బి.సుందర్‌ను తిరుపతిలోని ఐఐడీటీ డీజీగా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఏపీ టీఎస్ ఎండీ ఎం.రమణారెడ్డి శాప్‌నెట్ సీఈవో ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ సీఈవో పోస్టులు కేటాయించారు.

ఆయా అధికారులకు అప్పగించిన ఇన్‌చార్జ్ బాధ్యతలు వెంటనే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఏడుగురు డిఎంహెచ్‌ఓల బదలీ

**విజయవాడ, డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుగురు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను బదిలీ చేస్తూ శనివారం ఉత్తర్వులు విడుదలయ్యాయి. వారిలో ఐదుగురికి ఉత్తరాంధ్రలోనే పోస్టింగులు ఇచ్చారు.

వైకాపా ప్రభుత్వ హయాం నుంచి తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా వ్యవహరిస్తూ వివాదాస్పద వ్యక్తిగా విమర్శలు ఎదుర్కొన్న డాక్టర్ యు.శ్రీహరిని విశాఖ కేజీహెచ్‌లో సీఎస్ఆర్ఎంఓగా నియమించారు. చిత్తూరు, నెల్లూరు డీఎంహెచ్‌ఓలు ప్రభావతీదేవి, పెంచలయ్యలను అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, రంపచోడవరానికి అదనపు డీఎంహెచ్‌ఓలుగా బదిలీ చేశారు. ఏలూరు డీఎం హెచ్‌ఓ శర్మిష్ఠను కృష్ణా జిల్లా డీఎంహెచ్‌ఓగా, ఇక్కడ పనిచేసే గీతాబాయిని విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రధాన వైద్య అధికా రిగా, విజయనగం డీఎంహెచ్‌ఓ భాస్కరరావును అదే హోదాలో మన్యం జిల్లాకు బదిలీ చేశారు. శ్రీకాకుళం జిల్లా అధికారి మీనాక్షిని విశాఖకు బదిలీ చేస్తూ వైద్య ఆరోగ్య శాఖ ఉత్తర్వులిచ్చింది. డిప్యూటీ సివిల్ సర్జన్లు పది మందికీ సివిల్ సర్జన్లుగా పదోన్నతి కల్పిస్తూ శ్రీకాకుళం శ్రీసత్యసాయి విజయనగరం, నెల్లూరు, చిత్తూరు, ఏలూరు, తిరుపతి, కర్నూలు, అనకాపల్లి ప్రకాశం జిల్లాల డీఎంహెచ్‌ఓలుగా నియమించారు.

## బీఎండబ్ల్యూ కారును అటవీ శాఖకు అప్పగించిన సీఎస్

**విజయవాడ డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎర్రచందనం స్మగ్లర్ల నుంచి స్వాధీనం చేసుకున్న రెండు ఖరీదైన బీఎండబ్ల్యూ కార్లలో ఒకదాన్ని వినియోగించుకున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్. ఇటీవల అటవీ శాఖాధికారులకు తిరిగి ఇచ్చేశారు. అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు పరిధిలో నమోదైన కేసులో ఓ ఎర్రచందనం స్మగ్లర్ నుంచి స్వాధీనం చేసు కున్న బీఎండబ్ల్యూకారునుఅటవీ శాఖ ముఖ్య కార్యదర్శి పోస్టులో ఉన్న వారి వినియోగం కోసం 2017 నవంబరులో ఆశాఖ కేటాయించింది. అప్పట్లో ఆ పోస్టులో అనంతరాము ఉన్నారు. ఆ తర్వాత ఆ స్థానంలోకి వచ్చిన నీరబ్‌కుమార్ ప్రసాద్‌కు ఆ కారును అప్పగించారు. ప్రస్తుతం సీఎస్‌గా ఉన్న ఆయన ఇటీవల ఆ కారును అటవీ శాఖకు తిరిగి ఇచ్చేశారు.

2015 ఫిబ్రవరిలో అప్పటి అటవీ శాఖ మంత్రిఅదనపు ప్రైవేటు కార్యదర్శికి కేటాయించిన బీఎండబ్ల్యూకారుతో పాటు ఇన్నోవా వాహనాలు ఎక్కడున్నాయో ఇంకా తేలలేదు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### చీరాల-1 టౌన్, కారంచేడు పోలీసు స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన సౌత్ కోస్టల్ రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి



**చీరాల, డిసెంబరు 22, ప్రభాతవార్త:** కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయడం వలన నేరాలను నియంత్రించవచ్చని సౌత్ కోస్టల్ రేంజ్ డీఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాటి తెలిపారు. ఆదివారం జిల్లాలోని చీరాల-1 టౌన్, కారంచేడు పోలీసు స్టేషన్‌లను ఐజీ ఆకస్మిక తనిఖీ చేసి శాంతి భద్రతల పరిస్థితులు, ట్రాఫిక్‌సమస్యల గురించి, ఎక్కువగా చోటుచేసుకునే నేరాల గురించి స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. నేరం నియంత్రణలో పోలీసు అధికారులు తీసుకోవాల్సిన చర్యల గురించి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సౌత్ కోస్టల్ రేంజ్ ఐజీ మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా బాపట్ల జిల్లాలోని చీరాల -1టౌన్, కారంచేడు పోలీసు స్టేషన్లను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించడానికి, శాంతి భద్రతపరిరక్షణ, పెండింగ్ కేసులు త్వరితగతిన చేధించడం గురించి, ప్రజలు సైబర్ నేరాల భారిన పడకుండా అప్రమత్తం చేయు విధానం గురించి పోలీసు అధికారులతో చర్చించి అనేక సూచనలు చేయడం జరిగిందన్నారు. ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న డిజిటల్ అరెస్టుల విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. వాట్సప్ ద్వారా కాల్స్ చేసి కస్టమ్స్, సీఐడీ, విజిలెన్స్ ఇతర ప్రభుత్వ శాఖల అధికారులమని బెదిరింపులు వచ్చినప్పుడు మనోధైర్యం కోల్పోకుండా స్థానిక పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఒక వేళ ఏదైనా సైబర్ మోసం వలన డబ్బులు కోల్పోతే వెంటనే 1930 నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలపాలన్నారు. పోలీసు అధికారులు సైబర్ నేరాల గురించి ప్రజల్లో మరింత చైతన్యం కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుషార్ దూడి మాట్లాడుతూ నేర నియంత్రణ కొరకు కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయడం వలన మెరుగైన సేవలను ప్రజలకు అందించవచ్చని, దీనిని దృష్టిలో పెట్టుకుని ఐసీ చీరాల వన్ టౌన్ పోలీసు స్టేషన్, రామాపురం బీచ్ ప్రాంతాలలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ ఏర్పాటుకు సాధ్యసాధ్యాలను పరిశీలించడం జరిగిందన్నారు. త్వరలోనే చీరాల పట్టణ, రూరల్, సముద్ర తీర ప్రాంతాలలో విస్తృతంగా సీసీ కెమెరాలను, మైకులను ఏర్పాటు చేసి వాటన్నింటిని కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేసి పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. తద్వారా అనుమానస్పద పరిస్థితులు ఉంటే మైక్ ద్వారా స్థానిక విధుల్లో ఉన్న సిబ్బందిని(లేక) ప్రజలను అప్రమత్తం చేయడానికి అవకాశం ఉంటుందని ఈ విషయం గురించి ఐజీ చర్చించినట్లు త్వరలోనే దీని కార్యచరణకు ముందడుగులు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజీతో పాటుగా బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ దూడి, చీరాల డీఎస్పీ మొయిన్, స్థానిక సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలి: రాజిందర్ చౌదరి



యువజన బృందానికి కొండపల్లి బొమ్మలు,యోగ్యత పత్రాలు అందిస్తున్న ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పిఐబి) సహాయ సంచాలకులు రాజిందర్ చౌదరి

**విజయవాడ: డిసెంబరు 22,ప్రభాతవార్త ప్రతినిధి:** కాలానుగుణ మార్పులు,అభివృద్ధి స్వయం వీక్షణం భవిష్యత్ ప్రపంచ దార్శినీకతకు ప్రయోజనకరంగా ఉంటాయని విజయవాడ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో(పిఐబి) సహాయ సంచాలకులు రాజిందర్ చౌదరి అన్నారు.ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలి, స్వయం వీక్షణతో సంగ్రహించే అంశాలు మరపుకు అవకాశం ఇవ్వవు. చారిత్రకు ఆనవాళ్ళుగా నిలుస్తాయన్నారు. 2024 మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సెక్టా ర్‌లో ఉద్యోగాల కల్పనతో పాటు ఎంటర్‌ప్రెన్యూ ర్‌షిప్ సామర్థ్యాలకు గొప్ప అవకాశం ఉందని ఉత్తరప్రదేశ్‌కు చెందిన యువ సంగం ప్రతినిధులతో బేటీ అయిన చౌదరి పలు అంశాలపై వారితో సంభాషించారు.ఆయా విషయాలకు సంబంధించి విశ్లేషణాత్మక విషయాలు ప్రస్తావించారు. ప్రభుత్వం వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్2025 (వేవ్స్ 2025)ని నిర్వహిస్తోందని, ఇది క్రియేటివ్ మైండ్‌ల(సృజనాత్మక మేధావుల)కు కొత్త సత్యాన్వేషణకు అవకాశం కల్పింపిస్తుందన్నారు. విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లో ఏక్ భారత్ శ్రేష్ట్ భారత్ (ఇబిఎస్‌బి) కార్యక్రమంలో భారత ప్రభుత్వం చొరవతో దేశంలోని వివిధ రాష్ట్రాలకు యువతకు ఎక్స్‌పోజర్ టూర్‌లో భాగంగా యువ సంగమ్ లో యువజన సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. విద్యార్థులు.నిపుణులతో కూడిన యువకులు ఉత్తరప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలకు చెందినవారు, EBSB కోసం ఆంధ్ర ప్రదేశ్‌తో జతకట్టే రాష్ట్రంగా ఉన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 5 నుండి 9 వరకు న్యూఢిల్లీలో జరగనున్న WAVES-2025లో యువ సంగంలో అతను ప్రదర్శన ఇచ్చాడు. వినోద రంగంలో 2.60 ట్రిలియన్ డాలర్లు విలువైన మార్కెట్‌లో ఉద్యోగ మరియు వ్యవస్థాపక అవకాశాలను అందిపుచ్చుకునే దిశగా వేవ్స్ ఒక అడుగు అని చౌదరి అన్నారు. ఎక్‌భారత్ శ్రేష్ట విజయవాడకు చెందిన రిజిస్ట్రార్ డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ డాక్టర్ అయోన్ కె తరఫ్దర్ మాట్లాడుతూ యువ సంగం అనుభవంతో విభిన్న సంస్కృతులపై అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. యువ సంగం కార్యక్రమంలో డీన్ (విద్యార్థి వ్యవహారాలు) ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకట కృష్ణ కుమార్ సాధు, విజయవాడ రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ లీ భాను చిత్ర మరియు సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ చంద్ర కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువతకు కొండపల్లికి చెందిన చెక్క హస్తకళలు మరియు సర్టిఫికేట్ అందజేస్తారు.

## పారదర్శక పత్తి కొనుగోళ్లకు సీసీ కెమెరాలు తప్పనిసరి

**విజయవాడ డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** పత్తి కొనుగోలు చేసే మార్కెట్ కమిటీ కేంద్రాలు జిన్నింగ్ మిల్లులు/సీసీఐ కొనుగోలు కేంద్రాలు వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం వల్ల మోసాలను అవినీతిని అరికట్టవచ్చని హైకోర్టు పేర్కొంది. పారదర్శక పత్తి కొనుగోళ్లకు సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరని తేల్చిచెప్పింది. తద్వారా రైతులు ఉత్పత్తి చేసిన పత్తికి కనీస మద్దతు ధర లభిస్తుందని తెలిపింది. జిన్నింగ్ మిల్లులతో అనుసంధానం చేస్తూ వారంలో సీసీ కెయెరాలను ఏర్పాటు చేయాలని గుంటూరు మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శిని ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఇటీవల ఈ మేరకు కార్యదర్శిని ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఇటీవల ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. పత్తిలో తేమ శాతం ఎక్కువ ఉందని, నాణ్యత సక్రమంగా లేదని, తూకాలను తారుమారు చేస్తూ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులను దోపిడీ చేస్తున్నారంటూ గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం అనంతవరం గ్రామానికి చెందిన బి.అశోక్ సీసీఐ మాజీ మేనేజర్ జి.సాయి ఆదిత్య హైకోర్టులో వ్యాజ్యం వేశారు. మోసాలను అరికట్టేందుకు సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గుంటూరు కలెక్టర్ ఆదేశాలిచ్చినా అమలు కావడం లేదన్నారు. పిటిషనర్ల వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరని పేర్కొన్నారు.

## నిలిచిన ఇ-ఆఫీస్ సేవలు

**విజయవాడ డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఇ-ఆఫీస్ సేవలు సాయంత్రం నుంచి నిలిచి పోయాయి. ఈ నెల 26వ తేదీ ఉదయం మళ్లీ ఇ-ఆఫీస్‌ని పునర్ధరించనున్నారు. ప్రస్తుతం ఇ-ఆఫీసులో 6.2 వెర్షన్‌ను వినియోగిస్తున్నారు. దాన్ని 7.0కి అప్‌గ్రేడ్ చేస్తున్నారు.దీని వలన ఇ- ఆఫీస్ సేవలు మరింత వేగంగా, నాణ్యంగా అందుబాటులోకి వస్తాయి.

## అదాని ముడుపుల కేసుపై పిఎం, సిఎం, డి.సిఎం ఎందుకు మాట్లాడటం లేదు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు



సీపీఎం నగర మహాసభలో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సిహెచ్ బాబురావు

**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** అదానీ ముడుపుల కేసుపై మోడీ, చంద్రబాబు, పవన్ ఎందుకు మాట్లాడటం లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు అన్నారు. సిపిఎం విజయవాడ సెంట్రల్ సిటీ 23వ మహాసభలు ఆదివారం ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా పైపులు రోడ్డు సెంటర్ వద్ద బహిరంగ సభ నిర్వహించారు. నగర కార్యదర్శి రమణారావు అధ్యక్షత నిర్వహించిన ఈ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు మాట్లాడుతూ.. అంబేద్కర్ పై అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. అవినీతి చేసిన అదాని లాభాలు కోసం ప్రజలపై కరెంటు ఛార్జీల భారాలను వేస్తున్నారని మండిపడ్డారు.కాకినాడ పోర్టులో పట్టుకున్న 40వేల కోట్ల రూపాయల బియ్యం ఏమైందని ప్రశ్నించారు. అక్రమ బియ్యాన్ని అరికట్టేందుకు రేషన్ డిపోల్లో నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

స్థానిక ఎమ్మెల్యేలు వరద సమయంలో కనిపించలేదని తెలిపారు. కానీ సిపిఎం శ్రేణులు 15కేంద్రాల్లో లక్షలాది బాధితులకు భోజనాలు అందించామని తెలిపారు. పవన్ కళ్యాణ్‌ను బిజెపి పావుగా వాడుకొని మతోన్మాదాన్ని రాష్ట్రంలో ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు. అనంతరం మాజీ స్టాండింగ్ కమిటీ సభ్యులు వెల్లంకి కృష్ణ మోహన్ ఎర్ర జెండాను ఆవిష్కరించారు. అమరవీరుల స్థూపానికి నాయకులు, కార్యకర్తలు పూలతో నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి కాశినాథ్, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ, సిపిఎం కార్యకర్తలు, ప్రజలు, వివిధ వర్గాల కార్మికులు పాల్గొన్నారు.

## శ్రీతేజ్‌ను పరామర్శించిన కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 22, ప్రభాతవార్త:** సంధ్య థియేటర్ వ్యవహారంలో రాజకీయ నేతలు కూడా రెండు పక్షాలుగా విడిపోయారు. అధికార కాంగ్రెస్ ఒకవైపు, విపక్షాలు మరోవైపు నిలిచాయి. తాజాగా, కేంద్ర హోం శాఖ సహాయమంత్రి బండి సంజయ్ హీరో అల్లు అర్జున్‌కు మద్దతు పలికారు. అల్లు అర్జున్ వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నారని బండి సంజయ్ విమర్శించారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్ర గాయాలపాలైన సంగతి తెలిసిందే. ప్రస్తుతం సదరు బాలుడు కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆ బాలుడిని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆదివారం పరామర్శించారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. శ్రీతేజ్ తండ్రి, కుటుంబ సభ్యులతో మాట్లాడిన బండి సంజయ్, సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్ప, స్థానిక బీజేపీ నేతలతో కలిసి మీడియాతో మాట్లాడిన బండి సంజయ్శ్రీ తేజ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచిన బండి సంజయ్ పరస్పర రాజకీయ విమర్శలను బంద్ చేయాలని కోరారు.

# క్రీడాకారులకు ఉద్యోగావకాశాలు మెండు

### ప్రారంభమైన రాష్ట్రస్థాయి మహిళా హ్యాండ్ బాల్ పోటీలు




సమావేశంలో మాట్లాడుతున్న ప్రాంతీయ వ్యాయామ విద్యా పర్యవేక్షకులు మహబూబ్ బాషా

**కోవూరు,(నెల్లూరు) డిసెంబరు 22 ప్రభాతవార్త :** క్రీడాకారులకు ప్రభుత్వం విద్యా, ఉద్యోగావకాశాల్లో ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ కోటాను రెండు నుంచి మూడు శాతంకు పెంచిందని ప్రాంతీయ వ్యాయామ విద్యా పర్యవేక్షకులు మహబూబ్ బాషా తెలిపారు. పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఆదివారం 53వ రాష్ట్రస్థాయి మహిళా హ్యాండ్ బాల్ పోటీల ప్రారంభం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీ ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో క్రీడా రంగంలో మరిన్ని ప్రోత్సాహాలు అందించేలా ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఒలంపిక్స్‌లో మెడల్ సాధిస్తే 7 కోట్ల రూపాయలు సంబంధిత క్రీడాకారులకు నగదు నజరానా ఉంటుందని ప్రకటించిందన్నారు. దీంతో క్రీడాకారులు మరింత ఉత్సాహంతో ముందుకు వెళ్తున్నారన్నారు. రాష్ట్రంలోని 16 జిల్లాల నుంచి ఈ హ్యాండ్ బాల్ పోటీల్లో క్రీడాకారులకు పాల్గొన్నారన్నారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను గుర్తించి రాష్ట్ర జట్టుకు వారిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

ఎంపికైన ఈ రాష్ట్ర జట్టు త్వరలో బీహార్‌లో జరగనున్న జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ప్రస్తుతం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు క్రీడాభివృద్ధి ప్రభుత్వ పాఠశాలల్లో మరింత ప్రోత్సహించేందుకు గానూ రాష్ట్రంలో ఉన్న 40 వేల పాఠశాలలకు 13 కోట్ల మేర క్రీడా పరిక రాలకు నిధులు మంజూరు చేయడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాయామ విద్యా సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్. ప్రభా కర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీదేవి, జిల్లా హ్యాండ్ బాల్ కమిటీ కన్వీనర్ విక్టర్, ఆంధ్రప్రదేశ్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బి. రామాంజనేయులు పలు విషయాలను క్రీడా కారులకు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పా టూరు గ్రామ నాయకులు శ్రీధర్‌రెడ్డి, రవీం ద్రరెడ్డి, మురళి, మధు, సుకుమార్, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధా నోపాధ్యాయులు వెంకటేశ్వర్లు నాయుడు, 16 జిల్లాల నుంచి వచ్చిన వ్యాయామ ఉపాధ్యా యులు ఉన్నారు.

# కాళహస్తీశ్వరాలయంలో కొత్త కౌంటర్లు

### ప్రణాళికలను పరిశీలించిన ఇఓ బాపిరెడ్డి

**శ్రీకాళహస్తి,డిసెంబరు 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంస్కరణల్లో భాగంగా పలుమార్పులు చేర్పులు చేపడుతున్నట్లు ఇఓ టి.బాపిరెడ్డి ఆదివారం తెలిపారు.ఆయన ఇఇ మురళీధర్‌రెడ్డి, ఎఇఇ కిషోర్‌లు రూపొందించిన ప్లాన్లపై సుదీర్ఘంగా చర్చించారు.మహాశివరాత్రి లోపల సన్నిధివీధిలో ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా కొత్త రోడ్లును నిర్మించాలని ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు.ఈ మేరకు ఆదివారం మండల సర్వేయర్‌తో స్వర్ణముఖి నదీ ఒడ్డున ఉన్న ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణానికి సంబంధించి ప్రత్యేక సర్వే జరిపినట్లు వివరించారు. ఆలయం వద్ద రద్దీని క్రమబద్ధీకరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కాగా జలవినాయక ఆలయం సమీపం నుంచి టూరిస్టు బస్టాండ్ వరకు స్వర్ణముఖి నదీ కరకట్టపైనే రోడ్డు వస్తుంది. కాగా మరో రోడ్డు బిక్షాలగాలిగోపురం నుంచి రాముల వారి మందిరం వరకు నిర్మాణం జరుగుతుంది. రెండు రోడ్లతో ట్రాఫిక్ సునాయాసంగా కదలి వెళ్ళు అవకాశం ఉంది. ప్రస్తుతం అభిషేకం టిక్కెట్ల కౌంటర్ దక్షిణ గోపురం వద్ద ఉన్నాయి. అలాగే రాహుకేతుదోష నివారణ టిక్కెట్లు జారి కౌంటర్లు అక్కడక్కడా విసిరేసినట్లు పాతాళ వినాయక ఆలయం,దక్షిణ గోపురం వద్ద ఉన్నాయి. అయితే ఈ టిక్కెట్లును కొనుగోలు చేయటానికి భక్తులు తిప్పలు పడుతున్నారు. ఇఓగా బాపిరెడ్డి బాధ్యతలు చేపట్టిన తరువాత ఆలయంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారు.ఎప్పటికప్పుడు భక్తులకు అందించే సదుపాయాల గురించి ఇఓ బాపిరెడ్డి స్థానిక శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డితో ముందడుగు వేస్తున్నారు. గతంలో రూపొందించిన మాస్టర్‌ప్లాన్ మేరకు రాబోవు వేసవి కాలంలో వచ్చిన భక్తులు ఇబ్బందులు పడకుండా కౌంటర్లనుమార్చుతున్నారని ఇఓ బాపిరెడ్డి వివరించారు. కొత్త కౌంటర్లలో టిక్కెట్లు కొనుగోలు చేసినవారు 2వ గోపురం నుంచి క్యూలైన్లలోనే మండపాలకు వెళ్ళే విధంగా రూపొందించామన్నారు.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 23 - డిసెంబర్ - 2024



# బీసీ విద్యుత్ ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక



**తొండంగి , డిసెంబర్ 22, ( ప్రభాతవార్త ) :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జగ్గంపేట డివిజన్ బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం జరిగింది. జగ్గంపేట డివిజన్ అధ్యక్షులుగా జూరెడ్డి రాజబాబు, కార్యదర్శిగా పి. నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్గా అమీర్, ట్రెజరర్ గా సతీష్, కార్యవర్గ సభ్యులుగా ఎస్ అశోక్, రమణ, నాగూర్, శివ రామకృష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు .. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర విద్యుత్ బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ పొలాకి. శ్రీనివాసరావు నూతన కార్యవర్గాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ పరంగా తమకు దక్కాల్సిన హక్కుల సాధనకు ఉన్నతాధికారులతో చర్చిస్తానన్నారు. బీసీ విద్యుత్ ఉద్యోగుల శ్రేయస్సే పరమావధిగా సంఘ కార్యకలాపాలు ఉండాలని నూతన కార్యవర్గ సభ్యులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డెస్కం అధ్యక్షులు సాయిబాబా , జిల్లా అధ్యక్షులు నాగరాజు,జిల్లా కార్యదర్శి నరసింహారావు , బీసీ సీనియర్ సభ్యులు మురళీకృష్ణ , కొటాన రాంబాబు నాయుడు మరియు ఇతర బీసీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవం



**సీతానగరం , డిసెంబర్ 22, ( ప్రభాతవార్త ) :**

మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా చిట్టిబాబు ,రాజమండ్రీ ప్రభుత్వ కళాశాల గణిత అధ్యాపకులు డా నవీన్ కుమార్ లను సన్మానించారు. అనంతరం వ్యాస రచన, క్విజ్, వకృత్వ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కే. హరేరామ్ కృష్ణ, అధ్యాపకులు డా.నాగేశ్వరావు, డా. మాధవ్, సుబ్బా రావు, దర్గా మదీనా,,డా, సుధామయి, వాణి, మీనాక్షి,, అలేఖ్య, వెంకటేష్,, శివ దుర్గా ప్రసాద్, ఫణీంద్ర కుమార్ తదిరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ దాడుల్లో వ్యక్తి అరెస్ట్



**పెద్దాపురం , డిసెంబర్ 22, ( ప్రభాతవార్త ) :**

పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో శనివారం నిర్వహించిన దాడులలో నువ్వు ఎత్తిన అరెస్టు చేసి అతని వద్ద నుండి 12 l నాటు సారా స్వాధీనం చేసుకున్నట్టు ఎక్సైజ్ అర్జున్ రావు తెలిపారు. పెద్దాపురం గ్రామం లో సురంపాలెం వెళ్ళు రోడ్ లో గల తవుడు ఫ్యాక్టరీ వెనుక సారాయి తయారీకి నిల్వ ఉంచిన సుమారు 1200 లీటర్ల బెల్లపు ఊట ను ధ్వంసం చేసామన్నారు. ఒక వ్యక్తి పై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించామన్నారు. ఈ దాడులలో పెద్దాపురం ఎక్సైజ్ ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## జనవరి30న మాస దీక్ష సూర్యారాధన ప్రారంభం



**అమలాపురం , డిసెంబర్ 22, ( ప్రభాతవార్త ) :**

అమలాపురం మండలం ఇందుపల్లి లో దశమ వార్షిక మాస దీక్ష సూర్యారాధన కార్యక్రమం జనవరి 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు గొర్తి గోపాలకృష్ణ చెప్పారు.జనవరి 30వ తేదీ ప్రారంభమై మార్చి రెండవ తేదీ పూర్ణాహుతి కార్యక్రమంతో మాస దీక్ష సూర్యారాధన కార్యక్రమం పూర్తవుతుందని ఆయన తెలిపారు.

దశమ వార్షికం సందర్భంగా పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్ర మాలు కూడా నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. దశమ మాస దీక్ష సూర్యారాధన కార్యక్రమానికి సంబంధించి ఆదివారం దశమవార్షిక మాసదీక్షా సూర్యారాధన పూర్వక హెూమశతచండీ యాగశాలా రాట ముహూర్తము జరిగింది.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గొర్తి గోపాలకృష్ణ,గొర్తి వెంకటేశ్వర శర్మ, శిష్ట సత్యనారాయణ మూర్తి, తాతా కాశీ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనం : ఎమ్మెల్యే జ్యోతుల ఆహ్వానం

**జగ్గంపేట , డిసెంబర్ 22, ( ప్రభాతవార్త ) :**

జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్వగృహంలో భూపతిపాలెం పూర్వ విద్యార్థుల ప్రతినిధులు ఈనెల 29న జరిగే భూపతి పాలెం పూర్వ విద్యార్థుల మహాసమ్మేళనంకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1983 సంవత్సరంలో భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభమైందని అప్పటినుండి 42 సంవత్సరాలుగా అనేకమంది విద్యార్థులు భూపతి పాలెం స్కూల్లో చదువుకుని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకున్నారని అనేక రంగాల్లో రాణించి దేశంలో అనేక రాష్ట్రాల్లో అనేక సంస్థల్లో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు.ఈనెల 29వ తేదీన 42 సంవత్సరాల పూర్వపు విద్యార్థులు అందరూ మహాసమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించామని ఎమ్మెల్యేగా విజయం సాధించిన తర్వాత భూపతి పాలెం రెసిడెన్షియల్ స్కూల్ పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ విద్యార్థుల



ందరికీ మౌలిక వసతులు కల్పిస్తూ ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసం పొడిగిస్తూ ప్రభుత్వం ద్వారా ఉత్తర్వులు తీసుకువచ్చి భూపతి పాలెం రెసిడెన్షియల్ స్కూల్ అభివృద్ధికి సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేసా మన్నారు.ఈ మహా సమ్మేళనానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించడానికి విచ్చేసామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల ప్రతినిధులు కమ్మిల పణి, ఈ బి శ్రీనివాస్, సిహెచ్ఎస్ ఫణి కుమార్, పరమహంస తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం



**కె గంగవరం , డిసెంబర్ 22, ( ప్రభాతవార్త ) :**

తాడాల బుజ్జి ఆధ్వర్యంలో ఆదివారం ఊడిమూడి గ్రామంలో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు.వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా మంత్రి వాసంశెట్టి సుభాష్,జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్,అమృత రక్ష హాస్పిటల్స్ అధినేత డాక్టర్ మడక రాంబాబు హాజరయ్యారు.వైద్య శిబిరాన్ని మంత్రి సుభాష్ చేతుల మీదుగా ప్రారంభించారు. విశాఖపట్నంకు చెందిన మహాత్మా గాంధీ కేన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్,పవర జంక్షన్ ట్రినిటీ క్యాన్సర్ అండ్ జనరల్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో వైద్యులు పాప్స్ మీర్,బ్రెస్ట్ క్యాన్సర్,నోటి క్యాన్సర్,జనరల్ మెడిసిన్స్ పై పేద ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు.అలాగే పిఠాపురం సిఎంసి కంటి ఆసుపత్రి,దృష్టి హాస్పిటల్ సౌజన్యంతో రోగులకు క్యాటరాక్ట్ పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్ళు అందజేశారు.హాసిని డెంటల్ డాక్టర్ తన్మయ్ రోగులకు దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, టూత్ పేస్టులు అందించారు .శిబిరానికి అవసరమైన టానిక్కులు,మందులను సోము దుర్గాప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్,ట్రినిటీ హాస్పిటల్స్,లక్ష్మీ ఆప్టికల్స్,శ్రీ ప్రియ స్వీట్స్ వారు సరఫరా చేశారు.రిక్కి గూటం ముఖ్య సంధాన కర్తగా వ్యవహ రించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోటిపల్లి సుబ్బారావు,జనసేన పార్టీ మండల అధ్యక్షులు చిర్రా రాజకుమార్,డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ తడాల లోవరాజు,తిరంశెట్టి సత్యనారాయణ,ద్రాక్షారామ భీమేశ్వర డెంటల్ హాస్పిటల్ డాక్టర్ క్రాంతి కుమార్,తాడల రాజు,కోటిపల్లి వీరవేంద్ర ప్రసాద్, హరీష్ జనసైనికులు,కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలు మానుకోవాలి : రవికిరణ్

**కాకినాడ రూరల్ , డిసెంబర్ 22, ( ప్రభాతవార్త ) :**

రాజ్యసభలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ స్వప్రయోజనాల కోసం వక్రీకరించడం సిగ్గు చేటు అని, ఇటువంటి నీచ రాజకీయాలు మానుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దిరెడ్డి రవికిరణ్ అన్నారు. మీడియాతో రవికిరణ్ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించి రాజ్యాంగాన్ని తమ స్వప్రయోజనాల కోసం అనేకమార్లు సవరించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎద్దేవా చేశారు. అంబేద్కర్ ను అవమానిస్తూ రాజ్యాంగాన్ని తూట్లు తూట్లు పొడుస్తూ ఆధారాలతో సహా దేశ ప్రజలు ముందు పూర్తిగా ఎండగడితే దానికి సమాధానం చెప్పలేక ఉక్రోషం పట్టలేక 5,400 సెకండ్లు జరిగిన అమిత్ షా ప్రసంగాన్ని ముక్కలు ముక్కలుగా 11 సెకండ్ల అతుకుల వీడియో తయారుచేసి అంబేద్కర్ ను అవమానించారు అంటూ అసత్య ప్రచారాలు కాంగ్రెస్ పార్టీ చేయటం



వాళ్ల దివాలా కోరు రాజకీయాలకి పరాకాష్ట అన్నారు. అంబేద్కర్ చిత్రపటాన్ని పార్లమెంట్ హాల్లో కాంగ్రెస్ పార్టీ ఎందుకు పెట్టలేదు అని ప్రశ్నించారు.ఈ మీడియా సమావేశంలో కాకినాడ జిల్లా మీడియా ప్రతినిధి తుమ్మలపల్లి నారాయణరావు ,జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పైడిమల్ల చేరియన్ పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ పివి రావు 19వ వర్ధంతి వేడుకలు



**ముమ్మిడివరం , డిసెంబర్ 22, ( ప్రభాతవార్త ) :**

ముమ్మిడివరం పోలమ్మ చెరువు గట్టు నందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మాల మహానాడు జేఏసీ ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పి.వి రావు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చీకురుమెల్లి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా అంబేద్కర్ విగ్రహానికి పివి రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఉద్యోగ సంఘ నాయకులు ఎం. ఆశీర్వాదం, మాట్లాడుతూ పివి రావు చిన్నతనం నుండి అంబేద్కర్ అడుగుజాడలలో నడిచి అంబేద్కర్ ఆలోచన విధానం కోసం పోరాడి స్వర్గీయ బివి రమణయ్య చివరి కాలంలో రిపబ్లికన్ పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసిన వ్యక్తి అని కొనియాడారు జనిపల్లి సత్యనారాయణ, మాట్లాడుతూ మాల జాతి కోసం మాల మహానాడు ఉద్యమాన్ని పివి రావు మార్గంలో ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాశి జగపతిరావు, కాశి జగజ్జివన్ రావు, మట్టా శ్రీను, కాశి వెంకటాచారి ,దాసరి వెంకటరమణ, అబ్బులు మాస్టర్, వడ్డీ నాగేశ్వరరావు, యలమంచిలి బాలరాజు, కాశి సిద్దార్ధ వారియ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ



**కాకినాడ రూరల్ , డిసెంబర్ 22, ( ప్రభాతవార్త ) :**

అనారోగ్యంతో బాధ పడుతున్న పేద ప్రజలకు ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సి.ఎం. రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం అందిస్తున్నట్లు కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పేర్కొన్నారు. కాకినాడ గొడారిగుంట ఎమ్మెల్యే పంతం నానాజీ స్వగృహంలో సి.ఎం. రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో బాగంగా రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు నానాజీ లబ్ధిదారులకు సి.ఎం. రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసారు. అదేవిదంగా జన సేన పార్టీ క్రియాశీల సభ్యులకు ఇన్స్యూరెన్స్ చెక్కులను బాధితు లకు పంపిణీ చేసారు.ఈకార్యక్రమంలో జనసేన పార్టీ కరప మం డల అధ్యక్షులు బండారు మురళీ, జనసేన పార్టీ నాయకులు తాటికాయల వీరబాబు, శ్రీరంగు శ్రీను, పెనుగుదురు జనసేన పార్టీ అధ్యక్షులు గంటానాని బాబు, భవాని, రాజబాబు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దౌర్జన్యం చేశారని పిర్యాదు



**సీతానగరం , డిసెంబర్ 22, ( ప్రభాతవార్త ) :**

మండలంలో ఇసుక అక్రమ రవాణా ను అడ్డుకున్నందుకు తనపై దౌర్జన్యం చేశారని తగు చర్యలు తీసుకోవాలని విఆర్ఏ ముసలయ్య పోలీసులకు పిర్యాదు చేశారు. ముగ్గళ్ళ గ్రామంలో గత కొన్ని నెలలుగా అనధికార ర్యాంపు నిర్వహిస్తూ ఇసుకను ట్రాక్టర్లతో తరలిస్తున్న సందర్భంలో ఇసుక రవాణాను అడ్డుకునేందుకు రెవెన్యూ సిబ్బంది కాపలాగా వుంచారు. పెనుగుల లక్ష్మణరావు అనే వ్యక్తి ఇసుకను తరలిస్తూఉండగా అడ్డుకున్న తమపై దాడికి దిగాడని, విధులకు ఆటంకం కలిగించడవే కాకుండా తనను తోసివేయుగా క్రింద పడిపోయాయని కావున అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీసులకు పిర్యాదు చేశారు.

## పెదపట్నం లంకలో ఘనంగా లక్ష తులసి పూజ

**మామిడికుదురు , డిసెంబర్ 22, ( ప్రభాతవార్త ) :**

మామిడికుదురు మండలం లోని పెదపట్నం లంక గ్రామంలో కొలువై ఉన్న శ్రీ సీతా హైమచంద్రస్వామి వారికి ఆదివారం లక్ష తులసి పూజ ఘనంగా నిర్వహించారు.ఆలయ అర్చకులు వాడపల్లి శేషా చార్యులు ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ ఖండవల్లి మురళీ కృష్ణమా చార్యులు పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు జరిగాయి.ఈ సందర్భంగా స్వామివారి సన్నిధిలో ఉన్న ఆంజనేయస్వామికి పంచామృతాలతో అభిషేకాలు జరిపించారు. అనంతరం గంధ సింధూరం,తమలపాకులతో ప్రత్యేక పూజలు చేసి లక్ష తులసి పూజ



ను అత్యంత వైభవంగా నిర్వహించారు.అధిక సంఖ్య లో భక్త దంపతులు పూజల్లో కర్తలుగా పాల్గొని స్వామి వారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి



**కె గంగవరం , డిసెంబర్ 22, ( ప్రభాతవార్త ) :**

జనవరి 5తేదీన విజయవాడ కేసన పల్లిలో, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరగబోయే హైందవ శంఖారావం బహిరంగ సభ పోస్టర్ ను మంత్రి వాసంశెట్టి సుభాష్ ఊడిమూడి గ్రామంలో ఆవిష్కరించారు.మండల బిజెపి యువ మోర్చా ప్రెసిడెంట్ పసుమర్తి శ్రీరామ్ మణికంఠ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.ఊడిమూడి గ్రామం నుండి భారీ ఎత్తున హైందవ శంఖారావం బహిరంగ సభకు హిందూ ప్రజలు తరలి రావాలని విశ్వహిందూ పరిషత్ మణికంఠ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్,అమృత రక్ష హాస్పిటల్స్ అధినేత డాక్టర్ మడక రాంబాబు,డిస్ట్రిబ్యూటరీ కమిటీ వైస్ చైర్మన్ తాడాల లోవరాజు,తాడాల బుజ్జి,గ్రామ ప్రెసిడెంట్ కోటిపల్లి సుబ్బారావు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## పండు కుటుంబానికి నాగబాబు సహాయం

**అమలాపురం , డిసెంబర్ 22, ( ప్రభాతవార్త ) :**

జనసేన పార్టీ చేనేత వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బట్టు పండు మరణ వార్త విని, ఆయన పార్టీకి చేసిన సేవలను మరో సారి గుర్తు చేసుకుంటూ వారి కుటుంబానికి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.ఇటీవల బండారులంకలో జరిగిన పండు సంతాప సభలో జనసేన పార్టీ అమలాపురం ద్వారా 12 లక్షల ఆర్థిక సాయానికి తోడుగా తన వంతుగా 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని చేస్తున్నట్టు ఆరోజు విచ్చేసిన టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్ ద్వారా నాగబాబు ప్రకటించారు.ఆ50 వేల రూపాయల చెక్కును ఇప్పుడు పండు కుటుంబానికి జనసేన నేత నల్లా శ్రీధర్ చేతుల మీదుగా అందజేయడం



జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రతిపక్ష నేత యేడిద శ్రీను, లింగోలు పండు,ఆర్.డి.యస్. ప్రసాద్, నల్లా వెంకటేశ్వర రావు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులు లేని మద్యం పాలసీ అమలు చేస్తాం : అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు



**కోనసీమ బ్యూరో , డిసెంబర్ 22, ( ప్రభాతవార్త ) :**

అమలాపురం నియోజకవర్గం పరిధిలో బెల్ట్ షాపులు లేని మద్యం పాలసీని అమలు చేస్తామని అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు అన్నారు. మద్యం షాపులకు అనుబ ంధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే ఆనందరావు హెచ్చరించారు. అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మద్యం షాపు ల నిర్వాహకులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు మామూళ్లు ఇస్తున్నట్లు కొంతమంది కావాలని ప్రచారం చేస్తున్నారని వాటిని ఎమ్మెల్యే తోసిపుచ్చారు. అటువంటి వ్యక్తుల తీరును ఆయన ఖండించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నియోజవర్గంలో బెల్ట్ షాపులు లేకుండా చేస్తానని అన్నారు. అనంతరం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వహణ కార్యదర్శి మెట్ల రమణబాబు మాట్లాడుతూ ఈనెల 25వ తేదీ,వచ్చే నెల నాలుగో తేదీన తన తండ్రి మాజీ మంత్రి స్వర్గీయ మెట్ల సత్యనారాయణ రావు వర్ధంతి, జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గ, టిడిపి నాయకులు అధికారి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# రావులపాలెంలో రాష్ట్ర స్థాయి జూనియర్ కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలు ప్రారంభం

**- ప్రారంభించిన క్రీడల శాఖా మంత్రి మంత్రి ఎమ్. రాం ప్రసాద్ రెడ్డి**
**- ఆడుదాం ఆంధ్రా పేరుతో గత వైసీపీ ప్రభుత్వం 120 కోట్లు దోచుకుంది**
**- కూటమి ప్రభుత్వంలో క్రీడల అభివృద్ధికి కోట్ల రూపాయల వెచ్చిస్తుంది**



**రావులపాలెం , డిసెంబర్ 22, ( ప్రభాతవార్త ) :**

ఆడుదాం ఆంధ్ర పేరుతో గత వైసీపీ ప్రభుత్వం 120 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకుంటే.. క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లను రెండు నుంచి మూడు శాతానికి పెంచి ముఖ్యమంత్రి చంద్రబాబు క్రీడల అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చాటుకున్నారని అని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంసి.ఆర్.సి వద్ద ఏర్పాటు చేసిన క్రీడా మైదానంలో ఏపీ కబడ్డీ అసోసియేషన్, సి.అర్.సి సంయుక్త ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు జరిగే 50వ రాష్ట్ర స్థాయి బాలుర, బాలికల జూనియర్ కబడ్డీ పోటీలను మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లను 2 నుండి 3 శాతం వరకు పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ క్రీడాకారులు, మంత్రి, ఎమ్మెల్యేలతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మంత్రి మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఒలింపిక్స్, ఆసియా క్రీడలు వంటి పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ పారితోషికాలు ప్రకటించారని చెప్పారు. నకిలీ క్రీడా అసోసియేషన్ల పేరుతో క్రీడా సర్టిఫికెట్లు పొంది ఆ రిజర్వేషన్ల ద్వారా ఉద్యోగాలు పొందిన వారిని గుర్తించి జైలుకు పంపుతామని హెచ్చరించారు. అటువంటి అక్రమాలకు అడ్డుకట్ట వేసి అసలైన క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు వచ్చేలా కృషి చేస్తామన్నారు. నకిలీ క్రీడాకారులను అసోసియేషన్లను కట్టడి చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం క్రీడా యాప్ ను రూపొందించడం జరిగిందన్నారు. ప్రభుత్వమే కాకుండా క్రీడల పట్ల ఆసక్తితో స్వచ్ఛందంగా నిధులు కేటాయించి క్రీడా పోటీలు నిర్వహిస్తూ ప్రోత్సాహం అందిస్తున్న సి.ఆర్.సి వంటి సంస్థల కృషి అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ క్రీడలను సైతం నిర్వహించే విధంగా రాజధాని అమరావతిలో నిర్మాణాలు ప్రణాళిక బద్ధంగా జరుగుతున్నాయన్నారు. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ క్రీడలు జాతీయ సమైఖ్యతకు నిదర్శనమని, అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన సాత్విక్ సాయిరాజ్ అంతర్జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ క్రీడలో రాణిస్తున్నారని, ప్రోత్సాహం అందిస్తే అలాంటి ఎంతో మంది క్రీడాకారులు తయారవుతారన్నారు. కబడ్డీ జాతీయ క్రీడ అని, ఈ క్రీడలో రాణించడం ద్వారా ఉజ్వల భవిష్యత్ అందిపుచ్చుకోవచ్చునని అన్నారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుటారన్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్, సీఆర్సీసి సభ్యులు మంత్రి, ఎమ్మెల్యే లను ఘనంగా సత్కరించారు. ముందుగా రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి తరలి వచ్చిన క్రీడాకారుల గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి, విశాఖ జట్ల మధ్య జరిగిన తొలి మ్యాచ్ ను మంత్రి ప్రారంభించారు.

# ప్రగతిలో జాతీయ గణిత దినోత్సవం



**గండేపల్లి , డిసెంబర్ 22, ( ప్రభాతవార్త ) :**

సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల మ్యాథ్మేటిక్స్ క్లబ్ ఆధ్వర్యంలో కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు అధ్యక్షతన గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ 137వ జన్మదినోత్సవం సందర్భంగా తమ కళాశాల విద్యార్థుల కు వివిధ అంశాల పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్లు లు నిర్వహించి వారిలో ప్రతిభకనపరచిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్.వి.హరనాధ్ బాబు (డైరెక్టర్), ఎమ్. సతీష్, వైస్ ప్రెసిడెంట్), డాక్టర్ కె. సత్యనారాయణ (డైరెక్టర్ ఆకాడామిక్స్), డాక్టర్ జి. నరేష్ (ప్రిన్సిపాల్), డాక్టర్ పి.వి.ఎస్. మాచిరాజు, డీన్ అర్ డి, వివిధ విభాగాధి పతులు, ఉపాధ్యాయులు క్లబ్ మెంబర్లు పాల్గొన్నారు.

# నేడు తొండంగి మండల సర్వసభ్య సమావేశం



**తొండంగి , డిసెంబర్ 22, ( ప్రభాతవార్త )**

మూడు నెలలకు ఒకసారి జరిగే తొండంగి మండల సర్వసభ్య సమావేశం సోమవారం జరగనున్నట్లు, ఎంపిడివో బి. రాజేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సమావేశం ద్వారా మండలంలో అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలతోపాటు, మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గల సమ స్యల పరిష్కారానికి సంబంధించిన అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగు తుందని, అన్ని గ్రామాల అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సమావేశానికి హాజరవుతారని, తొండంగి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం నందు ఉదయం 10.30 గంటల నుండి ఈ సర్వసభ్య సమావేశం జరిగుతుందని ఎంపిడివో తెలిపారు.

# పివి రావు ఆదర్శనీయుడు



**అంబాజీపేట , డిసెంబర్ 22, ( ప్రభాతవార్త ) :**

దళిత ఉద్యమ నేత, మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత నాయకులు పి.వి.రావు ఆదర్శనీయుడని పలువురు దళిత నాయకులు అన్నారు. పి.వి.రావు 19వ వర్ధంతిని స్థానిక బస్ స్టేషన్ ఎదురుగా అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు మండల అధ్యక్షుడు నాగవరపు నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. పులువురు నాయకులు పి.వి.రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తన ఆరోగ్యాన్ని సహితం లెక్కచేయకుండా మాల సోదరులందరినీ ఏకదాటిపైకి పి.వి.రావు తీసుకువచ్చారన్నారు. అప్పటి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఎస్సీ వర్గీకరణను ఆపగలిగారన్నారు. ఆనాటి భారత అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ చెల్లదని తీర్పునిచ్చిందని, ప్రస్తుతం ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చుని,తీర్పులో క్రిమిలేయర్ అనే నిబంధన పెట్టడం ముమ్మాటికీ రాజకీయ కుట్రేనన్నారు. ఈ కార్యక్రమంలో మండల మాల మహానాడు కార్యదర్శి నాగాబత్తుల సుధాకర్, సర్పంచి జల్లి బాలరాజు, నాగాబత్తుల నరసింహమూర్తి, నెల్లి వెంకటరమణ, ముత్తాబత్తుల ప్రశాంత్, గోసంగి కుమారస్వామి,కత్తుల బాబులు,గోసంగి సత్యనారాయణ,కోట హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

# మరిడమ్మ వారి ఆలయంలో అన్నదానం



**పెద్దాపురం , డిసెంబర్ 22, ( ప్రభాతవార్త ) :**

పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆదివారం ఉచిత అన్నదాన పథకంలో భాగంగా భక్తులకు అన్న వితరణ చేసినట్టు ఆలయ ఈవో, సహాయ కమిషనర్ కే విజయ లక్ష్మి తెలిపారు. అమ్మవారి దర్శనమునకు సుదూర ప్రాంతాలనుండి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేసామన్నారు. అన్నప్రసాదం వితరణకు ధాతలు తాటిపర్తి వాస్తవ్యులు గోపు.రాజ దేవిశ్రీరామలక్ష్మి, పెద్దాపురం వాస్తవ్యులు పసుపులేటి. జితేష్ శంకర్ సాయి సహాయ సహాకారాలు అందించినట్లు తెలిపారు.

# గణేష్ వర్మకు చిక్కిన రక్త పింజర్లు

**మమ్మిడివరం , డిసెంబర్ 22, ( ప్రభాతవార్త )**

ముమ్మిడివరం మండలం మల్లయ్య పాలెం లో రెడ్డి వెంకటేశ్వరరావు పొలంలో రెండు రక్తపింజర్లు ఉన్నాయని స్నేక్ క్యాచర్ గణేష్ వర్మ సమాచారం ఉండటంతో అక్కడికి వెంటనే చేరుకుని రక్తపింజరులను పట్టుకున్న స్నేక్ క్యాచర్ గణేష్ వర్మ.

# ఘనంగా మదర్ థెరిస్సా ఫైన్ ఆర్ట్స్ వార్షికోత్సవం



**కోనసీమ బ్యూరో ( మండపేట) , డిసెంబర్ 22, ( ప్రభాతవార్త ) :**

మండపేట మదర్ థెరిస్సా ఫైన్ ఆర్ట్స్ అకాడమీ 18 వార్షికోత్సవ సంబరాలు ఆదివారం నిర్వహించారు. మండపేటలోని నాళం వారి సత్రంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి.రాష్ట్రస్థాయిలో డ్రాయింగు, క్రాఫ్ట్, డాన్స్ ,సంగీతం, మెహందీ, తెలుగు సాంప్రదాయ దుస్తులు, డిఫరె ంట్ హెయిర్ స్టైల్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు. 30 స్కూల్స్ లో 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో టాలెంట్ను గుర్తిం చి 300 మందికి బహుమతులు అందజేశారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో అన్ని స్కూల్స్ విద్యార్థులు డాన్సులతో, మ్యాజిక్ షో లతో, అలరించారు. వృద్ధ వితంతువులకు బియ్యం, రగ్గులు, పండ్లు పంపిణీ చేసారు. సెంట్రల్ గవర్నమెంట్ మింట్ కంపెనీలో ఇటీవల ఎన్టీఆర్ 100 రూపాయలు నాణెమును ముద్రించిన చిన్నారి నాగ శైల రెడ్డిని, సినీ ఇండస్ట్రీలో బ్యూటిషన్ రాణిస్తున్న మరో చిన్నారి విజయ నాగ లలిత ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ డాక్టర్ మందపల్లి సత్యానందం, తూర్పుగోదావరి, డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల ఆర్టు క్రాఫ్ట్ విభాగాల అధ్యక్షులు కే రామ్మోహన్, సాదా రామకృష్ణ, శ్రీనివాస రావు అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.

# రిఫరల్లో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

**- క్రీస్తు బోధనలు సర్వ మానవాళికి రక్షణ మార్గం : చైర్మన్ స్లేసర్ బాబు**



**శంఖవరం , డిసెంబర్ 22, ( ప్రభాతవార్త ) :**

రూరల్ ఇండియా సెల్ఫ్ డెవలప్మెంట్ ట్రస్ట్ క్రిస్టమస్ వేడుకల ను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పలు చర్చల పాస్టర్ లు ముఖ్య అతిథులుగా హాజరై వాక్యాన్ని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ స్లేసర్ బాబు మాట్లాడుతూ సమస్త మానవాళికి శాంతి, ప్రేమ, సమాధానం కలిగి ఈ సమాజంలో ఎలా నడుచుకోవాలో క్రీస్తు బోధనలు తెలియజేస్తాయన్నారు. అహింస మార్గంలో శాంతి యుతంగా పొరుగువారిని ప్రేమిస్తూ సమాధానం కలిగి ఉండడమే నిజమైన క్రిస్మస్ అన్నారు . భూ ప్రపంచం ఉన్న మానవాళి ఏసుక్రీస్తు ఆచరణీయుడనే విషయాన్ని తెలుసుకోవాలన్నారు క్రిస్టమస్ కేకు కట్ చేసి, ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. క్రిస్మస్ వేడుకలలో క్రీస్తు జననం ప్రతిబింబించే విధంగా నాటికలు, నృత్యాలతో చిన్నారులు అలరించారు.ఈ క్రిస్టమస్ వేడుకలకు పలువురు హాజరై ప్రేమ విందును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ ప్రిన్సిపల్ అనిల్ కుమార్ మేనేజర్ ప్రసాద్, తాతారావు పాలెపు దుర్గారావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# 2004 మంది విద్యార్థులు మెడికల్ కాలేజీలలో సీట్లు సాధించడం ఎంతో సంతోషదాయకం






**కాతేరు, రాజమహేంద్రవరం , డిసెంబర్ 22, ( ప్రభాతవార్త ) :**

తిరుమల రాజమహేంద్రవరం క్యాంపస్లో శువారం నాడు జరిగిన మెడ్ సినాప్స్2024 కార్యక్రమంలో ఛైర్మన్ నున్న తిరుమలరావు పాల్గని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరిగిన నీట్ - 2024 పరీక్షలో మంచి ర్యాంకుకతో ఉత్తీర్ణులై 204 మంది విద్యార్థు వివిధ మెడికల్ కాలేజ్లో సీట్లు సాధించడం ఎంతో సంతోషదాయకమని అన్నారు. శ్రీ రామచంద్ర ఇన్స్టిట్యూ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్స్, చెన్నై, డీన్ ప్రొఫెసర్ కె. బాలాజి సింగ్ ముఖ్య అతిధిగా పాల్గని మాట్లాడుతూ డాక్టర్ వృత్తిలో ఎంతో నిబద్ధతతో పనిచేయాలని మీరందరూ రాబోయే కాలంలో డాక్టర్లుగా అందరికి సేవచేయాలని తెలిపారు. ప్రముఖ యూరాజిస్ట్ డా॥ టి.వి. నారాయణ రావు మాట్లాడుతూ విద్యార్థు సెల్ఫోన్కు దూరంగా ఉండాని, పెద్దతో గౌరవంగా మెలగాని, స్నేహితులతో కకసిమెలసి ఉండాని అన్నారు. ముఖ్యంగా సెల్ఫోన్కు దూరంగా ఉండాని ప్లికు సూచించారు. డాక్టర్ వృత్తి అంటే ఎంతో నిబద్ధత గ బాధ్యతు, డాక్టర్లంటే సమాజంలో ఎంతో గౌరవ మర్యాదు ఉంటాయని ఆ విధంగా అందరూ మంచి నడవడికను అలవర్చుకోవాని కోరారు. రాబోయే భావితరం బాగుంటేనే భారతదేశ భవిష్యత్తు బాగుంటుందని అన్నారు. కంటి వైద్య నిపుణులు డా॥ నాగేంద్రబాబు మాట్లాడుతూ ఒకే క్యాంపస్ నుండి 204 మంది డాక్టర్లను అందించడం ఎంతో గొప్పవిషయమని అన్నారు. విద్యార్థుందరూ ఒత్తిడి లేకుండా చక్కకి వాతావరణంలో చదువుకోవాని తెలియజేశారు. నున్న కృషీధరరావు మాట్లాడుతూ డాక్టర్ వృత్తిలో రీసెర్ప్ పెరగాని మరియు సాంకేతికతను పెంపొందించుకోవాని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం తిరుమల విద్యాసంస్థ ఛైర్మన్ నున్న తిరుమలరావు మరియు డాక్టర్ గార్లచే విద్యార్థుకు స్టెతస్కోప్ మరియు షీల్డ్సను బహూకరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సరోజని దేవి , ప్రిన్సిపల్ శ్రీహరి , విద్యార్థు వారి తల్లిదండ్రులు, తిరుమల అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గన్నారు.



# డిసెంబర్ 26న వీర బాల దివాస్ : పెదిరెడ్ల రవి కిరణ్



**సామర్లకోట , డిసెంబర్ 22, ( ప్రభాతవార్త ) :**


సిక్కు మత పదవ గురువు గురు గోవింద్ సింగ్ కుమారులు(సాహెబ్ జాదేలు) బాబా జోరావర్ సింగ్,బాబా ఫతే సింగ్ ల సంస్మరణార్థం ప్రతి ఏటా డిసెంబర్ 26న వీర బాల దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు బిజెపి నాయకులు వీర బాల దివాస్ రాష్ట్ర కన్వీనర్ పెదిరెడ్ల రవికిరణ్ తెలిపారు. బిజెపి నాయకులు డాక్టర్ గోరకపూడి చిన్నయ్య దొర ఆధ్వర్యంలో సామర్లకోట బిజెపి పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశం కోసం ఆత్మార్పణలు చేసిన బాలలను స్మరిస్తూ ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు

1704 డిసెంబరు 26 న వీరు ఆత్మ బలిదానం చేశారన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా డిసెంబర్ 26వ తేదీన వీర బాల దివాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు బాలల్లో వీరత్వం సాహసాలను వెలికి తీసి వారిని ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించినట్టు తెలిపారు. సిక్కుల గురువు గురుగోవింద్ సింగ్ కుమారులైన ఫతే సింగ్, జొరావర్ సింగ్ లు ఇద్దరు ఒకరు ఐదు ,మరొకరు ఏడు సంవత్సరాల వయస్సులో దేశం కోసం, ధర్మం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా సమర్పించిన వీర పుత్రులు అని కొనియాడారు.

గురు గోవింద సింగ్ ఆనందపూర్ కోటలో ఉండగా ఆ కోటపై ముగలాయిలు దాడి చేశారన్నారు. గురుగోవింద్ సింగ్ పుత్రుడైన అజిత్ సింగ్, జదు ఝూర్ సింగ్ లు (ఫతే సింగ్, జొరావర్ సింగ్ ల కంటే పెద్దవాళ్ళు) ఆయుద్ధంలో మొఘలులతో పోరాడి వీర మరణం పొందారన్నారు. వీరి త్యాగాలకు గుర్తుగా వీర బాల దివాసును కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించినట్టు తెలిపారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96,“Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps


# 18 యేళ్లకే కమర్షియల్ పైలట్ లైసెన్స్..



చరిత్ర సృష్టించాలంటే అద్భుతాలే చేయక్కర్లేదు. ఆసక్తి ఉన్న రంగంలో రాణిస్తే చాలు.. మనకంటూ ఓ ప్రత్యేక అధ్యయనం లిఖించుకోవచ్చు. కర్ణాటకకు చెందిన సమైరా హుల్లూర్ తాజాగా ఇదే విషయం నిరూపించింది. చిన్నప్పటి నుంచి పైలట్ అవ్వాలని కలలు కన్న ఆమె.. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో తన కలలకు రెక్కలు తొడిగింది.. సాహసోపేతమైన విమాన శిక్షణలో ఆరితేరింది. తన ప్రతిభాపాటవాలతో అందరినీ ఆశ్చర్యపరుస్తూ 18 ఏళ్లకే కమర్షియల్ పైలట్ లైసెన్స్ సంపాదించింది. పట్టుదల, సాధించగలననే నమ్మకం.. ఈ రెండే ఆయుధంగా మలచుకొని తన స్వప్నాన్ని సాకారం చేసుకున్న ఈ యువకెరటం స్ఫూర్తి ప్రయాణమిది!

**200 గంటల విమానం వడిపి..!....** అది ఢిల్లీలోని డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ఆవరణ. అక్కడ విమానంలో తర్ఫీదు పొందిన పైలట్లు చాలామందే ఉన్నారు. ఒక్కొక్కరుగా తమ నైపుణ్యాలను చూపిస్తున్నారు. అంతలోనే పైలట్ డ్రస్లో తనను తాను చూసుకొని మురిసిపోతున్న సమైరా వంతు రానే వచ్చింది. తన పేరు పిలవగానే ఆత్మవిశ్వాసంతో కాక్పెట్లో అడుగుపెట్టిన ఆమె.. ఎంతో నేర్పుగా రైడ్ని పూర్తి చేసింది. అలా ఒకట్రెండు సార్లు కాదు.. ఏడాదిన్నర పాటు సాగిన శిక్షణ కాలంలో 200 గంటల పాటు విమానాన్ని నడిపి శభాష్ అనిపించుకుంది. అంతేకాదు.. విమానం నడపడం, కాక్పెట్ వాతావంˊణం, అత్యవసర సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. ఇలా వివిధ అంశాలకు సంబంధించి ఆరు పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. నుండి 18 ఏళ్లకే కమర్షియల్ పైలట్ తాజాగా లైసెన్స్ అందుకుంది సమైరా.

**పైలట్ డ్రస్ చూసి..!** 'పెద్దయ్యాక ఏమవుతావు?' ఈ ప్రశ్న స్కూల్ పిల్లలకు ఎదురవడం సహజమే! అయితే దీనికి.. డాక్టర్, ఇంజినీర్ అవుతాననో లేదంటే సైన్యంలో చేరతాననో సమాధానం ఇస్తుంటారు చిన్నారులు. కానీ సమైరా మాత్రం పైలట్ అవుతానంటూ సమాధానమిచ్చింది. కాక్పెట్లో కూర్చోవాలని, ఆకాశంలో విహరించాలని చిన్న వయసులోనే కలలు కన్న ఆమె.. ఈ కల వెనుక ఓ పెద్ద కథే ఉందంటోంది. మా నాన్న అమీన్ ఇంటిరియర్ డివైడ్. అమ్మ ఫ్యాషన్ డిజైన్‌టీచర్.. నచ్చిన అంశాల్లో ప్రోత్సహించడంలో మా అమ్మానాన్న లెప్పుడూ ముందుంటారు. అలాగే తరచూ మమ్మల్ని వివిధ ఉత్సవాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలకూ తీసుకెళ్తారు. అలా ఓసారి కర్ణాటకలోని బీజాపూర్ ఉత్సవానికి మా అమ్మానాన్నలతో కలిసి వెళ్లా. ఇందులో భాగంగానే సరదాగా హెలికాప్టర్ ఎక్కా పైలట్ పక్కనే కూర్చున్నా. మిగిలిన అందరూ గాల్లో విహరిస్తూ చుట్టూ ఉన్న అందాలు చూస్తే.. నా దృష్టేమో పైలట్ డ్రస్ పై పడింది. నాకూ అలాంటి డ్రస్ ధరించాలని, విమానం నడపాలని అనిపించింది. చిన్న వయసు కదా.. విమానానికి సంబంధించి నా మనసులో మెదిలిన ప్రశ్నలన్నీ పైలట్ని ఎంతో ఆసక్తిగా అడిగా. సమాధానాలు తెలుసుకున్నాక పైలట్ కావాలన్న కోరిక నా మనసులో మరింత బలపడింది.. అంటూ నాటి జ్ఞాపకాలను, అనుభవాలను గుర్తు చేసుకుంది సమైరా.



**ఆ స్ఫూర్తితో..!....** మరి, పైలట్ శిక్షణ అంటే లక్షల్లో ఖర్చు పెట్టాలి. అది తమ స్థోమతకు మించిన పనే అయినా అమీన్ దంపతులు తమ కూతురి ఇష్టానికి ఏనాడూ అడ్డు చెప్పలేదు. పైసా పైసా కూడబెట్టి.. ఢిల్లీలో పేరు మోసిన విమానయాన సంస్థ ' వినోద్ యాదవ్ ఏవియేషన్ అకాడమీ'లో సమై చేర్చారు ఆమె తండ్రి ఇప్పటికే కర్ణాటకకు చెందిన ఏళ్ల తపేశ్ కుమార్ 25కే కమర్షియల్ పైలట్ లైసెన్స్ పొందారు. అతడినే స్ఫూర్తిగా తీసుకున్న సమైరా.. తాను కూడా అతనిలాగే పేరు తెచ్చుకోవాలనుకుంది. ఈ విధంగానే ఆరు థియరీ పరీక్షలకు గానూ. అయిదింటిని 17 ఏళ్లలోపే పూర్తిచేసింది. ఇక ఆఖరిదైన రేడియో ట్రాన్స్ మిషన్ ట్నలజీ పేపర్ పూర్తి చేయాలంటే 18 ఏళ్లు నిండాలన్న నిబంధన ఉంచబడింది.. ఈమధ్యే ఈ పరీక్షలో కూడా ఉత్తీర్ణత ఉంది. యువ పైలట్ తో తాజాగా కమర్షియల్ సైలట్ లైసెన్స్ అందుకుంది. ఆపై మహారాష్ట్రలోని బారామతిలో ఉన్న 'కార్వర్ ఏవియేషన్ అకాడమీ'లో చేరిన ఆమె పసితనంలోనే పైలట్ డ్రస్ మీద మనసుపడిన ఆమె.. ఇప్పుడు పైలట్‌గా వినువీధుల్లో ప్యాసింజర్, కాల్లో విమానాలను గమ్యస్థానాలకు చేర్చేందుకు సిద్ధమైంది.

## తిరుప్పావై
## 8వ పాశురము



కీళ్‌వానమ్ వెళ్ళెన్ఱు ఎరుమై
శిరువీడు
మేయ్‌వాన్ పరన్దనకాణ్
మిక్కుళ్ళ పిళ్ళైకళుమ్
పోవాన్ పోకిన్ఱారై పోˆగామల్
కాత్తు, ఉన్నై
క్కూవువాన్ వందు నిన్ఱోమ్,
కోదుకలముడైయ
పావాయ్ ! ఎళున్దిరాయ్
పాడిప్పఱైకొండు
మావాయ్ పిళన్దానై మల్లరై
మాట్టియ
దేవాదిదేవనై చ్చెన్ఱు నాం
శేవిత్తాల్
ఆవావెన్ఱారాయ్‌న్దు అరుళేలో
రెమ్బావాయ్

ఆకాశము తూర్పుదిక్కున తెల్లబడుచున్నది. గోపా లురు మేతమేయుట కొరకు గేదెలను వదిలినారు. పిల్లలు వనులు చేయడానికి వెళ్తున్నారు. వారిని నీ ఇంటిముందు నిన్ను పిలుచుటకు ఆసినాము. కేశియను రాక్షసుని నోటిని చీల్చిన, చాణూర మల్లుల జంటను చంపిన, సర్వదేవతలకు దేవుడైన వానిని, కృష్ణా అని పాటలు పాడి వ్రతమునకు కావలసిన ఖిపరఖి యను సాధనమును పొంది. మనమంతా కలిసి సేవించుదాం. అప్పుడు కృష్ణుడు అయ్యో, మీరే వచ్చితిరని మనపై జాలిపడి మన మంచిచెడ్డలు ఆలోచించి మనపై కృపచూపుతాడు. అనుచు వెలుపలి గోపికలు లోపల నిదు రించుచున్న మరొక గోపికను మేల్కొలుపుతున్నారు.

ఫలం: 'పర' జ్ఞానం కలుగుతుంది

**చెలి చిట్కా**

అర్టిఫిషీయల్ నగలు ధరించేవారు అలర్జీ వ్యాధికి గురికాకుండా వుండాలంటే నగలు అడుగుభాగాన లైట్‌కలర్ నెయిల్‌పాలిష్ రాసి ఆరిన తర్వాత ధరించండి.

# మేకప్‌తో నిద్రపోరాదు..




మేకప్ ఇది మనల్ని రోజంతా అందంగా కనిపించేలా చేసినా రాత్రి పడుకునే ముందు మాత్రం దీన్ని పూర్తిగా తొలగించక తప్పదు. లేదంటే వివిధ రకాల చర్మ సౌందర్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఐ మేకప్ విషయంలోనూ ఇది వర్తిస్తుందంటూన్నారు నిపుణులు. ఒక బద్ధకంతో కంటికి వేసుకున్న మేకప్ తొలగించకపోతే మాత్రం కళ్ల కింద నల్లటి వలయాలు, కంటికి సంబంధించిన ఇన్ఫెక్షన్లు తప్పవంటున్నారు. మరి, ఇంతకీ పడుకునే ముందు ఐ మేకప్ తొలగించుకోకపోతే ఎలాంటి సమస్యలొస్తాయి? దీన్ని సరైన పద్ధతిలో తొలగించుకోవడమెలా? తెలుసుకుందాం..
వివిధ పనుల రీత్యా అలసిపోయి ఇంటికి చేరుకోవడం, ఆలస్యమవడం. ఇలా కారణమేదైనా రాత్రయ్యేసరికి ఒక రకమైన బద్ధకం ఆవహిస్తుం టుంది. దీంతో ఏదో పైపైన మొహం కడిగేసుకొని మేకప్ సంగతి రేపు చూసుకుందాంలే అనుకుంటారు చాలామంది. అయితే ఈ అజాగ్రత్తే లేనిపోని కంటి సమస్యల్ని తెచ్చిపెడుతుందని చెబుతున్నారు నిపుణులు.

**చర్మ అలర్జీలు తప్పవు..** కంటి మేకప్ తొలగించుకోకుండా ఏదో పైపైన శుభ్రం చేసుకొని పడుకుంటుంటారు కొంతమంది అమ్మాయిలు. దీనివల్ల రాత్రి మనకు తెలియకుండానే కళ్లు దురద పుట్టచ్చు. నలపచ్చు దాంతో మేకప్ కళ్లలోకి చేరుతుంది. అలాగే అటు ఇటూ దొర్లే క్రమంలో దిండ్లు, బెడ్‌షిట్స్‌కి సైతం మేకప్ అంటుకుంటుంది. అక్కడి నుంచి చర్మం పైకి చేరి లేనిపోని ఇన్ఫెక్షన్లకు కారణమవు తుంది. కాబట్టి ఈ సమస్యలన్నీ తలెత్తకూడదంటే కాస్త ఓపిక చేసుకొని ఐ మేకప్‌ని తొలగించుకోవడం మంచిది.

**మస్కారా తొలగిస్తున్నారా? ...**కనురెప్పల్ని తీర్చి దిద్దుకోవడానికి, వాటిని వంపులు తిరిగేలా చేయడానికి మస్కారా వాడడం మనకు అలవాటే అయితే ఇది రెప్పలకు మందంగా అంటుకొని.. వాటిని అలాగే బిగుసుకుపోయేలా చేస్తుంది. తద్వారా కనుర్పెల్లోని నూనె గ్రంథులు మూసుకుపోతాయి. ఇక రాత్రంతా కూడా మస్కారా పెట్టుకొని ఉండడం వల్ల రెప్పలకు తేమ అదక అవి తమ సహజత్వాన్ని కోల్పోతాయి. పెళుసుబారిపోయి తెగిపోయే ప్రమాదమూ లేకపోలేదు. ఇదిలాగే కొనసాగితే కనురెప్పలు క్రమంగా పల్చబడి కంటి అందం దెబ్బ తిం టుంది. కాబట్టి రాత్రి ఇంటికి చేరుకున్న తర్వాత మస్కారాను పూర్తిగా తొలగించుకోవడం మంచిది.

**నల్లటి వలయాలొస్తాయ్ !** రోజంతా అలసి పోయిన శరీరం రాత్రి పడుకున్నప్పుడు విశ్రాంతి తీసుకున్నట్లే. కళ్లూ రాత్రిపూట రిలాక్స వుతాయి. ఈ క్రమంలో కళ్ల చుట్టూ ఉండే చర్మకణాలు యాక్టివేట్ అయి అక్కడ చర్మాన్ని రిపేర్ చేసుకుంటాయి. అయితే రాత్రి పూట మేకప్ తొలగించకుండా అలాగే పడుకోవడం వల్ల దీనిలోని రసాయనాలు ఈ కణాలు పనితీరును అడ్డుకుంటాయి. తద్వారా కళ్ల కింద నల్లటి వలయాలు, కంటి చుట్టూ వాపు.. వంటి సమస్యలొస్తాయి. ఫలితంగా చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు అలుముకుంటాయి. కాబట్టి రాత్రి పూట కల్లకు వేసుకున్న మేకప్ తొలగించి వాటికి కాస్త సాంత్వన ఇవ్వడం మంచిదంటున్నారు నిపుణులు.

# అందాల కోటల బ్యాగులు







రాజుల గత వైభవ చిహ్నంగా మిగిలిన ప్రాచీన కట్టడాలు, పిల్లల కథల్లో అందమైన కోటలూ... వీటి గురించి విన్నప్పుడూ చూసినప్పుడూ గొప్ప అనుభూతి కలుగుతుంది. దాన్ని మనసులో దాచుకోగలం కానీ, సదా కళ్లముందు ఉంచుకోవడం కష్టమే! కానీ అవే భవంతులు అందమైన బ్యాగులుగా మారిపోయి, మనవెంటే ఇదిగో, ఇది అటువంట ి ప్రయత్నమే.బ్యాగంటే మనకు తెలిసినంతవరకూ మూడు ఖాళీలు, నాలుగు అరలూ, ఇతర సౌకర్యాలతో తయారుచేస్తారు. కానీ ఇవి పూర్తిగా భిన్నం. ప్రపంచంలోని అందమైన కట్టడా స్ఫూర్తితో ఈ ఆర్కిటెక్చర్ బ్యాగ్స్ ని రూపొందించారు కొందరు డిజైన్లు. ఆ పాలరాతి అందాలనీ వాటికి అద్దిన బంగారు తాపడాలనీ, కట్టడంలోని నిర్మాణ కౌశలనీ ఈ బ్యాగులపైనా అంతే అందంగా ప్రదర్శించారు. చూడండి ఎంత సొగసుగా ఉన్నాయో..!









# గోధుమ మిఠాయి



కావలసినవి : గోధుమ పిండి- ఒకటిన్నర కప్పు, పాల పొడి-కప్పు, నెయ్యి-టేబుల్‌స్పూన్, వేడి పాలు-ముప్పావు కప్పు, బేకింగ్ పౌడర్- అర చెంచా, నూనె-వేయించేందుకు సరిపడా, పంచదార-2 కప్పులు, యాలకులు-3, జీడిపప్పు,బాదం, పిస్తా పలుకులు-పావు కప్పు.

తయారీ : వెడలానపటి గిన్నెలో గోధుమ పిండి, పాలపొడి, బేకింగ్ పౌడర్ వేసి, వేడి పాలతో కలపాలి. బాగా కలిపి, పిండి మెత్తగా అయ్యిందనుకున్నాక మందమైన చపాతీలా ఒత్తుకో వాలి. సీసా మూత సాయంతో చిన్న చిన్న వృత్తాల్లా కట్ చేయాలి. వీటిని కాగుతున్న నూనెలో బంగారు రంగు వచ్చే వరకూ వేయించాలి. అడుగు భాగం మందంగా ఉన్న పాత్రలో పంచదార, యాలకులు, రెండు కప్పుల నీళ్లు పోసి.. రెండు నిమిషాలు మరిగించి దించాలి. వేగిన సర్కిల్స్‌ను ఈ పాకంలో వేసి, రెండు గంటలు నాననివ్వాలి. వాటి మీద డ్రైఫ్రూట్స్ పలుకులు చల్లితే సరి రుచికరమైన గోధుమ మిఠాయి రెడీ.


# మొటిమల్ని తగ్గించే జామాకు..

పర్యావరణ కాలుష్యం, మారుతున్న జీవ శైలి, ఆహారపు అలవాట్ల కారణంగా ముఖంపై గీతలు, నల్లమచ్చలు ఏర్పడుతున్నాయి. వీటిని దూరం చేయడంలో జామాకు బాగా పనిచేస్తుంది. జామాకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు మొటిమల్ని తగ్గించడంలో సాయపడతాయి. ఇందుకు గుప్పెడు జామాకుల్ని తీసుకుని మిక్సీ పట్టుకోవాలి. రసం తీసి దానికి రెండు చెంచాల ఆవుపాలు కలిపి ముఖానికి పట్టించాలి. ఇది సెబమ్ ఉత్పత్తినే కాదు, మొటిమలతో వచ్చే వాపునీ తగ్గిస్తుంది. గంటల తరబడి కంప్యూటర్ల ముందు కూర్చున్న వారిలో నీలికాంతి వల్ల ముఖంపై పిగ్మెంటేషన్ ఏర్పడుతుంది. నల్లగా మారు తుంది. ఆ నలుపు తగ్గాలంటే నాలుగు జామాకుల్ని ఒక గిన్నెనీటిలో వేసి మరిగించాలి. ఆ నీటితో ముఖాన్ని కడిగితే సరి. ఇలా వారానికి మూడుసార్లు చేస్తే చర్మం కాంతిమంతంగా కనిపిస్తుంది.



# శీతకాలంలో నలుగే నవ్యంగా..

శీతకాలం వచ్చిందంటే చాలు... చర్మం పొడిబారడం, పొట్టురాలడం వంటి ఎన్నో సమస్యలు ఎదురవుతాయి. వాటిని తగ్గించుకోవడానికి మాయిశ్చరైజర్ రాస్తే మాత్రమే సరిపోదు. సబ్బులు, బా వాష్ల వాడకమూ తగ్గించాలి. బదులుగా మన పూర్వీకులు వాడే నలుగు పెట్టుకోవచ్చు. అయితే, ఇప్పుడు ఇవి కొత్తగా ఉబ్బన్ పౌడర్ పేరుతో రకాలెన్నో మార్కెట్లోకి వచ్చాయి. కానీ, మనం ఇంట్లోనే చేసుకోవచ్చు. మూడు టేబుల్ స్పూన్ల సెనగపిండికి చెంచా పెసరపిండి, కాస్త చందనం పొడి, పావు కప్పు పాలు కలిపి మెత్తని పేస్ట్ చేసుకోవాలి. ముందుగా ఒంటికి నువ్వుల నూనె రాసి ఆపై ఈ మిశ్రమంతో నలుగు పెడితే సరి. ఇది చర్మానికి తేమనందించడమే కాదు... హైపర్ పిగ్మెంటేషన్ సమస్య తగ్గుతుంది. రెండు స్పూన్ల చందనం, చెంచా బాదం పొడి ఒక టేబుల్ స్పూన్ తేనె, చెంచా పాలు కలిపి... ముఖానికి రాయండి. ఆపై మృదువుగా చేస్తే కనీసం పది నిమిషాలైనా మర్దన సరి. ఆపై గోరువెచ్చని నీళ్లతో కడిగేసి మాయిశ్చరైజర్ రాయండి. పొదరడం తగ్గుతుంది. చర్మమూ కాంతి మంతంగా కనిపిస్తుంది. పావుకప్పు పాలల్లో మూడు స్పూన్ల పెసరపిండి, చెంచ సెనగపిండి, కొద్దిగా గులాబీ రేకల పొ టేబుల్ స్పూన్ తేనె, కాస్త నిమ్మరసం కలిపి... నలుగుపెట్టండి. ఇది చర్మం తాజాగా ఉండేలా చేయడమే కాదు..



సి.రాజ్యలక్ష్మి
హైద్రాబాద్

# పాలు తాగుతుంటే తేన్పులా..


పిల్లలు మొదటి ఆరు నెలలు తల్లి పాల మీదే ఆధారపడతారు. కొన్ని సందర్భాల్లో తల్లికి పాలు ఎక్కువగా ఉత్పత్తవుతాయి. ఇలాంటప్పుడు పిల్లలు కూడా గబాగాబా పాలు తాగుతుంటారు. కొన్ని సందర్భాల్లో తల్లి ఆహారంలో లోపం ఉన్నట్లయితే పాలు తక్కువగా వస్తుంటాయి. ఇలాంటప్పుడు పాలు సరిపోకనఖాళీ రొమ్మునే సక్ చేస్తుంటారు. ఈ క్రమంలో ఎక్కువ గాలి పొట్టలోకి చేరుతుంది. మరికొన్ని సందర్భాల్లో పాపాయిని బుజ్జిగించ డానికి తేనె పీకను ఉపయోగిస్తుంటారు. ఈ పీక పెట్టినప్పుడు కూడా గాలిని మింగుతుంటాపా పాపల విషయంలో ఇలాంటి పరిస్థితులు ఉన్నాయోమే పరిశీలించుకోవాలి. ఇలా పొట్టలో గ్యాస్ ఎక్కువైనప్పుడు తేన్పుల ద్వారా గాలి బయటకు వెళుతుంది. దీనివల్ల బేబీకి కాస్త ఉపశమనం కలుగుతుంది. అయితే ఇలాంటి సమస్య ఉన్నప్పుడు పాపలను ఒక పక్కకు తిప్పి పడుకోబెట్టడం లేదా భుజం మీద వేసుకొని బర్పింగ్ చేయడం.. వంటి పద్ధతులు పాటించాలి. ఫలితంగా గాలి బయటికి వెళ్లిపోతుంది. అప్పటి సమస్య తగ్గుముఖం పట్టక పోతే తల్లి తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా స్పైసీ ఫుడ్‌కి దూరంగా ఉండడం. బాగా ఉడికించిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం వంటివి చేయాలి.

# రంగవల్లి

రంజిత జి.



20 చుక్కలు 2 వరుసలు, 2 వరకు సరిచుక్కలు



15 చుక్కలు 8 వచ్చే వరకు మధ్య చుక్క

## ముగ్గులకు ఆహ్వానం

**మా చిరునామా**

ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.
e mail: cheli@vaartha.com

# 'గేమ్ ఛేంజర్'తో రామ్ చరణ్‌కు జాతీయ అవార్డు

## డల్లాస్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సెన్సేషనల్ డైరెక్టర్ సుకుమార్



**గ్లోబల్ స్టార్** రామ్ చరణ్, ఎస్.శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'గేమ్ చేంజర్'జనవరి 10న విడుదల కాబోతోంది. సంక్రాంతికి రాబోతోన్న ఈ సినిమాను అనిత సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మించారు. ఈ మూవీలో రామ్ చరణ్ సరసన కియారా అద్వాణీ హీరోయిన్‌గా నటించారు. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఛరిష్మా డ్రీమ్స్ రాజేష్ కల్లెపల్లి ఆధ్వర్యంలో డల్లాస్‌లో గ్రాండ్‌గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుకుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో.. గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ మాట్లాడుతూ నా నుంచి సోలో ఫిల్మ్ వచ్చి ఐదేళ్లు అవుతోంది. ఇది నాకు చాలా ప్రత్యేకమైన సినిమా. ఈ మూవీ ఏ ఒక్కర్నీ నిరాశ పర్చదు. ఏం సాధించాలన్నా సహనం ఉండాలి. పుష్ప 2తో సుకుమార్ అద్భుతమైన విజయాన్ని అందుకున్నారు. సుకుమార్ మా ఈ వెంట్‌కు వచ్చి మాట్లాడటం ఆనందంగా ఉంది. దిల్ రాజుతో పని చేయడం ఆనందంగా ఉంది అని అన్నారు.

సెన్సేషనల్ డైరెక్టర్ సుకుమార్ మాట్లాడుతూ.. ఓవర్సీస్ ఆడియెన్స్ తెలుగు సినిమాల్ని ఎక్కువగా ఆదరిస్తుంటారు. దిల్ రాజు నాకు ఫస్ట్ ఛాన్స్ ఇచ్చాడు. నన్ను నిలబెట్టినందుకు దిల్‌రాజు రుణం ఎప్పటికీ తీర్చుకోలేను. నేను క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు తమన్ సాయం చేశాడు. కానీ అది నేను వాడుకోలేకపోయాను. చిరంజీవితో కలిసే ఈ గేమ్ చేంజర్ చూశాను. ఫస్ట్ హాఫ్ అద్భుతం.. ఇంటర్వెల్ బ్లాక్ బస్టర్.. సెకండాఫ్‌లో ఫ్లాష్ బ్యాక్ గూస్ బంప్స్, ఫినామినల్.. జెంటిల్మెన్, భారతీయుడు చిత్రాలను ఎంతగా ఎంజాయ్ చేశానో మళ్లీ అంతే ఎంజాయ్ చేశాను. గేమ్ చేంజర్ క్లైమాక్స్‌లో రామ్ చరణ్ నటనకు జాతీయ అవార్డు పక్కాగా వస్తుంది అని అన్నారు.

స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు మాట్లాడుతూ. డల్లాస్‌లో ఈవెంట్ గురించి రాజేష్‌తో మాట్లాడాం. అద్భుతంగా ఆర్గనైజ్ చేశారు. శంకర్ నిర్మించిన వైశాలి మూవీని తెలుగులో రిలీజ్ చేశాను. అలా శంకర్‌తో జర్నీ చేస్తున్న మేం ఇలా గేమ్ చేంజర్‌ను నిర్మించాం. మా కో డైరెక్టర్ గారి ద్వారా శంకర్‌మాతో సినిమా చేయాలని, తెలుగు సినిమా చేయాలని అనుకుంటున్నారని తెలిసింది. అప్పుడే ఆర్‌ఆర్‌ఆర్ షూట్‌లో రామ్‌చరణ్ ఉన్నారు. అప్పుడు ఈ కథ ఆయనకు చెప్పడం, నచ్చడం అలా జర్నీ మొదలైంది. మా బ్యానర్లో ఇది 50వ సినిమా. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ వల్లే ఈ సినిమా ఈ స్థాయికి వచ్చింది. శంకర్ గారి పాటలు, ఫైట్లు సెల్ ఫోన్‌లలో చూస్తే ఫీలింగ్ రాదు. వాటిని బిగ్ స్క్రీన్‌పైనే చూడాలి. ప్రతీ సాంగ్‌ను శంకర్ అద్భుతంగా డిజైన్ చేసుకుంటారు. రామ్ చరణ్, సూర్యకి మధ్య జరిగే సీన్లు నెక్ట్స్ లెవెల్లో ఉంటాయి.

తమన్ మంచి సంగీతాన్ని ఇచ్చాడు.నా వెన్నంటి ఉండి నడిపిస్తున్న టీంకు థాంక్స్. ఓ తెలుగు సినిమాకు ఇలా మొదటి సారిగా ఇక్కడ ఈవెంట్ నిర్వహించి గేమ్ చేంజర్‌తో.. గేమ్ చేంజ్ చేశాం. ఈ సంక్రాంతికి గేమ్ చేంజర్ పెద్ద హిట్ కాబోతోంది. గేమ్ చేంజర్‌తో పాటుగా సంక్రాంతికి వస్తున్నాం తీసుకురమ్మని చిరంజీవి, రామ్ చరణ్ సపోర్ట్ ఇచ్చారు. బాలయ్య బాబు డాకు మహారాజ్ చిత్రం కూడా రాబోతోంది. పండుగకు రాబోతోన్న అన్ని చిత్రాలు సూపర్ హిట్ అవ్వాలి అని అన్నారు.

స్టార్ డైరెక్టర్ ఎస్.శంకర్ మాట్లాడుతూ నేను ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉన్నాను. ఇక్కడకు రావాలా? వద్దా? అనుకున్నాను. కానీ మీ అందరి కోసం వచ్చాను. పోకిరి, ఒక్కడు లాంటి మాస్ మసాలా ఎంటర్టైనర్ చేయాలని అనుకున్నాను. అలాంటి ఓ సినిమానే గేమ్ చేంజర్. గవర్నమెంట్ ఆఫీసర్, పొలిటీషియన్ మధ్య వచ్చే ఘర్షణ, వార్ మీదే ఈ చిత్రం ఉంటుంది. రామ్ చరణ్‌ఎంతో సటిల్డ్‌గా నటించారు. కాలేజ్ లుక్‌లో చాలా ఫైర్ ఉంటుంది. పంచెకట్టులో అప్పన్నగా అద్భుతంగా నటించారు. సాంగ్స్‌లో అదిరిపోయే స్క్రీన్ ప్రెజెన్స్, అద్భుతమైన డ్యాన్స్‌లతో రామ్ చరణ్ మెస్మరైజ్ చేశారు. అంజలి న్యాచులర్ యాక్టర్. సర్ ప్రైజ్ అండ్ షాకింగ్‌గా ఆమె పాత్ర ఉంటుంది. శ్రీకాంత్ గారు, బ్రహ్మానందం, సునీల్,వెన్నెల కిషోర్ ఇలా చాలా మంది సినిమా కోసం పని చేశారు. తెలుగు సినిమాలో తెలుగు మ్యూజిక్ డైరెక్టర్ ఉండాలని అనుకున్నాను. రెహమాన్‌గారే నా సినిమాలకు సంగీతాన్ని ఇస్తుంటారు. తమన్‌మీద చాలా బాధ్యత, ఒత్తిడి ఉండేది. కానీ ఆయన అద్భుతమైన పాటల్ని ఇచ్చారు. సోషియో, పొలిటికల్, మాస్ ఎంటర్టైనర్‌గా గేమ్ చేంజర్ రాబోతోంది అని అన్నారు.

మ్యూజిక్ డైరెక్టర్ .తమన్ మాట్లాడుతూ,శంకర్‌తో పని చేసే ఛాన్స్ వస్తుందని నేను అనుకోలేదు. పైగా రామ్ చరణ్, శంకర్ కాంబోలో నాకు ఛాన్స్ వస్తుందని అస్సలు అనుకోలేదు. ఇవన్నీ అనుకుంటే.. గేమ్ చేంజర్ అని టైటిల్ పెట్టడంతో మరింత ప్రెజర్ పెరిగింది. ఈ సంక్రాంతికి మూడు చిత్రాలు వస్తున్నాయి. అన్నీ పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

చరిష్మా డ్రీమ్స్ రాజేష్ కల్లెపల్లి మాట్లాడుతూ ఇలా అమెరికాలో ఈవెంట్ చేయడం ఇదే మొదటి సారి. రామ్ చరణ్, శంకర్ ఇలా అందరూ మన కోసం వచ్చారు. ఈ సినిమాను పెద్ద హిట్ చేయాలి అని అన్నారు. నిర్మాత అనిల్ సుంకర మాట్లాడుతూ,'ఓ తెలుగు సినిమా ఈవెంట్ డల్లాస్‌లో జరగడం ఇదే మొదటి సారి. రామ్ చరణ్ ఇక్కడకు వచ్చారు. ఇక డల్లాస్‌లో ఈవెంట్లు జరుగుతుంటాయి. దానికి ఇదే ప్రారంభం. శంకర్ సినిమాలంటే మాకు ప్రాణం. శంకర్ మా అందరికీ స్ఫూర్తి'అన్నారు.

వెర్సటైల్ యాక్టర్ ఎస్.జె.సూర్య మాట్లాడుతూ రామ్ చరణ్ రియల్ కింగ్. బిహేవియర్, డ్యాన్స్, స్టైల్, యాక్టింగ్ ఇలా అన్నింట్లో రామ్ చరణ్ కింగ్.'గేమ్ చేంజర్' అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది అని అన్నారు.

## వన్ ఇయర్ సెలబ్రేషన్స్ జరుపుకుంటున్న 'సలార్' పార్ట్ 1 సీజ్ ఫైర్



**రెబెల్ స్టార్** ప్రభాస్ సెన్సేషనల్ మూవీ "సలార్, పార్ట్ 1 సీజ్ ఫైర్' వన్ ఇయర్ సెలబ్రేషన్స్ జరుపుకుంటోంది. ఈ సినిమా గతేడాది డిసెంబర్ 22న ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా విడుదలైంది. భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకొచ్చిన "సలార్, పార్ట్ 1 సీజ్ ఫైర్' వరల్డ్ వైడ్ బాక్సాఫీస్ వద్ద దాదాపు 700 కోట్ల రూపాయల వసూళ్లు సాధించింది. ఈ సినిమా కేవలం 6 రోజుల్లోనే రూ.500 కోట్ల వసూళ్ల క్లబ్ లో చేరడం విశేషం. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో ఈ సినిమా 300 రోజులు కంటిన్యూగా ట్రెండింగ్‌లో కొనసాగి కొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. ఈ సినిమాలో ప్రభాస్ చేసిన భారీ యాక్షన్ ఎపిసోడ్స్, ఓవరాల్ పర్ ఫార్మెన్స్, స్క్రీన్ ప్రెజెన్స్, ఛరిష్మా ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేశాయి.

"సలార్, పార్ట్ 1 సీజ్ ఫైర్' రిలీజై ఏడాది పూర్తయిన సందర్భంగా సోషల్ మీడియాలో ఈ సినిమా పోస్టర్స్ సందడి చేస్తున్నాయి. "సలార్, పార్ట్ 1 సీజ్ ఫైర్' సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించారు. శృతి హాసన్ హీరోయిన్ గా నటించింది. హోంబలే ఫిలింస్ బ్యానర్‌లో నిర్మాత విజయ్ కిరగందూర్ ఈ చిత్రాన్ని నిర్మించగా..భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా దర్శకుడు ప్రశాంత్ నీల్ రూపొందించారు. ప్రస్తుతం "సలార్ 2, శౌర్యంగపర్వ' చిత్రీకరణ జరుపుకుంటోంది.

## 'డ్రింకర్ సాయి' నుంచి లిరికల్ సాంగ్ రిలీజ్




**ధర్మ, ఐశ్వర్య శర్మ** హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "డ్రింకర్ సాయి'. బ్రాండ్ ఆఫ్ బ్యాడ్ బాయ్స్ అనేది ఈ చిత్ర ట్యాగ్ లైన్. ఈ చిత్రాన్ని ఎవరెస్ట్ సినిమాస్, స్మార్ట్ స్క్రీన్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్‌పై బసవరాజు శ్రీనివాస్, ఇస్మాయిల్ షేక్, బసవ రాజు లహరిధర్ నిర్మిస్తు న్నారు. కొన్ని వాస్తవ ఘటనల ఆధారంగా దర్శకుడు కిరణ్ తిరుమలశెట్టి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. 27న ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈరోజు "డ్రింకర్ సాయి' నుంచి 'నువ్వు గుద్దితే'' లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు.శ్రీ వసంత్ కంపోజ్ చేయగా, చంద్రబోస్ లిరిక్స్ అందించారు. జెస్సీ గిఫ్ట్ పాడారు.



న్యూ లుక్
కటే శర్మ

**శ్రీ నారసింహా చిత్రాలయం** బ్యానర్‌పై నరేష్ వర్మ ముద్దం దర్శకత్వంలో, ప్రమోద్ దేవా, రణధీర్, కీర్తన స్వర్గం ముస్కాన్ రాజేందర్ హీరోహీరోయిన్లుగా "మర్రిచెట్టు కింద మనోళ్ళు' మూవీ సారథి స్టూడియోలో పూజ కార్యక్రమంతో ప్రారంభమైంది. సీనియర్ నటుడు బాబు మోహన్ నటీనటులపై క్లాప్ కొట్టారు. ఆర్టిస్టు నాగ మహేష్. కెమెరా స్విఛాన్ చేశారు. థర్టీ ఇయర్స్ పృథ్వీ, రాజీవ్ కనకాల, తెలుగు ఫిలించాంబర్ అధ్యక్షులు దామోదర ప్రసాద్, నిర్మాత సీ కళ్యాణ్, టీ ఎం ఏ ఏ ప్రెసిడెంట్ రష్మీ ఠాగుర్ చిత్ర ప్రారంభోత్సవంలో పాల్గొని చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నటుడు బాబుమోహన్ మాట్లాడుతూ.. "బ్యానర్, టైటిల్, డైరెక్టర్.. ఇలా ఈ సినిమాకు అన్నీ పవర్ ఫుల్‌గానే ఉన్నాయి. బ్యానర్ నారసింహుడి పవర్‌ఫుల్ రూపాన్ని చూపించడం సినిమాపై పాజిటివ్ పెంచుతుంది. "మర్రిచెట్టు కింద మనోళ్ళు' చాలా మంచి టైటిల్. నేను కూడా ఈ సినిమాలో నటిస్తున్నాను. ఈ సినిమామంచి హిట్ అవుతుందని నమ్మకం ఉంది. చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్'. అని అన్నారు.



దర్శకుడు నరేష్ వర్మ ముద్దం మాట్లాడుతూ, "ప్రతిఒక్కరిని అలరించే విధంగా ఒక మంచి సబ్జెక్టుతో చేస్తున్నచిత్రమిది. "మర్రిచెట్టు కింద మనోళ్ళు' టైటిల్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. ప్రారంభానికి ముందే ఈ సినిమా జనాల్లోకి వెళ్లిపోయింది. ఈ సినిమాను సపోర్టు చేసి, ఆదరించాలని అందరిని కోరుకుంటున్నాన్'అన్నారు. థర్టీ ఇయర్స్ పృథ్వీ మాట్లాడుతూ,"ఈ సినిమా ప్రారంభోత్సవానికి నా తోటి సీనియర్ నటుడు బాబు మోహన్ వంటి వారితో కలిసి పాల్గొనడం ఆనందంగా ఉంది. ఈ సినిమా అద్భుత విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను. చిత్రయూనిట్ అందరికి ఆల్ ది బెస్ట్'. అని అన్నారు. సహ నిర్మాత ఆకుల రిషేంద్ర నరసయ్య మాట్లాడుతూ,"యువతకు సరైన దిశ నిర్దేశం చేసే సబ్జెక్ట్ ఇది. ఇప్పటికే ఈ సినిమా పబ్లిక్ లోకి వెళ్ళిపోయింది. ఇందులో మా కొడుకు ప్రమోద్ దేవా ఒక హీరోగా నటిస్తున్నాడు. సినిమా ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులందరికి ధన్యవాదాల్లు'.అని అన్నారు. సహ నిర్మాత బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ, "మర్రి చెట్టు తెలియని వారు ఉండరు. మర్రి చెట్టు కాన్సెప్టుతో రానున్న ఈ సినిమా అందరిని అలరించడం ఖాయం. ఇండస్ట్రీలో ఒక మంచి సినిమాగా నిలబడే దమ్మున్న సబ్జెక్టు ఇది. వరుసగా సినిమాలు చేస్తున్నాము. ఈ సినిమా ప్రారంభోత్సవానికి వచ్చిన అతిథులకు ధన్యవాదాలు. పాజిటివ్ వేవ్‌తో ఈ సినిమా సూపర్ హిట్ అవ్వడం ఖాయమ్'.అని అన్నారు. ఘర్షణ శ్రీనివాస్ మాట్లాడుతూ.. "దర్శకుడు నరేష్ వర్మ మంచి కాన్సెప్టుతో సినిమా చేస్తున్నాడు. సినిమా భారీ హిట్ కావాలని కోరుకుంటున్నాన్'. అని అన్నారు.

హీరోలు ప్రమోద్ దేవా, రణధీర్ మాట్లాడుతూ, "ఇలాంటి క్రేజీ ప్రాజెక్టులో అవకాశం రావడం ఆనందంగా ఉంది. దర్శకుడు నరేష్‌వర్మకు కృతజ్ఞతలు. తల్లిదండ్రులు చూపిన బాటలో నడుస్తూ వారి ఆశలు నిజం చేస్తాం"అన్నారు. హీరోయిన్లు కీర్తన స్వర్గం ముస్కాన్ రాజేందర్ మాట్లా డుతూ, "కెరీర్‌కు హెల్ప్ అయ్యే సినిమా అని ఖచ్చితంగా చెప్పగలను. ఈ అవకాశం ఇచ్చిన దర్శకుడు, నిర్మాతలకు కృతజ్ఞతలు" అని అన్నారు.

## సుమంత్ ప్రభాస్, రెడ్ పప్పెట్ 'ప్రొడక్షన్స్ నెం1' ఫస్ట్ షెడ్యూల్ పూర్తి



**తన తొలి మూవీ** మేం ఫేమస్‌తో లీడ్ యాక్టర్, దర్శకుడిగానూ మంచి గుర్తింపు తెచ్చుకున్న సుమంత్ ప్రభాస్ హీరోగా తన రెండో మూవీతో రాబోతున్నారు. ఈ కొత్త మూవీ రెడ్ పప్పెట్ ప్రొడక్షన్స్ మేడిన్ వెంచర్. ... ప్రొడక్షన్స్ షార్ట్ ఫిల్మ్‌లతో పాపులరైనా సుభాష్ చంద్ర దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రం ఫస్ట్ షెడ్యూల్ షూటింగ్ పూర్తి చేసుకుంది. ఫస్ట్ షెడ్యూల్‌ని రేలంగి, వేల్పూరి, భీమవరంలోని బ్యూటీఫుల్ లోకేషన్స్ లో షూట్ చేశారు.

ఈ యూత్‌ఫుల్ మ్యూజికల్ రొమాంటిక్ కామెడీ బిగ్ స్క్రీన్స్‌కు సరికొత్త ఎక్స్ పీరియన్స్ తీసుకువస్తుంది.

ఈ చిత్రంతో నిధి ప్రదీప్ హీరోయిన్ గా పరిచయం అవుతోంది. జగపతి బాబు మేజర్ రోల్ పోషిస్తున్న ఈ చిత్రంలో రాజీవ్ కనకాల, హర్షవర్ధన్, సుదర్శన్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, వైవా రాఘవ్, రీను రోహిత్ కృష్ణ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు.

ఈ చిత్రానికి సాయి సంతోష్ సినిమాటోగ్రఫీని, నాగ వంశీ కృష్ణ సంగీతం అందిస్తున్నారు, ప్రొడక్షన్ డిజైనర్ ప్రవల్య, ఎడిటర్ అనిల్ కుమార్ పి. నటీనటులు: సుమంత్ ప్రభాస్, నిధి ప్రదీప్, జగపతి బాబు, రాజీవ్ కనకాల, హర్షవర్ధన్, సుదర్శన్, రాజ్ కుమార్ కసిరెడ్డి, వైవా రాఘవ్, రీను,రోహిత్ కృష్ణ తది తరులు.

## సురేష్ గోపి, అనుపమ పరమేశ్వరన్ 'జానకి వెర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'

**నూవర్ స్టార్** సురేష్ గోపి అనుపమ పరమేశ్వరన్ ముఖ్య పాత్రల్లో కాస్మోస్ ఎంటర్టైన్మెంట్స్ పై జె. ఫణీంద్ర కుమార్ నిర్మాతగా ప్రవీణ్ నారాయణ దర్శకత్వంలో వస్తున్న యదార్థ సంఘటనల ఆధారంగా వాస్తవిక దృక్పథ కోణంలో తీసిన సినిమా జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ (జె.ఎస్.కె). బైజు సందోష్, మాధవ్ సురేష్ గోపి, దివ్య పిళ్లయి, అస్కర్ అలీ ఇతర ముఖ్య పాత్రలు పోషించారు. ఇంటెన్స్ కోర్టు డ్రామాగా ఈ చిత్రాన్ని నిర్మించారు. అనుపమ పరమేశ్వరన్ సినిమాలో జానకి పాత్రలో నటిస్తోంది. యదార్థ సంఘటన ఆధారంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో జానకి పై జరిగిన అన్యాయాన్ని కోర్టులో ఎలా ఎదుర్కొంది అన్న అంశాన్ని ఇంటెన్స్ డ్రామాగా నిర్మించారు. ఈ కేసును వాదించే లాయర్ పాత్రలో సూపర్ స్టార్ సురేష్ గోపి నటించారు. ఈ సినిమాని ఫిబ్రవరిలో విడుదల చేస్తామని మూవీ మేకర్స్ తెలిపారు.



## 'క్రావెన్‌గా మారడం గురించి టేలర్ జాన్సన్'

**వరల్డ్ లోనే** మోస్ట్ హ్యాండ్సం మ్యాన్ అయిన టేలర్ జాన్సన్ తన ఫ్యాన్స్ తో మాట్లాడుతూ, తను క్రావెన్ ది హంటర్ అనే సినిమా కోసం, తనను తాను ఎలా మార్చుకున్నాడో వివరంగా చెప్పాడు. అక్కడ ఉన్న మోస్ట్ ఫ్యామస్ యాక్టర్స్ అందరిలోకీ, టేలర్ జాన్సన్ ఒకడు అని నిస్సందేహంగా చెప్పొచ్చు. అలానే అతను క్రావెన్ అనే రోల్ కోసం ఫిజికల్ గా ఎలా ట్రాన్స్ఫర్మ్ అయ్యాడో చూస్తే, అతని ఫిట్నెస్ లెవెల్ ఏ రేంజ్ లో ఉందో ఎవ్వరికైనా అర్థం అవుతుంది.

2024 లో ప్రస్తుతం ఉన్న అందరిలోకీ మోస్ట్ హ్యాండ్సమ్ మ్యాన్‌గా పేరు తెచ్చుకుని, హాలీవుడ్ హార్ట్ థ్రాబ్ అయిపోయాడు టేలర్ జాన్సన్. ఎన్నో కఠినమైన వ్యాయామ నియమాలు పాటించి, స్ట్రిక్ట్ డైట్ రోటీన్ తో ఆకట్టుకునే ఫిజిక్‌తో పాటుగా చాలా ఎట్రాక్టివ్‌గా మారాడు. అతనికి ఫిట్నెస్ మీద ఉన్న ఆసక్తి కారణంగా, మార్వెల్ క్యారక్టర్ అంత బాగా రూపొందింది. ఈ మధ్య అతనితో జరిగిన మీడియా ఇంటరాక్షన్‌లో, ఆర్ రేటెడ్ స్టోరీ కోసం, తను ఎంత కష్ట పడ్డాడో చెప్పాడు. క్రావెన్ రోల్ కి ఉన్న ఫిజిక్ కోసం, నేను డేవిడ్ కింగ్స్ బరీ అనే ట్రైనర్, నేట్ ష్మిత్ అనే న్యూట్రిషనిస్ట్ హెల్ప్ తీసుకున్నాను. కామిక్స్‌లో చూస్తే, క్రావెన్ చాలా పెద్ద వాడిలా కనిపిస్తాడు. అందు వల్ల, ఆ పాత్రకు మజిల్స్ ఎక్కువగా పెంచాల్సి వచ్చింది. కామిక్‌బుక్స్‌లో చూసిన క్రావెన్ క్యారక్టర్‌నే, ఆడియన్స్ అందరూ స్క్రీన్ మీద చూడాలనుకుంటారు. అలా ఉండాలి అంటే ఏం చేయాలో ఆలోచిస్తే, ఆ కాస్ట్యూమ్‌కి కరెక్ట్‌గా సెట్ అవ్వాలి అంటే, బాడీ ట్రాన్స్ఫర్మ్ చేయాలని డిసైడ్ అయ్యాను. కానీ, ఇదేమీ అంత సులభమైన పని కాదు. కొన్ని సంవత్సరాల పాటుగా జరిగే పనిని, మేము కేవలం ఆరు నెలలలో చేశాం! అని చెప్పాడు టేలర్ జాన్సన్.



ఆ తర్వాత, అతని ట్రైనర్ కింగ్స్ బరీ మాట్లాడుతూ, ట్రేలర్ జాన్సన్ చాలా త్వరగా మజిల్ బిల్డ్ చేసుకుంటూ వచ్చారు. రోజు రోజుకీ, షూటింగ్ సమయంలో, ఒక లొకేషన్ నుంచి ఇంకొక లొకేషన్‌కు, మొబైల్ జిమ్ ను ఉపయోగించే వాళ్ళం. వారానికి ఐదు సార్లు, ఆయన వెయిట్ ట్రైనింగ్‌లో ఉండేవారు. అప్పుడు చాలా ఛాలెంజెస్‌ను ఫేస్ చేశాం.. రోజు రోజుకీ మాకు కొంచెం టెన్షన్ ఉండేది గానీ, ఎక్కువ ట్రైనింగ్ వల్ల కూడా మజిల్ డ్యామేజ్ అవుతుంది అని, కొన్ని ప్రత్యేకమైన వర్కౌట్స్ మాత్రమే చేసే వాళ్లం. అని చెప్పుకు వచ్చాడు.

క్రావెన్ ది హంటర్ అనేది ఒక యాక్షన్, ఆర్ రేటెడ్ సినిమా. మార్వెల్ కామిక్స్‌లో వచ్చిన ఫేమస్ విలన్స్‌లో, క్రావెన్ ఎలా ఉన్నాడో ఈ కథలో తెలుస్తుంది. ఆరోన్ టేలర్ జాన్సన్ ఈ కథలో క్రావెన్ పాత్రలో నటించారు. అతని తండ్రి నికోలస్ క్రావినోఫ్ ఒక క్రూరమైన గ్యాంగ్స్టర్ (రస్సెల్ క్రోవ్). ఆ పరిణామాల వల్ల, క్రావెన్ కూడా కొన్ని క్రూరమైన పరిణామాలతో, ప్రతీకారం తీర్చుకునే మార్గాన్ని మొదలు పెట్టాడు. అలా ప్రపంచంలోనే గొప్ప హంటర్‌గా మారడమే కాకుండా, అందరూ భయపడే వ్యక్తిగా ఎలా మారాడు అన్నదే కథ. ఈ సినిమాకి, జె.సి. దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో, చాందోర్, అరియానా డిబోస్, ఫ్రెడ్ హెచింగర్, అలెశాంద్రో నివోలా, క్రిస్టోఫర్ అబాట్, రస్సెల్ క్రోవ్ కూడా నటించారు. సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో, ఇండియాలో జనవరి 1వ తేదీన 'క్రావెన్ ది హంటర్' ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషల్లో విడుదల కానుంది

# హైదరాబాద్‌లో పెరిగిన నేరాలు, నేరగాళ్లు

**ఈ యేడాది పండగలు, వేడుకలు, ఎన్నికలు.. అంతా ప్రశాంతం**

**వచ్చే సంవత్సరం సిసి కెమెరాల పెంపుదల, నిర్వహణపై స్పెషల్ డ్రైవ్**

**సైబర్ నేరాలు, డ్రగ్స్ స్మగ్లర్ల భరతం పడతాం**

**వార్షిక మీడియా సమావేశంలో సిటీకొత్వాల్ సి.వి.ఆనంద్**



**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** జంట నగరాలలో 2024లో నేరాలు పెరిగాయని అయితే ఇదే సమయంలో నేరగాళ్ల పట్టివేత, శిక్షల శాతం కూడా పెరిగిం దని సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ తెలిపారు. వచ్చే ఏడాది నగర వ్యాప్తంగా సిసి కెమెరాల ఏర్పాటు, వాటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తామని ఆయన వెల్లడించారు. సైబర్ నేరగాళ్లతో పాటు డ్రగ్స్ స్మగ్లర్ల భరతం పడతామని, ఇందుకోసం నిరంతరం నిఘా వుంటుందని ఆయన పేర్కొన్నారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ లో ఆదివారం నాడు సిటీ పోలీసు విభాగం 2024 వార్షిక నివేదికను కమిషనర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిటీ పోలీసు విభాగంలో కొ న్ని రకాల నేరాలు కొంతమేర పెరిగిన మాట వాస్తవమని, ఇదే సమయంలో మరికొన్ని విభాగాల్లో నేరాలు తగ్గాయని తెలిపారు. 2023 పోలిస్తే 2024లో కొంతమేర పెరిగాయని ఆయన తెలిపారు. సైబర్ నేరాలు కూడా పెరిగాయని కమిషనర్ తెలిపారు. సైబర్ నేరాలు పెరగడానికి అనేక కారణాలు వున్నాయని, ఇందులో ప్రజలు మరింత చైతన్యం కావాలని, లేనిదానికి ఆశపడవద్దని ఆయన కోరారు. సైబర్ నేరాలలో దోపిడికి గురయ్యే సొమ్మును రాబట్టడం అంత సులభం కాదని ఆయన తెలిపారు. సైబర్ నేరగాళ్లు ప్రపంచ వ్యాప్తంగా ఏదో ఒకచోట వుండి ఇక్కడ నేరాలకు పాల్పడు తున్నందున అనేకసార్లు వారిని పట్టుకోవడం కూడా కష్టమవుతుందని ఆయ న తెలిపారు. ఈ నేరాల నివారణకు ప్రజలు చైతన్యం కావడంతో పాటు పోలీసుల సూచనలను పాటించడం మంచిదని ఆయన తెలిపారు. సైబర్ నేరాల కట్టడికి సైబర్ సెక్యూరిటీ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు దీనిని మరింత పటిష్టం చేశామని, ఈ క్రమంలోనే అనేక మంది నేరగాళ్లను అరెస్టు చేయడంతో పాటు బాధితులు పోగొట్టుకున్న సొమ్మును చాలా వరకు జప్తు చేయగలిగామని ఆనంద్ తెలిపారు. సిటీలో ఆస్తుల చోరీల కేసులు కూడా పెరిగాయని, దీంతో పాటు వీటి రికవరీ (జప్తు చే యడం) కూడా పెరిగిందని కమిషనర్ తెలిపారు. సిటీలో నేరాల పెరుగుదలతో పాటు నేరగాళ్ల పట్టివేత చాలావరకు పెరిగిందని, వీరికి శిక్షలు పడడం కూడా గత ఏడా దితో పోలిస్తే ఈ ఏడాది పెరిగిందని ఆయన తెలిపారు. పోలీసుల సమిష్టి కృషికి ఇది ఒక నిదర్శనమని ఆయన తెలిపారు. ఈ ఏడాది సిటీ పోలీసు విభాగం అనేక అం శాలలో మంచి పురోగతిని సాధించిందని కమిషనర్ వెల్లడించారు. అన్ని పండగలు, వేడుకలతో పాటు ఉత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా నిర్వహించడం లో పోలీసులు విజయం సాధించారని ఆయన తెలిపారు. ఈ ఏడాది జరిగిన పార్లమెంట్ ఎన్నికలు సైతం జంటనగరాలలో ప్రశాంతంగా ముగిశాయని, అంతకు ఆరు నెలల ముందే అసెంబ్లీ ఎన్నికలు జరిగాయని, అవి కూడా సాఫీగా సాగడం పోలీసుల కృషికి నిదర్శనమని ఆయన తెలిపారు. శాంతి భద్రతల పరంగా కూడా సిటీ పో లీసు విభాగానికి మెరుగ్గానే సాగిందని ఆయన అన్నారు. దేశ వ్యాప్తంగా నేరాల నివారణ, భద్రత విషయంలో హైదరాబాద్‌కు మంచి ర్యాంకు వుందని ఆయన వెల్లడిం చారు. మాదకద్రవ్యాల విషయంలో సిటీ పోలీసు విభాగం మంచి ఫలితాలను సాధించిందని, నార్కోటిక్ బ్యూరోతో సమన్వయంగా వుంటూ అనేక మంది నేరగాళ్లను అ రెస్టు చేయడంతో పాటు పెద్ద మొత్తంలో డ్రగ్స్‌ను జప్తు చేశామని ఆనంద్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహితంగా చూడాలన్న సర్కారు సంకల్పాన్ని నెరవేర్చేందుకు సిటీ పోలీసు విభాగం తమ వంతు కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఇందులో భాగంగానే హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ సిటీగా మారుస్తామని ఆయన తె లిపారు. హైదరాబాద్‌లో మాదకద్రవ్యాలు అమ్మేవారు ఎంతటి వారైనా ఊచలు లెక్కపెట్టవలసిందేనని ఆయన హెచ్చరించారు. ఈ ఏడాది 31వ తేదీ రాత్రి సమయం లో జంట నగరాలలో నిర్వహించే నూతన సంవత్సర వేడుకలు అన్ని వర్గాల వారు ప్రశాంతంగా జరుపుకోవాలని, ఎక్కడా అతి చేయరాదని కమిషనర్ కోరారు. అర్థ రాత్రి ఒంటి గంటకు అన్నిచోట్ల వేడుకలు ముగించాలని, ఇందుకోసం అరగంట ముందు నుంచే నిర్వాహకులు సన్నాహాలు చేయాలని ఆయన సూచించారు. ఆయా ప్రా ంతాల పోలీసులు 15 నిమిషాల ముందే వేడుకలు జరిగేచోట వుండి అంతా సాఫీగా ముగిసేలా సహకరిస్తారని ఆయన తెలిపారు. వేడుకల్లో ఎక్కడా డ్రగ్స్ వుండరాద ని, ఒకవేళ వుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ విషయంలో నిర్వాహకుల కచ్చితంగా వ్యవహరిం చకుంటే వారిపైనా చర్యలు వుంటాయని ఆ యన హెచ్చరించారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు పోలీసు కమిషనర్ విక్రం సింగ్ మాన్, ట్రాఫిక్ విభాగం అదనపు పోలీసు కమిషనర్ విశ్వప్రసాద్, ప రిపాలనా విభాగం జాయింట్ పోలీసు కమిషనర్ పరిమళ హన్నా నూతన్‌తో పాటు అన్ని విభాగాల డిసిపిలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

**అల్లు అర్జున్ ఎపిసోడ్ ఇంకా చాలా వుంది**

కాగా సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట, తద నంతర పరిణామాలు, అల్లు అర్జున్ అరెస్టు, మధ్యంతర బెయిల్‌పై విడుదల తదితర అంశాలపై మీడియా అడిగి న ప్రశ్నకు కమిషనర్ బదులిస్తూ ఈ అంశం ఇంకా ముగియలేదని...ఇంకా చాలా వుందన్నారు. అల్లు అర్జున్ మధ్యంతర బెయిల్‌పై హైకోర్టులో అప్పీల్‌కు వెళతారా? అనే ప్రశ్నకు కూడా ఆయన బదులివ్వకుండా ఈ వ్యవ హారం కోర్టులో వుంది. దీనిపై ఏం మాట్లాడినా వివాదం అవుతుంది. మీరే చూడంటి అని సమాధానం ఇచ్చారు.

# రాష్ట్రంలో వ్యవసాయ యాంత్రీకరణ పునరుద్ధరణ

**ఈ యాసంగి నుండి అమలుకు వ్యవసాయ శాఖ ఏర్పాట్లు**

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** తెలంగాణలో వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని పునరుద్ధరించాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. యాసంగి సీజన్ నుంచి దీన్ని తిరిగి ప్రారంభించేందుకు వ్యవసాయ శాఖ సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో త్వరలో రైతులకు అవసరమైన రాయితీ పరికరాలు, యంత్రాలను ఈ పథకం కింద అందిం చాలనే దిశగా కసరత్తు చేస్తోంది. ఇక తెలంగాణలో ఐదేళ్ల క్రితం వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని గత ప్రభుత్వం నిలిపివేసింది. కేంద్రం ఈ పథకం కింద నిధులను కేటాయిస్తున్నా మ్యాచింగ్ గ్రాంటుగా రాష్ట్ర వాటా నిధులను విడుదల చేయక పోవడంతో రాష్ట్రంలో ఇది అమలుకావడం లేదు. ఈ పథకం నిమిత్తం కేంద్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.26 కోట్లను కేటాయించగా, రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా రూ.20 కోట్లను జమచేసింది. దీంతో మొత్తంగా రూ.46 కోట్లతో తెలంగాణలో యాంత్రీకరణ పథకాన్ని అమలు చేసేందుకు వ్యవసాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పథకం అమలులో ఆగ్రోస్‌తో సంబంధం లేకుండా వ్యవసాయశాఖ ద్వారా యాంత్రీకరణను అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# సినీపరిశ్రమపై రేవంత్‌రెడ్డి కక్ష కట్టారు

**బిజెపి ఎంపి డా.లక్ష్మణ్**

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** తెలుగు సినీపరిశ్రమపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కక్షగట్టారని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ మండిపడ్డారు. అల్లు అర్జు న్‌ను లక్ష్యంగా చేసుకుని కేసుల్లో ఇరికించడం చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి స్థాయికి తగ్గ పనులు ఇవి కావని, అనవసర విషయాలు వది లేసి, రాష్ట్ర ప్రయోజనాలపై దృష్టి పెడితే మంచిదని హితవు పలికారు. చట్టం చేతుల్లో ఉందని ఇష్టమొచ్చినట్లుగా వినియోగించాలని చూస్తే కెసిఆర్ ప్రభు త్వానికి పట్టినగతే రేవంత్‌రెడ్డి సర్కారుకు పడుతుందని లక్ష్మణ్ పేర్కొన్నారు.



ఆగమభారతం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జయేష్‌రంజన్, స్వప్నసుందరి, పద్మకళ్యాణి, రంగరాజన్ తదితరులు

# పురాతన ఆలయ నృత్య సంగీతానికి ప్రత్యేకస్థానం

**రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్‌రంజన్**

**హైదరాబాద్ (రవీంద్రభారతి), డిసెంబరు 22, ప్రభాతవార్త :** ఆగమ భారతంలో భారతదేశపు పురాతన ఆలయ, నృత్య, సంగీత వ్యవస్థకు ప్రత్యేకస్థానం ఉందని, ఆగమశాస్త్రంలో దాని మూలాలు, సౌందర్య ఆకృతి యొక్క సమగ్ర పరిశీలన జరిపి ఈ పుస్తకాన్ని తీసుకురావడం అభినందనీయమని రచయిత్రి ప్రముఖ నాట్యగురువు, కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత పద్మభూషణ్ స్వప్నసుందరి అని తెలంగాణ రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ అన్నారు. సాంస్కృతిక చరిత్ర మీద స్వప్నసుందరి పరిశోధనచేసి ఆలయ నృత్య ప్రయాణానికి పుస్తకరూపం తీసుకురావడం హర్షదాయకమన్నారు.

సంచలన స్కూల్ ఆఫ్ డ్యాన్స్, సంగీత నృత్యఫోరం పరంపర సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జయేష్ రంజన్ చిలుకూరు బాలాజీ మందిర్ ప్రధాన అర్చకుడు సి.ఎస్.రంగరాజన్, సంస్థ డైరెక్టర్ పద్మకళ్యాణి, రచయిత స్వప్నసుందరి తదితరులతో కలిసి ఆగమ భారతం పుస్తకాన్ని ఆవిష్కరించి రచయిత్రిని ఎంతగానో అభినందించారు. క్రితంలో విలాసిని, ది వరల్డ్ ఆఫ్ కూచిపూడి డ్యాన్స్ అనే రెండు పుస్తకాలను రచించిన స్వప్నసుందరికి ఆగమభారతం 3వ పుస్తకమని, భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు కావించి అందరికీ ఉపయుక్తమైన ఇలాంటి పుస్తకాలను తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధుల్లో చేరిన ట్రాన్స్‌జెండర్లు

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** సిటీ పోలీసు విభాగంలో ట్రాఫిక్ అసిస్టంట్లుగా ఇటీవల ఎంపికైన 39 మంది ట్రాన్స్‌జెండర్లు ఆదివారం విధుల్లో చేరారు. వీరికి గడచిన 15 రోజులుగా గోషామహల్‌లోని శివకుమార్ లాల్ పోలీసు స్టేడియంలో గల ట్రాఫిక్ శిక్షణా సంస్థలో శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో ట్రాఫిక్ కూడళ్లలో ఎ లా విధులు నిర్వహించాలి...ట్రాఫిక్ సమస్యలు తలెత్తితే ఎలా చక్కదిద్దాలి...వాహనదారులతో ఎలా మాట్లాడాలి... అనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసు కున్న 39 మందిలో 25 మంది మహిళా ట్రాన్స్‌జెండర్లు వుండగా మిగతా వారు పురుష ట్రాన్స్‌జెండర్లున్నారు. వీరందరికి ట్రాఫిక్ పోలీసులు ధరించే యూనీఫాం ఇ చ్చారు. వీరికి హోంగార్డులకు ఇచ్చే వేతనం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో వీరు శిక్షణలో తాము నేర్చు కున్న అంశాలను కమిషనర్ సి.వి ఆనంద్, ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్ సహా ఇతర డిసిపిల ఎదుట ప్రదర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ట్రాఫిక్ అసి స్టంట్లుగా విధుల్లో చేరుతున్న ట్రాన్స్‌జెండర్లను అభినందించారు. విధుల్లో చక్కగా రాణించాలని, తద్వారా సర్కారు తమపై వుంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, భవి ష్యత్తులో మరికొందరికి అవకాశం కల్పించేలా చేయాలని కోరారు.



మాట్లాడుతున్న ఏరియా జిఎం దుర్గం రామచందర్

# సింగరేణికి కీర్తిప్రతిష్టలు తీసుకురావాలి

**మణుగూరు ఏరియా డబ్ల్యుపిఎస్అండ్‌జిఎ వార్షికోత్సవంలో జిఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబరు 22:** సింగరేణి సంస్థ యాజమాన్యం సింగరేణిక్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తుందని, కోలిండియాస్థాయిలో మరిన్ని బహుమతులు సాధించి సింగరేణికి కీర్తిప్రతిష్టలు తీసుకురావాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియా పీవీకాలనీ కమ్యూనిటీహాలు నందు నిర్వహించిన ఏరియా సింగరేణి కాలరీస్ వర్క్‌పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ 45వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. నిత్యసాధనతోనే నైపుణ్యత పెరుగుతుందని, క్రీడాకారులు తమ నైపుణ్యతను పెంచుకోవాలన్నారు. డ్యూటీలోనూ క్రీడల్లోనూ కావాల్సింది ఏకాగ్రత, పట్టుదల అని అన్నారు. ఈ రెండింటితో లక్ష్యసాధన ఎంతో సులువవుతుందని అన్నారు. మణుగూరు ఏరియాను అధిక ఉత్పత్తిలోనే కాకుండా క్రీడారంగంలోనూ అగ్రభాగాన నిలపాలన్నారు. అనంతరం ఏరియా లెవెల్ క్రీడా, సాంస్కృతిక పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, డీజీఎం(పర్సనల్) సలగల రమేష్, ఏరియా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, డబ్ల్యూపీఎస్అండ్‌జీఏ గౌరవ కార్యదర్శి పీబీ.అవినాష్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, మేకల ఈశ్వర్, స్పోర్ట్స్ సూపర్వైజర్ జాన్‌వెస్లీ, కోఆర్డినేటర్ ఆర్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కత్తులతో పొడిచి యువకుడి దారుణహత్య

**హైదరాబాద్ (కంటోన్మెంట్), డిసెంబరు 22 ప్రభాతవార్త:** ఓల్డ్‌బోయిన్‌పల్లి అలీ కాంప్లెక్స్‌ని హర్షవర్ధన్ కాలనీలో శనివారం రాత్రి ముసుగులు ధరించిన ముగ్గురు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి సమీర్(20) యువకుడిని కత్తులు, బ్లేడ్‌లతో దారుణంగా హత్య చేశారు. అందరూ చూస్తుండగానే హత్యకుక పాల్పడడంతో చూస్తున్న వారు భయాందోళనకు గురయ్యారు. అత్యంత కిరాతకంగా హత్య చేయడంతో స్థానికంగా భయాందోళనలు కమ్ముకున్నాయి. నార్త్‌జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్, బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణ, బోయిన్‌పల్లి ఇన్స్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డిలు సందర్శిం చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొన్ని నెలల కిందట ఫాదాస్(20)ని సమీర్ ప్రేమ వివాహం చేసుకున్నాడు. భార్య తరపు బంధువులే ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఫదాస్ తరపు బంధులువు ప్రస్తుతం పరారీలో ఉన్నారు. క్లూస్ టీం హత్యాస్థలంలో ఆధారాలను సేకరించారు. పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగంతోనే పిఎం అయిన మోడీ

**ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్**

**హైదరబాద్, డిసెంబరు 22,ప్రభాతవార్త:** మనుధర్మంతో కాదు అంబెద్కర్ రాజ్యాంగంతోనే మోడీ నీవు ప్రధాని అయ్యావు నీ హోం మంత్రిపై చర్యలు తీసుకో అని ట్రైకార్ చైర్మన్ బెల్లయ్యనాయక్ హితవు చెప్పారు. గాంధీభవన్‌లో ఆదివారం విలేఖరులతో మాట్లడతూ మారుతున్న కాలానికి అనుగుణంగా రాజ్యాంగం మార్పులు చేసుకునే అవకాశం అంబేద్కర్ కల్పించారని అన్నారు..స్వాతంత్రం పూర్వం ఎందరు పాలించిన సమాన హక్కులు ప్రజలకు లేవు అని ఆయన గుర్తుచేశారు..గొప్ప రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ను అవమానించే విధంగా కేంద్ర హోం మంత్రి మాట్లాడారు.అమిత్ షా హోం మంత్రి అయ్యాడు అంటే అది రాజ్యాంగం వల్లనే అని అన్నారు.మను ధర్మం ప్రకారం మోడీ పుట్టిన కులం పాలించడానికి విలువ లేదుకానీ రాజ్యాంగం వల్లనే మోడీ ప్రధాని అయ్యాడని ఆయన అన్నారు.

# తగ్గుతున్న కంది ధరలు

**జోరందుకున్న మార్కెట్లు**

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా కంది ధరలు తగ్గుతున్నాయి. వివిధ రాష్టాలలో దిగుబడి అధికంగా ఉండి విక్రయాలకు వస్తుండటంతో నాలుగు రోజులుగా కంది ధరలు దిగుతూ వస్తున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణలోనూ కంది ధరలు తగ్గుతున్నాయి. రాష్ట్రంలో కంది క్వింటాలు 3 వేల రూపాయల వరకూ తగ్గింది. ముఖ్యంగా మహారాష్ట్ర, కర్ణాటకలలో కంది దిగుబడి అధికంగా వస్తుండటంతో ధరలు తగ్గుతున్నాయని మార్కెట్ యార్డు ఖరీదు దారులు పేర్కొంటున్నారు. కంది ధరలు తగ్గడంతో ఇటీవల నారాయణపేటలో రైతులు అంతర్రాష్ట్ర రహదారిపై బైటాయించి ఆందోళన వ్యక్తం చేసి, మార్కెట్ కార్యాలయాన్ని ముట్టడించారు. నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డుకు విక్రయానికి వచ్చిన కంది లాట్‌లు 689 ఉన్నాయి. అందులో క్వింటాల్ ధర రూ.7,550 లోపు 29 లాట్‌లు 120.54 క్వింటాళ్లు నాలుగు శాతం ఉన్నాయి. క్వింటాల్ ధర రూ.7,551 నుంచి రూ.8 వేల వరకు 139 లాట్‌లు 686.98 క్వింటాళ్లు 22.82 శాతం, క్వింటాల్ ధర రూ.8,001 నుంచి రూ.9 వేల రకూ 521 లాట్‌లు 2203.04 క్వింటాళ్లు 73.18 శాతం ఉన్నాయి. దాంతో కంది 689 లాట్‌లకు 3010.56 క్వింటాళ్లు విక్రయానికి రాగా అధికంగా 73.18 శాతం 521 లాట్‌లు 2203.04 క్వింటాల్ ధర రూ.8,001 నుంచి రూ.9 వేల వరకు పలికింది.

# ఈ ఆర్థిక సంవత్సరంలో ముందే చివరి త్రైమాసిక అప్పులు

**కేంద్రానికి రాష్ట్రం లేఖ**

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** ఎఫ్ఆర్‌బిఎం నిబంధనలకు అనుగుణంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25 చివరి త్రైమాసి కంలో తీసుకోవాల్సిన అప్పులను ముందుగానే సమీకరించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందులో భాగంగా జనవరి నుండి మార్చి నెలాఖరుతో ముగియనున్న చివరి త్రైమాసికంలో బాండ్ల విక్రయం ద్వారా సేకరించే రుణాలను అడ్వాన్స్‌గా తీసుకునే వెసులుబాటు ఇవ్వాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖకు రాష్ర ప్రభుత్వం లేఖ రాసినట్లు తెలియవచ్చింది. కేంద్రం నుంచి దీనిపై కేంద్రం నుండి సానుకూల స్పందన వస్తుందని ఆర్థిక శాఖ భావిస్తోంది. అప్పులు, వాటి కిస్తీలను చెల్లించడం రాష్ట్ర సర్కార్‌కు సవాలుగా మారింది. ఆ అప్పులను చెల్లించేందుకు కొత్తగా అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రధానంగా గత ప్రభుత్వం చేసిన అప్పులకు సంబంధించి ఇప్పుడు వాయిదాలు వస్తున్నాయి. ఈ కిస్తీలు చెల్లించేందుకు మళ్లీ కొత్త అప్పులు చేయాల్సి వస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.49,500 కోట్ల ఆదాయం సమకూరుతుందని అంచనా వేశారు. కానీ అక్టోబరు చివరి నాటికి రూ.35,120 కోట్లను మాత్రమే సేకరించారు. మరో రూ.10 వేలకోట్లను చివరి త్రైమాసకంలో తీసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. కాగా పాత బాకీల కిస్తీలు కట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం కొత్త అప్పులు చేయాల్సిన పరిస్థితి తప్పడం లేదు.

# పివి నరసింహారావు మేధోసంపన్నుడు, దార్శనికుడు

**మంత్రి కొండ సురేఖ**



**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మాజీ ప్రధాని పివి నర్సింహారావును మించిన మేధోసంపన్నుడు, దార్శనికుడు, రాజనీతిజ్ఞుడు మరొకరు లేరని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ అన్నారు. పివి నర్సింహారావు 20వ వర్ధంతి (డిసెంబర్ 23) సందర్భంగా వారు దేశానికి అందించిన సేవలను మంత్రి కొండా సురేఖ స్మరించుకున్నారు. తెలంగాణ బిడ్డ అయిన పివి నరసింహారావు ప్రధానిగా సేవలందించడం మనందరికీ గర్వకారణమని అన్నారు. రక్షణ, విదే శాంగ, హోంశాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా, ప్రధానిగా పివి నరసింహారావు అమలు చేసిన విధానాలు, సంస్కరణలు దేశాన్ని మేలి మలుపు తిప్పాయని మంత్రి సురేఖ గుర్తు చేసుకున్నారు. ఆర్థిక సంక్షోభం నుండి దేశాన్ని గట్టెక్కించి, విశ్వవిపణికి భారతదేశాన్ని అనుసంధానం చేసి, భారత ఆర్థిక సంస్కరణల పితామహుడిగా పివి ఖ్యాతిగడించారని కొనియాడారు. పివి నరసింహారావు ఆశయాల మేరకు ప్రజా సంక్షేమాన్ని కోరి విద్య, వైద్య రంగాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అగ్రస్థానం కల్పిస్తున్నదని మంత్రి సురేఖ తెలిపారు. రాజకీయ వ్యవస్థ కన్నా దేశం గొప్పదనే పివి నరసింహారావు మాటలు సదా ఆచరణీ యమైనవని మంత్రి సురేఖ పేర్కొన్నారు.

# ఎస్టీలకు పదిశాతం రిజర్వేషన్ కల్పించి, 9వ షెడ్యూల్‌లో చేర్చాలి

**సేవాలాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కోర్ర మోతిలాల్ నాయక్**

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 22, ప్రభాతవార్త:** ఎస్టీలకు పదిశాతం రిజర్వేషన్ కల్పించి కేంద్రం 9వ షెడ్యూల్‌లో చేర్చాలని సేవా లాల్ బంజారా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కోర్ర మోతిలాల్ నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు కె.గాంధీనాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఛలో హైదరా బాద్ కార్యక్రమంలో భాగంగా బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సంఘం పదవ వార్షికోత్సవ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో పలు డిమాండ్‌లను ఆమోదించారు.

రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి, బంజారా యొక్క భాషను గోర్ బోలిని 8వ షెడ్యూల్లో చేర్చాలి అధికారికంగా భాష గుర్తించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వము ఫిబ్రవరీ 15న సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించుటకు రాష్ట్రానికి 10 కోట్లు నిధులు మంజూరి చేయాలిలని, గోర్ బంజారా మహనీయుల మరియు నూతన గురువుల జీవిత చరిత్రను పాఠంశములో చేర్చాలి, 5,8వ షెడ్యూల్లో గిరిజన చట్టాలను పకడ్బంధిగా అమలు చేయాలి, ఖాళీ పోస్టులను తక్షణమే ఉద్యోగాలు భర్తీ చేయాలి, గిరిజన తండాలను గుడాలను ప్రత్యేక రెవెన్యూ గ్రామ పంచాయితీగా గుర్తించి ప్రతి గ్రామ పంచాయితీకి 5 కోట్లు నిధు లు మంజూరు, గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు లావాణి భూము లకు తక్షణమే పట్టాలు మంజూరి చేయాలి, ఫార్మ కంపెనీ పేరుతో గిరిజన లంబాడీల భూము లను లాక్కోవాలని చూస్తున్న ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకోవాలి, లంబాడీ భూములను ఫార్మ కంపెనీలకు ఇవ్వకుండా రక్షణ కల్పించాలి, గిరిజన లంబాడి రైతు బిడ్డలపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలి వంటి డిమాండ్‌లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి డిమాండ్ చేసింది.

# ఇస్నాపూర్‌లో రోడ్డుప్రమాదం

**ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన టిప్పర్**

**ఇద్దరు మృతి, మరొకరికి గాయాలు**

**పటాన్‌చెరు, డిసెంబరు 22, ప్రభాతవార్త:** పటాన్ చెరు మండల పరిధిలోని ఇస్నాపూర్ జాతీయ రహదారిపై ఆదివారం రోడ్డుప్రమాదం చోటు చేసు కుంది. ద్విచక్ర వాహనాన్ని వెనక నుండి కంటైనర్ లారీ ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందగా మరొకరు గాయాల పాలయ్యారు. పటాన్‌చెరు సీఐ వినాయక రెడ్డి కథనం ప్రకారం.. అమీన్‌పూర్ మండల పరిధిలోని కిష్టారెడ్డిపేటకు చెందిన అశోక్ కుమార్ సీవిల్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. ఆదివారం ఉద యం సంగారెడ్డిలోని తన సోదరుడు ఇంటికి వెళ్లేం దుకు కిష్టారెడ్డిపేట నుండి సంగారెడ్డికి స్కూటీపై అశోక్ కుమార్‌తోపాటు వరుసకి తమ్ముడైన గణేష్ (17), భార్య నాగశ్యామల(26) ముగ్గురు కలిసి స్కూటీపై బయలుదేరారు. మార్గమధ్యంలో పటాన్ చెరు మండల పరిధిలోని ఇస్నాపూర్ చౌరస్తా జాతీయ రహదారిపై యూటర్న్ వద్దకు రాగానే స్కూటీని వెనుకనుంచి వచ్చిన కంటైనర్ లారీ వచ్చి ఢీకొట్టగా నాగశ్యామల, గణేష్ మృతి చెందారు. అశోక్‌కుమార్ స్వల్పగాయాలతో బయట పడ్డాడు. బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# రూ.5వేల కోట్లతో అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు

**మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 22, ప్రభాతవార్త:** గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థను గాలికి వదిలేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా ప్రత్యేక దృష్టిని సారించడం జరిగిందని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం, మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి 10వ వర్ధంతి సభ జరిగింది. ముందుగా కాకా వెంకటస్వామి విగ్రహానికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌తో కలిసి మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు. అనంతరం ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో సమానంగా 12వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం విద్యను అందించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను స్కూల్‌ను ప్రారంభించడం జరిగిందని, ఒక్కో స్కూల్‌కు రూ.300కోట్లతో మొదటి నుంచి ఇంటర్ వరకు ఇంగ్లీష్ మీడియంలో విద్యను ప్రపంచ ప్రమాణాలకు అను గుణంగా అన్నివర్గాల ప్రజలు విద్యను అభ్యసించడానికి వీలుగా రాష్ట్రంలోని రూ.5వేల కోట్లతో 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇటువంటి ఆదర్శ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌లో కలిసి చదువుకోవాలనే ఉద్దేశ్యంతో గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఉచితంగా విద్యను ప్రపంచ ప్రమాణాలతో అందిస్తోందన్నారు. రాష్ట్రంలో విద్యను బలోపేతం చేయడానికి కట్టుబడి ఉందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ళుగా ఒక్క ఉపాధ్యాయుడిని కూడా కొత్తగా నియమించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల కాలంలోనే ప్రభుత్వ పాఠశాలలను బలపర్చాలనే ఉద్దేశ్యంతో 11వేల మంది ప్రభుత్వ ఉపాధ్యాయులను రిక్రూట్ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రభుత్వ స్కూల్స్, కళా శాలలు, విశ్వవిద్యాలయాలను బలో పేతం చేయబోతున్నట్లు వివరించారు. గత ప్రభుత్వం కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, నేడు కొన్ని వేల కోట్లు అప్పులు పెట్టిపోయిందని, ప్రైవేట్ విద్యాసంస్థలకు ఆధారం అయిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను కూడా సకాలంలో అందించలేదని, తమ ప్రభుత్వం అటువంటి సమస్యలను అధిగమిస్తోందన్నారు.



ప్రసంగిస్తున్న రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కాకా వెంకటస్వామి రాజకీయాల్లో ఓ లెజెండ్ అని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విద్యాసంస్థల గోల్డెన్ జూబ్లి వేడుకలకు మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కాకా జాతీయ రాజకీయాల్లో కీలకంగా పనిచేశారు. ఆయన చేపట్టని పదవి లేదు. రాష్ట్ర మంత్రిగా, కేంద్రమంత్రిగా సేవలందించారు.

దివంగత కాకా మా అందరికీ స్ఫూర్తి. ఎంతో మంది పేదలకు మంచి విద్యఅందిస్తున్నారని అన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాకా చివరిశ్వాస వరకు పేద ప్రజల కోసం పనిచేశారని అన్నారు. కాకా హైద రాబాద్‌లోని అడ్డా కూలీల కోసం కొట్లాడారన్నారు. 80వేల మంది పేదలకు నీడ కల్పించిన మహోన్నత నేత కాకా అని కొనియాడారు. కాకా మా అందరికీ ఆదర్శం.. తెలంగాణ సాధన కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిది. నేను కూడా ఆయన్ను ఆదర్శంగా తీసుకొని తెలంగాణ సాధనలో పాల్గొన్నానని అన్నారు.


త్వరలో స్కిల్ డెవలప్ మెంట్ కోర్సు కళాశాలలో ప్రారంభించబోతున్నట్లు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెం కటస్వామి అన్నారు. కాకా స్ఫూర్తితోనే తెలంగాణ కోసం కోట్లాడామని తెలిపారు. పేద విద్యార్థులకు ఉచితంగా విద్యనందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, వినోద్ కుమార్,ఎంపీ వంశీకృష్ణ, మాజీ మంత్రి శంకర్‌రావు, అంబేద్కర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ సరోజ వివేక్, వెంకట్ స్వామి కుమార్తెలు వీణ, విజ్జి, విద్యా సంస్థల డైరెక్టర్లు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీ: ప్రొకబడ్డీలీగ్ (పీకేఎల్)-2024, 11వ సీజన్లో భాగంగాపట్నా పైరెట్స్, గుజరాత్ జెయింట్స్ మధ్య జరిగిన మ్యాచ్ 40-40 పాయింట్లతో టైగా ముగిసింది. పట్నా పైరెట్స్ తరఫున దేవాంక్ 10 పాయింట్లతో సత్తా చాటగా, సుధాకర్ 7 పాయింట్లు సాధించాడు.

# గుజరాత్, పాట్నా మ్యాచ్ టై

గుజరాత్ జెయింట్స్ తరఫున రాకేశ్ 9 పాయింట్లు సాధించగా, గుమన్ సింగ్, జితేందర్ యాదవ్ చెరో 8 పాయింట్లతో మెరిశారు. ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లో పట్నా 22 రెయిడ్ పాయింట్లు సాధించగా, గుజరాత్ 18 రెయిడ్ పాయింట్లకు పరిమితమైంది. ట్యాక్లింగ్‌లో వెనుకబడిన పట్నా 11 పాయింట్లతో సరిపెట్టుకుంది. ఇదే సమయంలో పట్నా జట్టు ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు చేరడంతో పాటు, పట్టికలో రెండోస్థానంలో కొనసాగుతోంది. గుజరాత్ 21 మ్యాచ్‌లు అడగా, అందులో 5 విజయాలు, 13 పరాజయాలు, 3 టైలతో 38 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో 11వ స్థానంలో నిలిచింది. కాగా మరో మ్యాచ్‌లో దబంగ్ ఢిల్లీ 33-31 పాయింట్ల తేడాతో జైపూర్ పింక్ పాంథర్స్ గెలుపొందింది. ఢిల్లీ తరఫున అశు మాలిక్ 12 పాయింట్లతో రాణించగా, జైపూర్ పింక్ పాంథర్స్ తరఫున అర్జున్ దేశ్వాల్ 10 పాయింట్లతో పోరాడాడు. ఢిల్లీ, జైపూర్ జట్లు ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి.



ఆసియా వెయిట్‌లిఫ్టింగ్ ఛాపియన్‌షిప్‌లో..

# కోయల్, నీలమ్‌కు రజతాలు

ఢిల్లీ: ఆసియా యూత్, జూనియర్ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో భారత లిఫ్టర్లు సత్తా చాటారు. భారత్‌కు చెందిన యువ లిఫ్టర్లు కోయల్ బార్, నీలమ్‌దేవి రజత పతకాలతో తమ సత్తానుచాటారు. దోహా వేదికగా జరిగిన 55 కిలోల యూత్ విభాగంలో బరిలోకి దిగిన కోయల్ స్నాచ్‌లో 79 కిలోలు, క్లీన్ అండ్ జర్క్‌లో 103 కిలోలతో మొత్తం 182 కిలోలు ఎత్తి రెండో స్థానంలో నిలిచింది. అలాగే 55 కిలోల జూనియర్ విభాగంలో నీలమ్‌దేవి 190కి (స్నాచ్‌లో 86కి+క్లీన్ అండ్‌జర్క్‌లో 104కి) రజతాన్ని ఖాతాలో వేసుకుంది. వీరిద్దరి ప్రదర్శనతో టోర్నీలో భారత పతకాల సంఖ్య ఆరుకు చేరుకుంది. ఇప్పటికే 40 కిలోల విభాగంలో జోష్న సాబర్ 135 కిలోలతో కొత్త ఆసియా రికార్డును నెలకొల్పిన సంగతి తెలిసిందే.

## మహిళల తొలి వన్డేలో.. వెస్టిండీస్‌పై టీమిండియా భారీ స్కోరు

ఢిల్లీ: వెస్టిండీస్‌తో జరుగుతున్న మహిళల తొలి వన్డేలో టీమిండియా భారీ స్కోర్ చేసింది. వడోదరా వేదికగా ఆదివారం నాడు జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి వెస్టిండీస్ అహ్వానం మేరకు తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ జట్టు న్ణిత 50 ఓవర్లలో 9 వికెట్లు నష్టానికి 314 పరుగులు చేసింది. ఓపెనర్ స్మృతి మంధన 91 పరుగులు చేసి తృటిలో సెంచరీని చేజార్చుకుంది. మరో ఓపెనర్ ప్రతీక రావలల్ 40 పరుగులు, హార్లీన్ డియోల్ 44 పరుగులు, కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ 34 పరుగులు, రిచా ఘోష్ 26 పరుగులు, జెమీమా రోడ్రిగెజ్ 31 పరుగులతో ఓ మోస్తరు స్కోర్లు చేశారు. ఇన్నింగ్స్ చివల్లో భారత్ టెయిలెండర్లు తడబడ్డారు. లేకపోతే టీమిండియా ఇంకా భారీ స్కోరు చేసుండేది. విండీస్ స్పిన్నర్ జైదా జేమ్స్ 5 వికెట్లు తీసి సత్తా చాటింది. హేలీ మాథ్యూస్ 2 వికెట్లు, డియోంద్రా డొట్టిన్ ఒక వికెట్‌ను పడగొట్టింది. కాగా మూడు మ్యాచ్‌ల టీ20 వన్డే సిరీస్‌ల కోసం వెస్టిండీస్ జట్టు భారత్‌లో పర్యటిస్తోంది. టీ20 సిరీస్‌ను టీమిండియా 2-1తో కైవసం చేసుకోగా, ప్రస్తుతం వన్డే సిరీస్ సాగుతోంది. ఈ నెల 24, 27వ తేదీల్లో రెండు, మూడు వన్డేలు జరుగుతాయి.



వరల్డ్ ఛాంపియన్స్ ట్రోఫీలో..

# హై ఓల్టేజ్ మ్యాచ్

### ఫిబ్రవరి 23న పాకిస్థాన్‌తో భారత్ ఢీ

ఢిల్లీ: భారత్, పాకిస్థాన్ జట్లు 2017లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో తలపడ్డాయి. ఓవల్‌లో ఇరు జట్ల మధ్య టైటిల్ మ్యాచ్ జరిగింది. తాజాగా ఈ రెండు జట్ల మధ్య మరోసారి కీలక పోరు జరగనుంది. అయితే, ఈ మ్యాచ్ తటస్థ వేదికలో జరగనుంది. ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో భారత్,పాక్ మధ్య జరిగే కీలక మ్యాచ్‌కి తేదీ వెల్లడైంది. ఎనిమిదేళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత జరగనున్న ఈ టోర్నీకి పాకిస్థాన్ ఆతిథ్యమివ్వనుంది. అయితే, ఈ టోర్నమెంట్‌లో భారత జట్టు తన మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. ఎనిమిది జట్ల ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత్ వర్సెస్ పాక్ మ్యాచ్ తేదీ దాదాపు ఖరారైంది. ఐసీసీ ఈవెంట్లలో మాత్రమే భారత్, పాకిస్థాన్ జట్లు తలపడతాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఛాంపియన్స్ ట్రోఫీలో జరిగే బిగ్ మ్యాచ్ ఫిబ్రవరి 23న దుబాయ్‌లో భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య తలపడనున్నాయి. గతంలో 2017లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్, పాకిస్థాన్ జట్లు తలపడ్డాయి. ఓవల్‌లో ఇరు రెండ్ల మధ్య టైటిల్ మ్యాచ్ జరిగింది. సర్ఫరాజ్ అహ్మద్ నేతృత్వంలోని పాక్ జట్టు 180 పరుగుల తేడాతో విరాట్ కోహ్లి సారథ్యంలోని టీమిండియాను ఓడించి టైటిల్‌ను గెలుచుకుంది. ఆ తర్వాత ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ ఆడనుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆ ఓటమి ఖాతాను సమం చేసేందుకు టీమిండియా ప్రయత్నిస్తుంది. అయితే, టోర్నీ షెడ్యూల్‌ను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అధికారికంగా ప్రకటించలేదు. ఈ టోర్నమెంట్ షెడ్యూల్‌ను మరికొన్ని రోజుల్లో ఐసీసీ ప్రకటించవచ్చు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 హైబ్రిడ్ మోడల్‌లో ఆడాలని ఐసీసీ ముందుగా నిర్ణయించింది. అంటే, భారత్ తన మ్యాచ్‌లను తటస్థ వేదికలో ఆడనుంది. ఇతర జట్లు మొత్తం టోర్నమెంట్‌ను పాకిస్తాన్‌లో ఆడతాయి. ఒకవేళ టీమిండియా సెమీ ఫైనల్, ఫైనల్స్‌కు చేరినా ఈ మ్యాచ్‌లు దుబాయ్‌లోనే జరుగుతాయి. ఇక ఈ మ్యాచ్ ఒక్కటే కాకుండా, 2024-27 సైకిల్‌లో భారత్ వర్సెస్ పాకిస్తాన్ మధ్య జరిగే అన్ని మ్యాచ్‌లు, రెండు దేశాలలో ఏది ఆతిథ్యం ఇస్తుందో దానికి భిన్నంగా, ఇరు జట్లు తటస్థ వేదికల్లో ఆడనున్నాయి. అంటే, భవిష్యత్తులో ఏదైనా టోర్నమెంట్ జరిగి, దానికి భారత్ ఆతిథ్యం ఇస్తే, పాకిస్థాన్ జట్టు తన మ్యాచ్‌లను తటస్థ వేదికలపై ఆడుతుంది. ఇది పురుషుల, మహిళల క్రికెట్ జట్లకు వర్తిస్తుంది. ఐసిసి మహిళల క్రికెట్ ప్రపంచ కప్ 2025ని నిర్వహించే అవకాశం భారత్ చేతిలో ఉంది. కాగా, టీ20 ప్రపంచకప్ 2026ను భారత్, శ్రీలంకలు నిర్వహిస్తున్నాయి.

విజయ్ హజారే ట్రోఫీలో..

# హైదరాబాద్ జట్టు శుభారంభం

### నాగాలాండ్‌పై 42 పరుగుల తేడాతో గెలుపు

ఢిల్లీ: దేశవాళీ వన్డే క్రికెట్ టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీలో హైదరాబాద్ జట్టు శుభారంభం చేసింది. గ్రూప్-స్థిలో భాగంగా అహ్మదాబాద్‌లో జరిగిన తమ తొలి పోరులో హైదరాబాద్ జట్టు 42 పరుగుల తేడాతో నాగాలాండ్‌పై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 48.1 ఓవర్లలో 276 పరుగులకు ఆలౌటైంది. వికెట్ కీపర్ బ్యాటర్ అరవెల్లి అవనీశ్ (82 బంతుల్లో 100; 14 ఫోర్లు, 1 సిక్స్) సెంచరీతో ఆకట్టుకోగా, ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (51; 4 ఫోర్లు, 3 సిక్సు), వరుణ్ గౌడ్ (57) హాఫ్ సెంచరీలతో రాణించారు. కెప్టెన్ తిలక్ వర్మ (0) విఫలమయ్యాడు. (80; 7 ఫోర్లు, 2 సిక్సు), జగదీశ సుచిత్ (66; 8 ఫోర్లు, 2 సిక్సు) అర్ధ శతకాలతో పోరాడినా లాభం లేకపోయింది. హైదరాబాద్ బౌలర్లలో నిశాంత్, ముదస్సిర్ రెండేసి వికెట్లు తీశారు. అవనీశ్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. తదుపరి మ్యాచ్లో సోమవారం ముంబైతో హైదరాబాద్ జట్టు తలపడనుంది.



# మహిళల ఆసియా కప్.. తొలి ఛాంపియన్ భారత్

### 41 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ చిత్తు



ఢిల్లీ: అండర్ 19 ఆసియాకప్ విజేతగా భారతమహిళా జట్టు అవతరించింది. టీ20 ఫార్మాట్‌లో మహిళల విభాగంలో కౌలాలంపూర్ వేదికగా తొలిసారి జరిగిన ఈ టోర్నమెంట్ ఫైనల్‌లో బంగ్లాదేశ్‌ను చిత్తు చేసిన టీమ్‌ఇండియా విజయాన్ని తమ ఖాతాలో వేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు నష్టానికి 117 పరుగులు స్కోర్ చేసింది. ఆ తర్వాత లక్ష్య ఛేదనకు దిగిన బంగ్లాదేశ్ పేలవ ఫామ్‌తో 76 పరుగులకే కుప్పకూలింది. దీంతో 41 పరుగులు తేడాతో టీమ్‌ఇండియా ఘన విజయం సాధించింది. ఇక టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమ్‌ఇండియాకు ఆదిలోనే షాక్ తగిలింది. ఓపెనర్ కమిలిని (5), వన్ డౌన్ బ్యాటర్ సానికా చల్కే (0) వెనువెంటనే ఔటయ్యారు. అయితే, మరో ఓపెనర్ త్రిష (52) మాత్రం అర్ధ సెంచరీతో రాణించి జట్టును గట్టెక్కించింది. కెప్టెన్ నికీ ప్రసాద్ (12)తో కలిసి ఆమె జట్టును ఆదుకొంది. దీంతో ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 41 పరుగులు జోడించారు. కెప్టెన్ ఔటైన తర్వాత క్రీజ్‌లోకి వచ్చిన ఐశ్వరి (5) ఎక్కువ సేపు నిలవలేకపోయింది. బంగ్లా బౌలర్లు విజృంభించడం వల్ల ఐశ్వరితో పాటు హాఫ్ సెంచరీ సాధించిన త్రిష కూడా అనూహ్యంగా పెవిలియన్‌కు చేరింది. దీంతో భారత్ స్కోరు వంద దాటుతుందా? లేదా అనే అనుమానం తలెత్తింది. అయితే మిథిలా (17), ఆయుషి శుక్లా (10) ఆఖరిలో తమ దూకుడైన పెర్ఫామెన్స్‌తో జట్టు స్కోర్‌ను మూడెంకలు చేశారు. బంగ్లా బౌలర్లలో ఫర్జానా 4 వికెట్లు పడగొట్టగా, నిషితా అక్తర్ నిషి 2, హబిబా ఒక వికెట్ తీశారు. అయితే బౌలింగ్‌కు పిచ్ అనుకూలంగా ఉండటం వల్ల భారత్ నిర్దేశించిన స్వల్ప లక్ష్యం కూడా బంగ్లాకు పెద్దగా అనిపించింది. దీంతో ఆ జట్టులో జౌరియా ఫెర్దోస్ (22), ఫహోమిదా చోయా (18) తప్ప మిగతా ఎవరూ రెండెంకల స్కోరు నమోదు చేయలేకపోయారు. ఇవా 0, సుమైయా అక్తర్ సుబోర్నా 8, కెప్టెన్ సుమైయా అక్తర్ 4, సైదా అక్తర్ 5, జన్నతుల 3, హబిబా 1, ఫర్జానా 5, నిషిత అక్తర్ ఒక పరుగు స్కోర్ చేశారు. ఇక భారత బౌలర్లలో ఆయుషి శుక్లా 3, సిసోదియా 2, సోనమ్ యాదవ్ 2, జోషిత ఒక వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు.

# భారీ రిటర్నులిచ్చిన టాప్10 ఫండ్స్ ఇవే..




ముంబై, డిసెంబరు 22: మిరాయ్ అసెట్ యేడాది పొడవునా ఉంటుంది. నేరుగా స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టే బదులు ఇతర ఫండ్లలో పెట్టుబడి పెడుతుంది. ఇది ఒక సంవత్సరంలో 87.26 శాతం రాబడిని ఇచ్చింది. ఇది ఈక్విటీ ఇంటర్నేషనల్ కేటగిరీకి చెందిన హైరిస్క్ ఫండ్. ఈ ఫండ్ అమెరికాలోని టాప్ టెక్నాలజీ కంపెనీ లలో (ఫేస్‌బుక్, యాపిల్, అమెజాన్ వంటివి) పెట్టుబడి పెడుతుంది. టెక్నాలజీ రంగం వృద్ధి కారణంగా దీని పనితీరు అత్యుత్త మంగా ఉంది. మిరే అసెట్ ఎస్అండ్‌పి 500టాప్ 50ఇటిఎఫ్ ఎఫ్ఒఎఫ్: రెండవ పెద్ద ఫండ్ కూడా మిరాయ్ అసెట్‌కి చెందినది. ఇందులో కూడా రాబడి బాగుంటుంది. గత 1 సంవత్సరంలో 67.65 శాతం రాబడిని ఇచ్చింది. ఇది ఈక్విటీ ఇంటర్నేషనల్ కేటగిరీలో వచ్చే హై రిస్క్ ఫండ్. ఈ ఫండ్ అమెరికాకు చెందిన ఎస్అండ్‌పి 500 ఇండెక్స్‌లోని టాప్ 50 కంపెనీలలో పెట్టుబడి పెడుతుంది. ఈ కంపెనీల పనితీరు ఈ ఫండ్‌కు అధిక రాబడిని ఇచ్చింది. మూడవ అతిపెద్ద ఫండ్ మిరాయ్ అసెట్. ఇది ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ అంటే ఇటిఎఫ్. గత 1 సంవత్సరంలో 62.72 శాతం రాబడిని ఇచ్చింది. ఇది కూడా హై రిస్క్ ఫండ్. ఇది ఈక్విటీ ఇంటర్నే షనల్ కేటగిరీలో వస్తుంది. ఈఫండ్ అమెరికాలోని పెద్ద టెక్నాలజీ స్టాక్‌లలో కూడా పెట్టుబడిపెడుతుంది. టెక్ రంగంలో బూమ్ కారణంగా దీని పనితీరు బలంగా ఉంది.మోతీలాల్ ఓస్వాల్ మిడ్‌క్యాప్ ఫండ్ ఈ సంవత్సరం నాల్గవ అత్య ధిక రిటర్న్ ఫండ్. దీనికి 5 స్టార్ రేటింగ్ వచ్చింది. ఇది 1 సంవత్సరంలో 61.93శాతం రాబడిని ఇచ్చింది. ఇది కూడా ఈక్విటీ మిడ్‌క్యాప్ కేటగిరీకి చెందిన హైరిస్క్ ఫండ్. ఈఫండ్ మిడ్‌క్యాప్ కంపెనీలలో పెట్టుబడి పెడుతుంది. ఇవి మంచి వృద్ధి అవకాశాలను అందిస్తాయి. మిడ్‌క్యాప్ రంగం 2024లో అద్భుతంగా పని చేసింది.ఎల్ఐసీ మ్యూచువల్ ఫండ్ ఇన్‌ఫ్రా రేటింగ్ 5 స్టార్. ఒక్క ఏడాదిలో 59.32 శాతం రాబ డిని ఇచ్చిం ది. ఇది ఈక్విటీ ఇన్‌ఫ్రా కేటగిరీలో వచ్చే హై రిస్క్ ఫండ్. ఈ ఫండ్ రోడ్లు, రైలు, విద్యుత్ ప్రాజెక్టుల వంటి మోలిక సదుపాయాల రంగాలలో పెట్టుబడి పెడు తుంది. ఈ ఫండ్‌కు మంచి రాబడిని ఇచ్చింది. మోతీలాల్ ఓస్వాల్ ఇఎల్ఎస్ఎస్ ట్యాక్స్ సేవర్ ఫండ్ 4 స్టార్ రేటెడ్ ఫండ్. ఇది ఒక సంవత్సరంలో56.47శాతం రాబడి ని ఇచ్చింది. ఇది ఈక్విటీ ఇఎల్ఎస్ఎస్ కేటగిరీ కింద వచ్చేఅధిక రిస్క్‌ఫండ్. పన్ను ఆదా కోసం ఈ ఫండ్ మంచి ఎంపిక. దీనితో మీరు సెక్షన్ 80సి కింద పన్ను మినహాయింపు కూడా పొందుతారు. హెచ్‌డీఎఫ్‌సీ డిఫెన్స్ ఫండ్ 1 సంవత్సరంలో 55.45శాతం రాబడినిచ్చింది. ఇది ఈక్విటీథీమా టిక్ కేటగిరీలో వచ్చే హైరిస్క్‌ఫండ్. ఈ ఫండ్ రక్షణ రంగంలో పెట్టుబడి పెడుతుంది. భారత దేశంలో రక్షణరంగంలోబూమ్, ప్రభుత్వ విధానాలు ఈఫండ్‌కు బల మైన రాబడిని చ్చాయి.

# మొబైల్ హ్యాండ్‌సెట్ తయారీలో భారత్ దూకుడు

న్యూఢిల్లీ, డిసెంబరు 22: మొబైల్ హ్యాండ్‌సెట్ తయారీలో భారత్ సరికొత్త రికార్డు సాధించింది. దేశంలో ఉపయోగించే 99% పరికరాలను దేశీయంగా ఉత్పత్తి చేస్తున్నారు. ఈ విషయాన్ని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సహాయ మంత్రి జితిన్ ప్రసాద ఈ సమాచారాన్ని పార్ల మెంటులో వెల్లడించారు. దేశీయ ఎలక్ట్రానిక్స్ రంగం గత దశాబ్దంలో గణనీయమైన వృద్ధిని సాధించింది. మొబైల్ ఎగుమతి రంగంలో తిరుగులేని శక్తిగా ఎదుగు తుంది. ఎలక్ట్రానిక్స్ రంగం ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 25 లక్షల ఉద్యోగాలను సృష్టించింది. పరిశ్రమను ప్రోత్సహించే లక్ష్యంతో వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు ఈ వృద్ధికి కారణమయ్యా యి. 76,000కోట్ల పెట్టుబడితో సెమికాన్ ఇండియా కార్య క్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఈ సెమికాన్ ఇండియా కార్యక్రమం ద్వారా సెమీకండక్టర్‌ను అభివృద్ధి చేయడమే లక్ష్యం గా కేంద్రప్రభుత్వం ముందుకెళ్తుంది. ఎలక్ట్రానిక్స్, ఐటి హార్డ్‌వేర్ తయారీకి మద్దతు ఇవ్వడానికి ఇతర పథ కాలు కూడా కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పిఎల్ఐ) స్కీమ్, ఎలక్ట్రానిక్ కాంపో నెంట్స్, సెమీ కండక్టర్స్ (ఎస్‌పిఇ సిఎస్) తయారీని ప్రోత్సహించే పథకం (ఎస్‌పిఇసిఎస్)ని తీసుకొచ్చింది. ప్రపంచ ఎలక్ట్రానిక్స్ మార్కెట్‌లో భారతదేశం పోటీతత్వాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమాల లక్ష్యం.. ఇతర దేశాలతో పోలిస్తే భారతదేశం ఎలక్ట్రానిక్స్ తయారీలో సవాళ్లను ఎదుర్కొంటోంది.

భారతదేశంలో ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి విలువ 2014-15 ఆర్థిక సంవత్సరంలో రూ.1,90,366 కోట్ల నుండి 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.9,52,000 కోట్లకు పెరిగింది. ఇది 17% కంటే ఎక్కువ వార్షిక వృద్ధి రేటుని సూచిస్తుంది. దేశం ప్రధాన దిగుమతిదారు నుండి మొబైల్ ఫోన్‌ల ఎగుమతి దారుగా మారింది. ఎఫ్‌వై 2014-15లో భారత దేశంలో విక్రయించబడిన మొబైల్ ఫోన్‌లలో 74% దిగుమతి అయ్యాయి. ఇప్పుడు, భారతదేశం తన మొబైల్ హెడ్ సెట్లలో 99.2% దేశీయంగా తయారు చేస్తోంది. ఈ మార్పు ఎలక్ట్రానిక్స్ తయారీలో పెరుగుతున్న అవసరాల దృష్ట్యా భారత్





Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.